# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
**విలేకరులు కావలెను**
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,98 | పేజీలు -12 | బుధవారం - 04 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుంది

**వికసిత్ భారత్ 2047 కోసం పెట్టిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి**



ఉచిత పథకాల కోసమే బడ్జెట్ అన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా.. 2లో

# 'మీ చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోంది'

**తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది**

తెలంగాణలో "రిక్రూట్ మెంట్ జీరో"గా మారిపోయింది

2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? జాబ్ క్యాలెండర్ కు పాతర



హైదరాబాద్: మరో గ్యారెంటీ నుంచి సీఎం రేవంత్ రెడ్డి నిసిగ్గుగా ముఖం చాటేసిందని, దీనిపై తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్.. తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోందని ట్వీట్ చేశారు కేటీఆర్. ' తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేది. కేసీఆర్హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి ఫోటోలకు ఫోజు కొట్టిన సీఎం.. ఆ తరువాత మొత్తానికే చేతులెత్తేయడంతోనే తెలంగాణలో "రిక్రూట్ మెంట్ జీరో"గా మారిపోయింది. అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీచేసిన మిగతా.. 2లో



## నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది

**వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ**

- వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో రాజీపడ్డారన్న రాహుల్ గాంధీ
- నెలలుగా నిలిచిపోయిన ఒప్పందం అకస్మాత్తుగా ఎలా ఖరారైందని ప్రశ్న
- అంతా అయ్యాక ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారన్న రాహుల్

## అమెరికా డీల్‌తో తిరుగులేని ఆధిక్యం!

చైనా, పాకిస్థాన్‌లపై భారత్ 'సర్జికల్ స్ట్రైక్'..



డ్రాగన్‌కు చుక్కలు.. భారత్‌కు సుంకాల వెసులుబాటు

పాక్, బంగ్లాదేశ్ కంటే తక్కువ పన్నుతో ఇండియా దూకుడు

అమెరికా మార్కెట్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' హవా

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్రం క్లారిటీ

- రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ లేదన్న కేంద్ర ప్రభుత్వం
- అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించేందుకు ససేమిరా
- వెనెజువెలా చమురు కొనుగోలు చేస్తామన్న కేంద్రం



ఢిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, రైతుల ప్రయోజనం అంశంపై భారత ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం జరిగిందని, అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత్ కట్టుబడి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ పోస్టు నేపథ్యంలో విపక్షాల నుంచి విమర్శలు మిగతా.. 2లో

## వాట్సాప్ కు సుప్రీంకోర్టు సీరియస్ వార్నింగ్

వ్యక్తిగత గోప్యత విషయంలో ఆటలొద్దు.. రాజ్యాంగాన్ని ఫాలో కావాల్సిందే



రూల్స్ అమలు చేయకుంటే దేశంలో నుంచి వెళ్లిపోండి

మెటాకు హెచ్చరికలు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై సీఎం చంద్రబాబు స్పందన

- భారత్, అమెరికా మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం
- ప్రధాని మోదీకి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు
- 18 శాతానికి సుంకాల తగ్గింపు గొప్ప నిర్ణయమన్న ముఖ్యమంత్రి
- ఒప్పందంతో దేశ ఎగుమతులకు భారీ ఊతం లభిస్తుందని వ్యాఖ్య
- ఏపీలోని యువత, రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం



అమరావతి: భారత్, అమెరికా మధ్య కుదిరిన కీలక వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని అభివర్ణిస్తూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన మిగతా.. 2లో

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం... ప్రధాని మోదీకి సన్మానం

వాణిజ్య ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను సన్మానం



ప్రధానిని పార్లమెంటు ఆవరణలో సన్మానించిన ఎన్డీయే ఎంపీలు

'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు

## తెలంగాణ జాతిపితవు నువ్వెలా అవుతావు?..

- కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి నిప్పులు
- ఫోన్ ట్యాపింగ్ విచారణపై సీఎం వ్యాఖ్యలు
- తప్పు చేస్తే విచారణ తప్పదని స్పష్టీకరణ
- మధ్యయుగ రాజుల ధోరణి వద్దని హితవు
- కేసీఆర్ వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి ఎద్దేవా



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఆయన కేసీఆర్‌ను 'తెలంగాణ జాతిపిత' అని పిలుచుకోవడంపై ఘాటుగా స్పందించారు. "దేశం కోసం మిగతా.. 2లో

# మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలి

**ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తప్పవు**

- ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతుండటంపై పవన్ కళ్యాణ్ సీరియస్
- ఎక్కువ ధరలకు మద్యం అమ్మడం నిబంధనలకు విరుద్ధమన్న పవన్
- ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



అమరావతి: ఏపీలో పలుచోట్ల వైన్ షాపుల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. అధిక ధరలకు మద్యం అమ్మడం నిబంధనలకు విరుద్ధమని ఆయన అన్నారు. కాకినాడ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు తనకు మిగతా.. 2లో

## శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి .. విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం

సిట్ నివేదిక, ఛార్జ్‌షీట్‌లో తేడాలు ఉన్నట్లు గుర్తింపు



అసలు వాస్తవాలు తేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి, అసలు వాస్తవాలను వెలికితీసేందుకు మిగతా.. 2లో



## 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

**అనిల్ కుమార్ యాదవ్**

- రాష్ట్రంలో ఆటవిక పాలనకు తెరలేపారన్న అనిల్ యాదవ్
- మరో మూడేళ్లు ఆటవిక పాలన భరిస్తామని వ్యాఖ్య
- సీఎం, డిప్యూటీ సీఎం ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారన్న అనిల్

# నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది

## వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశాన్ని ట్రంప్‌కు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. వాణిజ్య ఒప్పందం విషయంలో అమెరికాతో రాజీపడ్డారని అన్నారు. ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, ట్రంప్ ఒత్తిడి కారణంగా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారని, అంతా అయ్యాక ఇప్పుడు తన ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారని అన్నారు. కొన్ని నెలలుగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందంపై నిన్న రాత్రి సంతకం చేశారని, అకస్మాత్తుగా ఇది ఎలా ఖరారైందని ఆయన ప్రశ్నించారు. ఆయనపై తీవ్ర ఒత్తిడి ఉండటం వల్లే ఒప్పందం కుదిరిందని అన్నారు. ఎప్ స్టీన్ ఫైల్స్, అమెరికాలో వ్యాపారవేత్త అదానీపై కేసు వంటి వ్యవహారాలు దీనికి కారణమని ఆరోపించారు. ఎప్ స్టీన్ ఫైళ్లలో బయటికి రాని విషయాలు ఇంకా ఎన్నో ఉన్నాయని అన్నారు. రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని మండిపడ్డారు. అంతకుముందు భారత ఆర్మీ మాజీ చీఫ్ నరవణే రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో రెండో రోజూ గందరగోళం కొనసాగింది. ప్రభుత్వం తనను సభలో మాట్లాడనివ్వలేదని రాహుల్ ఆరోపించారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఒక ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదని మండిపడ్డారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం...

# ప్రధాని మోదీకి సన్మానం

ఢిల్లీ: భారత్‌తో ట్రేడ్ డీల్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఎన్డీయే ఎంపీలు సన్మానం చేశారు. ఈ ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను వారు సన్మానం చేశారు. ఈ సన్మానం సమయంలో ఎంపీలు 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. ఈ భేటీ నేపథ్యంలో మొదట మోదీని సన్మానించారు. అనంతరం పార్లమెంటులో ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశనం చేశారు. కాగా, భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి ఇరు దేశాలు అంగీకరించిన విషయం తెలిసిందే. భారత్‌పై ప్రతీకార సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నామని ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై 50 శాతం సుంకం ఉండగా ఇప్పుడు అది 18 శాతానికి తగ్గుతుంది. ఈ 50 శాతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు 25 శాతం అదనపు సుంకం కూడా ఉంది. ఇప్పుడు అదనపు సుంకాలను తొలగిస్తున్నట్లు అమెరికా తెలిపింది.

# అమెరికా డీల్‌తో తిరుగులేని ఆధిక్యం!

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సరికొత్త వాణిజ్య ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక 'బూస్టర్ డోస్' లాంటిదని చెప్పవచ్చు. ఈ ఒప్పందం కేవలం పన్నుల తగ్గింపు మాత్రమే కాదు, ఆసియా ఖండంలోని మన ప్రధాన పోటీదారులైన చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలపై భారత్‌కు భారీ వాణిజ్య ఆధిక్యాన్ని కట్టబెట్టింది. అమెరికా మార్కెట్‌లో ఇప్పటివరకు చైనా ఉత్పత్తులే రాజ్యమేలేవి. కానీ తాజా ఒప్పందం ప్రకారం చైనా వస్తువులపై అమెరికా సుమారు 37 శాతం వరకు సుంకాలు విధిస్తుంటే, భారత వస్తువులపై కేవలం 18 శాతం మాత్రమే విధిస్తోంది. అంటే, అమెరికా మార్కెట్‌లో చైనా వస్తువుల కంటే భారత వస్తువులు చాలా తక్కువ ధరకు లభిస్తాయి. దీనివల్ల అమెరికన్ కంపెనీలు చైనాను వదిలి భారత్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. కేవలం చైనానే కాదు, మన పొరుగున ఉన్న పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలతో పోల్చినా భారత్ మెరుగైన స్థితిలో ఉంది. అమెరికా విధిస్తున్న పన్నుల వివరాలు ఇలా ఉన్నాయి

భారత్: 18 శాతం, పాకిస్థాన్: 19 శాతం, బంగ్లాదేశ్: 20 శాతం, వియత్నాం: 20 శాతం, టెక్స్‌టైల్ (దుస్తులు), లెదర్, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతుల్లో బంగ్లాదేశ్, వియత్నాం మనకు గట్టి పోటీ ఇస్తుంటాయి. ఇప్పుడు వారి కంటే మనకు తక్కువ పన్ను ఉండటంతో, భారత ఎగుమతిదారులు గ్లోబల్ మార్కెట్‌లో తక్కువ ధరకే నాణ్యమైన వస్తువులను అందించగలరు. ఇది మన దేశంలో లక్షలాది మందికి ఉపాధి కల్పించడమే కాకుండా 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి పెద్ద పీట వేయనుంది. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన వెంటనే అమెరికాకు చెందిన దిగ్గజ సంస్థలు 'ఆపిల్', 'టెస్లా' తమ సప్లై చైన్‌ను చైనా నుంచి భారత్‌కు మార్చే ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐఫోన్ తయారీలో భారత్ ఇప్పటికే చైనాను వెనక్కి నెడుతుండగా, ఈ 18 శాతం టారిఫ్ నిర్ణయం ఆ ప్రక్రియను మరింత వేగవంతం చేయనుంది. ఇది భారత ఎగుమతులను ఏడాదికి అదనంగా 20-30 బిలియన్ డాలర్ల మేర పెంచే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వాట్సాప్ కు సుప్రీంకోర్టు సీరియస్ వార్నింగ్

ఢిల్లీ: భారత పౌరుల వ్యక్తిగత గోప్యత విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోమని దేశ అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. దేశంలో వ్యాపారం చేయాలంటే భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిందేనని, రాజ్యాంగ విలువలను, నిబంధనలను పాటించి తీరాలని స్పష్టం చేసింది. రాజ్యాంగ నిబంధనలను పాటించకుంటే దేశం విడిచి వెళ్లాల్సిందేనని వాట్సాప్ మాతృసంస్థ మెటాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు ఈ రోజు జరిగిన విచారణలో వాట్సాప్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనల విషయంలో వాట్సాప్ తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఫైర్ అయింది. వాట్సాప్ యూజర్ల వివరాలను, డేటాను మెటాతో పంచుకునేందుకు వీల్లేదని స్పష్టం చేసింది. డేటా షేరింగ్, మార్కెట్ ఆధిపత్యానికి సంబంధించి గత నెలలో ఎన్సీఎల్టీ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ వాట్సాప్, మెటా, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సహా పలువురు దాఖలు చేసిన అప్పీళ్లపై సుప్రీం విచారణ జరిపింది. ఈ సందర్భంగా వాట్సాప్ పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సీరియస్ వ్యాఖ్యలు చేశారు. 'మీరు మా దేశ పౌరుల గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలో ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేము అనుమతించబోము' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అమెరికా సంస్థ మెటాకు తేల్చిచెప్పారు. భారత చట్టాలను పాటించలేకపోతే దేశం వదిలి వెళ్లాలని సూచించారు. డేటా షేరింగ్ ఉండదని హామీ ఇవ్వాలని, లేదంటే ఈ కేసును కొట్టేస్తామని హెచ్చరించారు. చాట్ ట్రెండ్‌ల ఆధారంగా ప్రకటనలతో సహా వినియోగదారు డేటా ప్రవర్తన, వాణిజ్య దోపిడీ వినియోగదారుల హక్కులను ఉల్లంఘిస్తుందని కోర్టు తెలిపింది. వైద్యులతో ప్రైవేట్ చాట్‌ల తర్వాత వినియోగదారులు ఔషధాల కోసం ప్రకటనలను అందుకున్న సందర్భాలను కూడా గుర్తుచేసింది. ఇది డేటా మానిటైజేషన్ పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

## అనిల్ కుమార్ యాదవ్

అమరావతి: వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతూ కూటమి నేతలు ఆటవిక పాలనకు తెరలేపారని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఏపీని రావణకాష్ఠంగా మార్చారని మండిపడ్డారు. మరో మూడేళ్ల పాటు ఆటవిక పాలనను భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని అన్నారు. కాపు, బీసే నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అనిల్ విమర్శించారు. తిరుమల లడ్డూ గురించి దుష్ప్రచారం చేసి అడ్డంగా దొరికేశారని... దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి నేతలకు దమ్ముంటే పోలీసు వ్యవస్థను పక్కన పెట్టి సవాలు విసరాలని ఛాలెంజ్ చేశారు.

# శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి ..
# విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి, అసలు వాస్తవాలను వెలికితీసేందుకు ప్రత్యేక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంగళవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ సమర్పించిన నివేదిక, కోర్టులో దాఖలు చేసిన ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి అందిన సమాచారం మధ్య తీవ్రమైన తేడాలు ఉన్నట్టు కేబినెట్ గుర్తించింది. సిట్ విచారణలో వెలుగు చూసిన కొన్ని కీలక అంశాలను ఛార్జ్‌షీట్‌లో ఎందుకు చేర్చలేదనే విషయంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ మూడు అంశాల మధ్య ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి, అసలు సూత్రధారులను, వాస్తవాలను నిగ్గు తేల్చేందుకే విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కమిషన్ ద్వారా తిరుమల లడ్డూ పవిత్రతపై భక్తుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. విచారణ కమిషన్ నివేదిక అందిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని కేబినెట్ తెలిపింది.

# మద్యం దుకాణాలపై
# నిరంతర నిఘా ఉంచాలి

మొదటి పేజి తరువాయి



ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు తనకు అందాయని చెప్పారు. ఇలాంటి అమ్మకాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పవన్ చెప్పారు. ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించాలని... ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను దోచుకుంటామంటే చూస్తూ ఊరుకోబోమని వార్నింగ్ ఇచ్చారు. మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఉంచాలని... అధిక ధరలకు మద్యం విక్రయించే దుకాణదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధింత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మద్యం విక్రయాల్లో ఎలాంటి అక్రమాలకు తావు ఉండటానికి వీల్లేదని అన్నారు. ప్రజల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వానికి ప్రధానమని చెప్పారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై
# సీఎం చంద్రబాబు స్పందన

మొదటి పేజి తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా సుంకాలను 18 శాతానికి తగ్గించడం ఒక దూరదృష్టితో కూడిన చర్య అని చంద్రబాబు కొనియాడారు. ఈ నిర్ణయం ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని చంద్రబాబు ప్రశంసించారు. ఈ ఒప్పందం వల్ల దేశ ఎగుమతి సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని, తద్వారా యువతకు, రైతులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువత, రైతులకు కూడా ఇది ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ రైల్వే
# హబ్ కాబోతుంది

మొదటి పేజి తరువాయి

2026-27 బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం తీసుకువచ్చిన బడ్జెట్ అన్నారు. ఉచితాలు ప్రవేశపెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని అన్నారు. వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30 లక్షల ఇళ్లు కేటాయించామని, మేడారం జాతరకు కేంద్రం రూ.3.70 కోట్లు కేటాయించిందని అన్నారు. నైనీ బొగ్గు బొగ్గు గనుల వ్యవహారంలో తెలంగాణ మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ తన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుకుందని విమర్శించారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం..
# వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్రం క్లారిటీ

మొదటి పేజి తరువాయి

విపక్షాల నుంచి విమర్శలు వచ్చాయి. దీంతో కేంద్రం స్పందించింది. అమెరికా మన దేశానికి ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు మొదటి నుంచి అంగీకరించడం లేదని స్పష్టం చేసింది. వాణిజ్య ఒప్పందం నేపథ్యంలోనూ అదే విషయాన్ని స్పష్టం చేశామని పేర్కొంది. వెనెజువెలా చమురు కొనుగోలు అంశం పరిశీలలో ఉందని తెలిపింది. ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు మనం వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేయలేదని, ఇప్పుడు వాటిని ఎత్తివేశారని పేర్కొన్నారు. చమురు కొనుగోలు చేస్తామన్నారు. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులు చాలా తక్కువకు వస్తాయి. వాటిపై సుంకాలు తగ్గిస్తే మన దేశంలో రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇంతకాలం వాణిజ్య చర్చల ప్రతిష్ఠంభనకు ఇది ప్రధాన కారణం. మన రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి వాణిజ్యం ఒప్పందం కోసం కేంద్రం ఆసక్తి చూపలేదు. ఇప్పుడు వాణిజ్య ఒప్పందం కుదరడంతో వస్తున్న విమర్శలకు కేంద్రం స్పష్టతనిచ్చింది.

# తెలంగాణ జాతిపితవు
# నువ్వెలా అవుతావు?..

మొదటి పేజి తరువాయి

"దేశం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీని జాతిపిత అంటాం. పదవుల కోసం ఆస్తులు కూడబెట్టుకున్న మీరు తెలంగాణ జాతిపిత ఎలా అవుతారు?" అని రేవంత్ ప్రశ్నించారు. పోలీసు నోటీసులు ఇస్తే అది తెలంగాణ సమాజానికే అవమానం అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అంబేద్కర్ చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ప్రొఫెసర్ కోదండరాం లాంటి వారిని తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేసిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. "మేము మీ ఇంటి తలుపులు బద్దలు కొట్టలేదు కదా? గౌరవంగా నోటీసులు ఇచ్చి విచారణకు రమ్మన్నాం. మధ్యయుగ చక్రవర్తుల్లా తాము అనుభవించే కష్టాన్ని రాజ్యం కష్టంగా చిత్రీకరించే ప్రయత్నం చేయకండి.. ఆ రాజుల కాలం ఎప్పుడో పోయింది" అని ఎద్దేవా చేశారు. వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్న వారు ఉద్యమకారులు అని పిలుచుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో 'వన్ నేషన్, వన్ పార్టీ' దిశగా ప్రధాని మోదీ అడుగులు వేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కమ్యూనిస్టు నేతలకు ఆయన పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డికి రావి నారాయణరెడ్డి అవార్డు అందజేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై విపక్షాల ఫైర్

ఢిల్లీ: భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. దేశ సార్వభౌమాధికారం, ప్రభుత్వ పారదర్శకత, రైతుల ప్రయోజనాలు, ఇంధన భద్రత వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారత ప్రభుత్వం బదులుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటనలు చేయడంపై కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ఒప్పందం వల్ల అమెరికాకే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని వారు ఆరోపించారు. ఈ ఒప్పందంపై సంతోషించాల్సింది ఏమీ లేదని కాంగ్రెస్ ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ అన్నారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "గతంలో 3-4 శాతంగా ఉన్న టారిఫ్‌ను ఇప్పుడు 18 శాతానికి తగ్గించామని సంబరపడటం ఆశ్చర్యంగా ఉంది. మన దేశానికి సంబంధించిన వాణిజ్య ఒప్పందాల గురించి ట్రంప్ చెప్పడమేంటి? మనం ఇంకా సార్వభౌమ దేశం కాదా? ఏ దేశం నుంచి చమురు కొనాలి, ఎవరితో వ్యాపారం చేయాలో అమెరికా నిర్ణయిస్తుందా? ప్రధాని బదులు ట్రంప్ నుంచి ఇలాంటి కీలక సమాచారం రావడం దేశానికి మంచి సంకేతం కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా తన ప్రయోజనాలు లేకుండా ఏ ఒప్పందమూ చేసుకోదని, దీని వెనుక కచ్చితంగా రహస్య ఎజెండా ఉందని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ ఆరోపించారు. "అమెరికా చాలా తెలివైన వ్యాపారి. ఆయుధాల కొనుగోలు లేదా కొన్ని మార్గాల నుంచి చమురు కొనవద్దనే ఒత్తిడి వంటివి దీని వెనుక ఉండొచ్చు. వారు బహిరంగంగా ఒప్పుకోరు కానీ, కచ్చితంగా ఏదో దాగి ఉంది" అని ఆయన అన్నారు. మరో కాంగ్రెస్ ఎంపీ జేబీ మాథర్ మాట్లాడుతూ, "వాణిజ్య ఒప్పందం అయినా, మరో ప్రకటైనా అన్నీ ట్రంపే చేస్తున్నారు. భారత్ అమెరికాకు లొంగిపోయిందా? ఈ ఒప్పందం చుట్టూ ఎన్నో అనుమానాలు అలుముకున్నాయి. వ్యవసాయ ఒప్పందాలు, రైతుల హక్కుల సంగతేంటి? రష్యా నుంచి కాకుండా వెనిజులా, అమెరికా నుంచి చమురు కొనాలనే ఒత్తిడి నిజమేనా? వీటన్నింటిపై స్పష్టత రావాలి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున ప్రభుత్వం సభలో దీనిపై చర్చకు సిద్ధపడాలి" అని డిమాండ్ చేశారు. రష్యాతో భారత్‌కు ఉన్న దీర్ఘకాల సంబంధాలను దెబ్బతీసేలా అమెరికా ఒత్తిడి చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ ఉజ్వల్ రామన్ సింగ్ ఆరోపించారు. తక్కువ ధరకు వస్తున్న రష్యా చమురును కాదని, ఎక్కువ ధరకు వెనిజులా నుంచి కొనాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ తర్వాత సోమవారం ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భారత వస్తువులపై అమెరికా సుంకాలను 18 శాతానికి తగ్గించగా, అమెరికా ఉత్పత్తులపై భారత్ కొన్ని వాణిజ్య అడ్డంకులను సడలించింది. ఈ ఒప్పందంతో భారత ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రభుత్వం చెబుతుండగా, దీనిపై పార్లమెంటులో పూర్తి వివరాలతో కూడిన ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి.

## తనపై కేసు పెట్టిన తర్వాత విడదల రజని స్పందన

అమరావతి: మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజనిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసు నమోదైన తర్వాత రజని మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని... ఆ విషయంలో క్షమాపణ చెప్పాలని వైసీపీ అడుగుతున్నందున చంద్రబాబు హింసను రాజేస్తున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబు, జోగి రమేశ్ పై ఒక ప్లాన్ ప్రకారమే దాడి చేస్తున్నారని విమర్శించారు. అంబటి రాంబాబు ఇంటి మీదకు మళ్లీ వస్తాం... మళ్లీ కొడతామని ఎమ్మెల్యే మాధవి అంటున్నారని రజని మండిపడ్డారు. అసలు మీ పార్టీలో మీ పరిస్థితి ఏమిటో చూసుకోవాలని అన్నారు. అంబటి రాంబాబుకు సినిమా చూపిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వార్నింగ్ ఇస్తున్నారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడకు వెళుతోందని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ చెప్పిందని తెలిపారు. చంద్రబాబుకు మంచి బుద్ధి ఇవ్వాలని పూజలు చేసేందుకు వెళితే... తనపై, తన అనుచరులపై ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు దాడి చేయించారని రజని ఆరోపించారు. తమపై దాడి చేసి, తమపైనే కేసులు పెట్టించారని దుయ్యబట్టారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ... చట్టాలను చంద్రబాబు చేతిలోకి తీసుకున్నారని విమర్శించారు. వైసీపీ నేతల ఇళ్లపై దాడి చేస్తున్నారని... మహిళలపై కూడా దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ మహిళ అయిన తనపై అనేక సార్లు దాడులు చేశారని రజని మండిపడ్డారు. మాజీ మంత్రి అయిన తన పరిస్థితి ఇలా ఉంటే... సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని అన్నారు.

# హైస్పీడ్ హబ్.. 'ట్రయాంగిల్ డైమండ్'

హైదరాబాద్: నేలపై విమానాలు దూసుకెళ్తున్నాయా.. అనుకునేంత హైస్పీడ్‌తో నడిచే రైళ్లు హైదరాబాద్ నుంచి రాకపోకలు సాగించనున్నాయి. వేగం గంటకు సుమారు 350 కి.మీ. ఉండనుంది. మహానగర కీర్తికిరీటంలో మరో కలికితురాయిగా 'ట్రయాంగిల్ డైమండ్' వచ్చి చేరనుంది. నగరం నుంచి చెన్నై, బెంగళూర్, పుణెలకు హైస్పీడ్ రైల్ కనెక్టివిటీ అందుబాటులోకి రానుంది. ఈ మూడు కారిడార్‌లను కలిపేవిధంగా దక్షిణ మధ్య రైల్వే భారీ టెర్మినల్‌ను నిర్మించనుంది. రాష్ట్ర ప్రభుత్వం స్థలమిస్తే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోగానీ, ఫ్యూచర్ సిటీలోగానీ టెర్మినల్ రూపుదాల్చనుంది. పుణె నుంచి ముంబై వరకు కూడా హైస్పీడ్ కారిడార్ విస్తరించనున్న దృష్ట్యా హైదరాబాద్ నుంచి పుణె మీదుగా ముంబైకి రాకపోకలకు అవకాశం లభించనుంది. ఈ డైమండ్ ట్రయాంగిల్ కారిడార్‌లు దక్షిణాది రాష్ట్రాల మధ్య మరింత సమన్వయానికి దోహదం చేస్తాయి. ఫలితంగా విద్య, వైద్య, పర్యాటక రంగాల్లో అభివృద్ధికి అవకాశం లభిస్తుంది.

ఎయిర్‌పోర్టును తలపించేలా..

ఎయిర్‌పోర్టు తరహాలోనే హైస్పీడ్ రైల్వే టెర్మినల్ నిర్మించనున్నట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను కూడా విమానాశ్రయం తరహాలోనే పునరాభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. అంతకంటే అత్యాధునిక సాంకేతిక హంగులతో హైస్పీడ్ రైల్ టెర్మినల్ నిర్మించనున్నారు. దీనికోసం ఎన్ని వందల ఎకరాల భూమి అవసరమవుతుందనే అంశంతోపాటు విధివిధానాలపై త్వరలో కసరత్తు చేపట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి హైస్పీడ్ రైల్వే టెర్మినల్ అందుబాటులో ఉంటే ప్రయాణికులకు రెండు రకాల ప్రయాణ సదుపాయాలు సమాంతరంగా లభించే అవకాశం ఉంటుంది.

### రెండున్నర గంటల్లో ముంబైకి..

కారిడార్‌ల సామర్థ్యం గరిష్టంగా 350 కి.మీ. వరకు ఉన్నప్పటికీ హాల్టింగ్ స్టేషన్‌లు, మలుపులు, తదితర సాంకేతిక అవసరాల దృష్ట్యా రైళ్ల వేగం కొంతవరకు తగ్గనుంది. ఇప్పుడు హైదరాబాద్ నుంచి చెన్నైకి 12 నుంచి 13 గంటల సమయం పడుతుండగా హైస్పీడ్ రైల్‌లో 2.55 గంటల్లో చేరుకోవచ్చు. బెంగళూరుకు 2 గంటలు, పుణెకు 1.55 గంటల్లో చేరుకొనే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నుంచి పుణె మీదుగా ముంబైకి హైస్పీడ్ రైలులో రెండున్నర గంటల్లో చేరుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ప్రతిరోజు 5 వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు. చెన్నై, ముంబైకి కూడా రోజుకు సుమారు 2,500 నుంచి 3 వేలకుపైగా మంది రాకపోకలు సాగిస్తున్నట్లు అంచనా. బస్సులు, విమానాలు, సొంత వాహనాల్లో వెళ్లేవారిని కలిపితే ఈ సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ప్రస్తుతం రైళ్లు, విమానాల్లో ఎక్కువగా ప్రయాణించేవారు భవిష్యత్తులో హైస్పీడ్ రైళ్లను ఎంపిక చేసుకొనే అవకాశం ఉంటుంది.

పునరాభివృద్ధికి మరో ఏడాది...

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టు పూర్తయ్యేందుకు మరో ఏడాది పట్టనుంది. వచ్చే మార్చి నాటికి స్టేషన్ పదో నెంబర్ వైపు పనులు పూర్తవుతాయని, ఒకటో నెంబర్ వైపు పూర్తి చేసేందుకు మరింత సమయం పడుతుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సుమారు రూ.750 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులు చేట్టిన సంగతి తెలిసిందే. నగరంలో ఎంఎంటీఎస్ సర్వీసులను త్వరలోనే క్రమబద్ధీకరించనున్నట్లు జీఎం పేర్కొన్నారు. ప్రయాణికులకు పారదర్శకమైన సదుపాయం లభించేవిధంగా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.

# లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...
# 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో 8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ ఛైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు. "ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు. అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. "మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు" అని మండిపడ్డారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. విపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం మధ్యే సస్పెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. టీడీపీ ఎంపీ జి.ఎం. హరీశ్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ, సభలో నిరసనల హోరు తగ్గకపోవడంతో ప్రసంగం కొనసాగలేదు.

## 'మీ చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోంది'

మొదటి పేజి తరువాయి

తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీ కొడుతోందని ట్వీట్ చేశారు కేటీఆర్. ' తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేది. కేసీఆర్హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి ఫోటోలకు ఫోజు కొట్టిన సీఎం.. ఆ తరువాత మొత్తానికే చేతులెత్తేయడంతోనే తెలంగాణలో "రిక్రూట్ మెంట్ జీరో"గా మారిపోయింది. అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై పనిగట్టుకుని రేవంత్ చల్లిన బురద అంతా అబద్ధాలతో అందలం ఎక్కడానికేనని అందరికీ అర్థమైపోయింది. పట్టుమని పదివేల కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వని చేతకాని దద్దమ్మ పాలన చూసి నిరుద్యోగులే కాదు, వారి తల్లిదండ్రులు కూడా దుమ్మెత్తి పోస్తున్నారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును నిత్యం తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉంది. రెండు లక్షల ఉద్యోగాల హామీపై నాలుక మడతేసినంత మాత్రాన నాలుగు కోట్ల ప్రజలు ఊరుకుంటారని, ముఖ్యమంత్రి చేసిన మోసాన్ని మరిచిపోతారని అనుకుంటే అది పొరపాటే. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా, పొర్లుదండాలు పెట్టినా క్షమించే ప్రసక్తే లేదు. మేధావుల ముసుగు వేసుకుని మాయమాటలతో మభ్యపెట్టిన గొంతులన్నీ గత రెండేళ్లనుంచి మూగబోయినంత మాత్రాన మీరు చేసిన పాపం ఊరికేపోదు.మెగా డీఎస్సీ పేరిట దగా, నిరుద్యోగ భృతి పేరిట చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్ నగర్ చౌరస్తా వరకూ ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నాడు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారు. కేసీఆర్ గారి పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారు.

### కేటీఆర్ : 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? జాబ్ క్యాలెండర్ కు పాతర

సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ దిక్కులేకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని, 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తాం' అని కేటీఆర్ తెలిపారు.

## బాబు ఆటవిక పాలన.. గుంటూరుకు వైఎస్ జగన్

తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేడు ఫిబ్రవరి 04, బుధవారం గుంటూరులో పర్యటించనున్నారు. టీడీపీ గూండాల చేతిలో దాడితో భయభ్రాంతులకు గురైన సీనియర్‌నేత, మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చనున్నారు. టీడీపీ గూండాలు అంబటి నివాసంపై దాడి చేసి.. ఆయన్ని, కుటుంబ సభ్యులను హత్య చేయాలని ప్రయత్నించిన సంగతి తెలిసిందే. గుంటూరులో ఇటీవల రాజకీయ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. తిరుపతి లడ్డూ ప్రచార నేపథ్యంలో టీడీపీ దుష్ప్రచారానికి దిగడం.. దానిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అంబటి రాంబాబుపై కర్రలతో దాడికి యత్నం.. ఆ క్రమంలో చోటుచేసుకున్న వాగ్వాదాలు.. చివరకు అంబటి ఇంటిపై టీడీపీ గూండాలు దాడికి ప్రయత్నించడం తెలిసిందే. ఆ సమయంలో అంబటితో వైఎస్ జగన్ మాట్లాడారు కూడా. అయితే.. ఆ తర్వాతే అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. రాత్రిపూట పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేయగా.. సీఎంను దుర్భాషలాడారన్న కేసులో మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించడంతో రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. అయితే.. ఈ సంఘటనతో చంద్రబాబు ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అంబటి, ఆయన కుటుంబ సభ్యులపై జరిగిందని దాడి కాదని.. హత్యాయత్నమేనన్న అభిప్రాయం వ్యక్తమైంది. అదే సమయంలో మరో మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపైనా పెట్రోల్ బాంబ్ దాడి జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో బాధిత కుటుంబాలకు పరామర్శించి ధైర్యం చెప్పాలని వైఎస్ జగన్ నిర్ణయించుకున్నారు. బుధవారం అంబటి రాంబాబు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించనున్నారు. దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి.. కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. అలాగే.. శుక్రవారం జోగి రమేష్ కుటుంబాన్ని కలిసి పరామర్శించనున్నారు. అంబటి, జోగితో పాటు టీడీపీ రౌడీ మూకల చేతుల్లో దాడులకు గురైన పార్టీ నేతలు విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడులతో వైఎస్ జగన్ ఇప్పటికే ఫోన్‌లో మాట్లాడి.. ధైర్యం చెప్పిన సంగతి తెలిసిందే.

# అభ్యర్థుల చేతికి 'బీ-ఫామ్'.. ప్రచారానికి 'శ్రీకారం
## ఏదులాపురం మున్సిపల్ పోరులో 'హస్తం' దూకుడు



ఖమ్మం: లోకల్ గైడ్ :-బీ-ఫామ్‌లు అందజేసి.. అభ్యర్థులకు దిశానిర్దేశం చేసిన మంత్రి పొంగులేటి గారుఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక ఘట్టాన్ని పూర్తి చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు మంగళవారం అభ్యర్థుల చేతికి బీ-ఫామ్ లు అందజేశారు. దీంతో మున్సిపల్ కోటపై 'హస్తం' జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రచార పర్వం ఊపందుకుంది.బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు వెంటనే ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించాలని మంత్రి సూచించారు. "అధికారికంగా బీ-ఫామ్‌లు అందాయి.. ప్రభుత్వ ప్రజారంజక పాలనను, అమలు చేస్తున్న గ్యారంటీలను వివరించి ఓటర్ల ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.వార్డుల వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఏదులాపురంలోని అన్ని వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేతుల మీదుగా బీ-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార క్షేత్రంలోకి అడుగుపెట్టారు.



# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గణపారపు వీరయ్య



ఖమ్మం లోకల్ గైడ్:ఏదులాపురం : 27వ వార్డులో నివాసం ఉంటున్న సీపీఐ సీనియర్ నాయకుడు గణపారపు వీరయ్య ఇంటికి మంగళవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా గణపారపు వీరయ్య, మధుతో పాటు మరో 20 మంది సీపీఐ నాయకులకు మంత్రి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలకు మరింత ప్రాధాన్యత చేకూరింది.

# ప్రభుత్వ ఉద్యోగులారా.. బీ అలర్ట్!
## ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే ఉద్యోగం ఊడినట్లే!

ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు

ప్రచార ఫోటోలో ఒక్క ఫోటో దొరికిన ఇంతే సంగతులు.



మిర్యాలగూడ ఫిబ్రవరి 3 ( లోకల్ గైడ్ తెలంగాణ)మున్సిపల్ ఎన్నికల ప్రచారం రెండు రోజుల్లో జోరందుకొంటుంది. ఈ సమయంలో, ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల సభల్లో, ప్రచారాల్లో పాల్గొంటున్నారా వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ఫలానా పార్టీకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారా? అయితే, తస్మాత్ జాగ్రత్త! మీ ఉద్యోగం ప్రమాదంలో పడినట్లే! పుర పోరు నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం టీఎస్ ఈసీ ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే, వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది.

# 11వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దండంపల్లి సుజాత సత్తయ్యను గెలిపించండి

సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 3. (లోకల్ గైడ్) 11వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దండంపల్లి సుజాత సత్తయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు .మంగళవారం 11వ డివిజన్ అర్బన్ కాలనీలో సుజాత సత్తయ్య లకు మద్దతుగా భారీ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నల్గొండ పట్టణ అభివృద్ధికి ఆటంకంగా 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం పట్టణ నడిమధ్య నుండి రావడం మధ్యతరగతి ప్రజలు తమ పిల్లల కోసం కొనుగోలు చేసుకున్న ప్లాట్లు పోవడం ద్వారా చాలా ఇబ్బందులకు గురి అయ్యారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ అధికారులకు వచ్చి రెండు సంవత్సరాలు దాటిన పంపిణీ చేయకుండా లబ్ధిదారులను మానసికవేదనకు గురి చేశారని ఆరోపించారు. మాజీ కౌన్సిలర్ గా డివిజన్ పై అవగాహన కలిగిన సుజాత సత్తయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నికల నేపథ్యంలో దండంపల్లి సుజాత సత్తయ్య కారు గుర్తుకు మద్దతుగా ప్రచారం ఊపందుకుంది. సమయం, సేవాభావంతో ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆమెకు స్థానికులు విశేషంగా మద్దతు తెలుపుతున్నారు.డివిజన్ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల ఆశీర్వాదాలతో ముందుకు సాగుతున్నామని అభ్యర్థి దండంపల్లి సుజాత సత్తయ్య పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ ,శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, పల్లె నగేష్ పగిళ్ల వెంకన్న పజూరి పరమేష్ ఇంద్రయ్య జగన్ దండంపల్లి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గిస్తూ, 'వికసిత్ భారత్' నిర్మాణం దిశగా కేంద్ర బడ్జెట్.

బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ న్యూస్):బడ్జెట్ ప్రధానంగా "యువశక్తి, ఆర్థిక వృద్ధి, మౌలిక సదుపాయాల" పై దృష్టి సారించింది.పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా తీసుకెళ్లే ఒక రోడ్ మ్యాప్ అని, ముఖ్యంగా సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గించేలా క్యాన్సర్ మందుల ధరలు తగ్గించడం ఆహ్వానించదగ్గ పరిణామం అని, విదేశాల్లో చదువుకునే విద్యార్థులపై టి సి ఎస్ తగ్గించడం మధ్యతరగతి కుటుంబాలకు ఊరటనిస్తుంది అని బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అన్నారు.అదే విధంగా దాదాపు 12 లక్షల కోట్ల మూలధన వ్యయం ద్వారా దేశంలో రవాణా, విద్యుత్, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచనున్నారు అని, తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కొత్త హై-స్పీడ్ రైలు కారిడార్లు రావడం వల్ల రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తాయి అని ఆశిస్తున్నాం అని, ఇది కేవలం బడ్జెట్ మాత్రమే కాదు, ఉద్యోగాల సృష్టికి ఒక గ్యారెంటీ గా కనపడుతుంది అన్నారు. సెమీకండక్టర్ మిషన్ 2.0, స్టార్టప్‌లకు ఇస్తున్న ప్రోత్సాహం వల్ల భారతదేశం ప్రపంచ మాన్యుఫాక్చరింగ్ హబ్ గా తయారకనుంది అని దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం 'యువశక్తి'కి ఈ బడ్జెట్ లో పెద్దపీట వేసిందని అన్నారు.

# నల్లగొండ 11వ డివిజన్ సాగర్ రోడ్డు మధురాపురి కాలనీ శ్రీ మారుతి నగర్ లో గడపగడపకు బిజెపి ప్రచారం

11వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి ఏరుకొండ కావ్యశ్రీ హరి..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .జనవరి 3 .(లోకల్ గైడ్).11 డివిజన్లో గల సాగర్ రోడ్డు మధిరపురి కాలనీ, శ్రీ మారుతి నగర్ లో గడపగడపకు బిజెపి ప్రచారం నిర్వహించి, తనను ఆశీర్వదించి, కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించలని 11వ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి ఏరుకొండ కావ్య శ్రీ హరి కోరారు . ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో మన డివిజన్ కి కేంద్ర ప్రభుత్వ నిధులు అధికంగా మంజూరు చేపించుకొని మన డివిజన్ పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ ,నిర్మించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సోమగోని దినేష్ గౌడ్, ఓం ప్రసాద్, రేవెల్లి కిరణ్, అనిమల్ యాదగిరి, కమ్మపాటి రాజు, రాము, కమ్మంపాటి తరుణ్,అయితేరాజు నాగేశ్వరి,మహేష్ ,వెంకన్న, నాగమణి అంశమ్మ, పరమేశ్వరి,మంజుల, భార్గవి, స్వప్న, పరమేశ్వరి, అండాలు, పార్వతమ్మ, వెంకటమ్మ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులు బాగా రెండవ రాండ మైజేషన్ ప్రక్రియ.

మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ స్టేషనులకు అవసరమైన పోలింగ్ సిబ్బంది కేటాయింపు

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్) మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రమేష్ సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ,నందికొండ, చండూర్, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.అన్ని మున్సిపాలిటీ లలోమొత్తం 162 వార్డులు,475 పోలింగ్ స్టేషన్లు ఉండగా,20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ,ఒక ఏ పి ఓ,ఇతర పి ఓ ల చొప్పున మొత్తం 1713 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు.పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,తదితరులు హాజరయ్యారు.

# మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పక్కా.

కాంగ్రెస్ యువనేత సర్పంచ్ ధనావత్ సిద్దు నాయక్



మిర్యాలగూడ ఫిబ్రవరి 3 ( లోకల్ గైడ్ తెలంగాణ )మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన రాజకీయ నాయకుల ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న కాంగ్రెస్ యువనేత ధనవత్ సిద్దు నాయక్ మొన్న కేంద్ర బడ్జెట్ బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కువ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తక్కువ కేటాయించడం సిగ్గు చేటు..మిర్యాలగూడ టౌన్ లో ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్ వెడల్పు చేయడం జరిగింది..గత టి ఆర్ ఎస్ పాలకులు ప్రభుత్వ భూములు కాజేస్తే ఎమ్మెల్యే కబ్జాదారు భరతం పట్టి కబ్జా భూములను ప్రభుత్వానికి చేరవేసేలా బోర్డు లను ఏర్పాటు చేయడం జరిగింది..ఆక్సిడెంట్ లు అవుతున్నాయని సిటీ చుట్టూ ప్రక్కల ఫ్లైఓవర్ ఏర్పాటు దిశగా పనులను మొదలు పెడుతున్న స్థితి. టి ఆర్ ఎస్ పార్టీ మాటల పార్టీ కాంగ్రెస్ పార్టీ చేతల పార్టీ.త్వరలో ఇందిరమ్మ ఇళ్లు లు వార్డ్ లలో మొదలు..అభివృద్ధి చేసే కాంగ్రెస్ కు అండగా ప్రజలు ఉన్నారని ధీమా వ్యక్తం.. టి.ఆర్.ఎస్ పార్టీకి ఓటేస్తే మురికి కాలువలో వేసి నట్టే. టౌన్ ప్రజానీకం ఒక్క సారి ఆలోచించండి.

# అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి: ఎస్పీ రాజేష్ చంద్ర



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:కామారెడ్డి నామినేషన్స్ విడ్రాల్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ఉపసంహారణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రం పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా అభ్యర్థులు, వారి అనుచరులు గుంపులుగా చేరకుండా చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే సహించబోమని హెచ్చరించారు.నామినేషన్ల ఉపసంహరణ నుంచి ఎన్నికలు పూర్తయ్యేవరకు మద్యం పంపిణీ, డబ్బు ప్రలోభాలు, బెదిరింపులు వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. అలాగే, మున్సిపల్ ఎన్నికల్లో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు. ప్రజలు కూడా ఎన్నికల నిబంధనలను పాటించి శాంతియుతంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ నరహరి రూరల్ సీఐ రామన్‌తో పాటు సంబంధిత ఎస్సైలు పాల్గొన్నారు.

# రాజంపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో

మాదక ద్రవ్యలు మైనర్ డ్రైవింగ్ యువత పెడదారి సామజిక అంశములు




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీస్.ఆదేశానుసారం రాజంపేట సబ్-ఇన్స్పెక్టర్ ఎన్. రాజు సార్ సూచనమేరకు సైబర్ నేరాలు టోల్ ఫ్రీ నంబర్.1930 షి టీమ్స్ చీశీ. 8712686094 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇన్స్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని బయట ఎవ్వరు తిరగవద్దని మంచి లక్ష్యంతో చదువు కోవాలని ఏ చిన్న కేసు అయినా జీవితాలు నాశనం అవుతాయనిపోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసిలు.ప్రభాకర్. సాయిలు.మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది ఈ కార్యక్రమంలో ఎంఈఓ .శ్రీ.పూర్ణ చందర్ రావు గారు హెడ్ మాస్టర్ ఇంచార్జి శ్రీ.స్వర్ణలత ఈశ్వరయ్య గారు మరియు ఉపాధ్యాయ బృందంషి టీమ్ డబ్ల్యూపిసి .సౌజన్య.బ్లూకోట్ పి సి. రవీందర్ ప్రేమసింగ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.



గద్వాల, లోకల్ గైడ్:గద్వాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని 16వ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన వేదవతి వెంకటేశ్వర రెడ్డికి మద్దతుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గద్వాల పట్టణ అభివృద్ధి కోసం నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి గద్వాల పట్టణాన్ని అభివృద్ధి వైపుగా నడిపించానన్నారు. ప్రతి వార్డ్ సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి వార్డ్ పార్కులు ఏర్పాటు చేయడం, వీధిదీపాలు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రం అభివృద్ధిలో భాగంగా కోట్లు రూపాయలు తీసుకొచ్చి ప్రధాన రహదారుల రోడ్లు నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు 6 గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం, సన్న బియ్యం, రేషన్ కార్డులు, సబ్సిడీలో వంటగ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇలా అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 11న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, జి. వేణుగోపాల్, రమేష్ నాయుడు, బండ్ల రాజశేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఆలూరు రామయ్య శెట్టి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ , మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, సర్పంచ్ నారాయణ, నాయకులు రమేష్ రెడ్డి, ఉరుకుందు, మధు, నాగశంకర్, లక్ష్మన్న, నవీన్ రెడ్డి, శంకర్, పూడూరు శ్యామ్, కేశవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నీలేశ్వర్ రెడ్డి, శ్రీరాములు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకుంటున్న దేశిడి శేఖర్ రెడ్డి.



మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్ తెలంగాణ )మాట ఇస్తే వెనకడుగు వేయని తత్వం మూగజీవాల పట్ల అంతులేని మమకారం 20,21 వార్డుల రెడ్డి కాలనీ సమస్యను పరిష్కరిస్తూనే బంధించిన కోతులకు ఆహారం, నీరు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న మన కౌన్సిలర్ శేఖర్ రెడ్డి సురక్షిత ప్రాంతాలకు తరలించే వరకు వాటి సంరక్షణే నా బాధ్యత అని నిరూపిస్తున్న నిజమైన ప్రజా ప్రతినిధి.ప్రజల కష్టమే తన కష్టంగా భావించి 6 నెలల ప్రయత్నంలో భాగంగా నెల్లూరు నిపుణులతో ఈరోజు నుంచి కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం సమస్య తీర్చడమే కాదు, బంధించిన వానరాలకు నీడను, ఆకలి తీర్చే బాధ్యతను భుజాన వేసుకున్న పెద్దమనసు మన శేఖర్ రెడ్డి ది. సురక్షితంగా అవి అడవికి వెళ్లే వరకు అండగా ఉంటానన్న ఆయన మాట కాలనీ వాసులకు భరోసా.సమస్య ఏదైనా పరిష్కారం శేఖర్ రెడ్డి 21 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొమ్మన నాగలక్ష్మి ఆధ్వర్యంలో రెడ్డి కాలనీలో కోతుల సమస్యను చాకచక్యంగా పరిష్కరిస్తూ, మూగజీవాల సంరక్షణలోనూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజల క్షేమం కోరే నాయకుడు ప్రాణికోటిని ప్రేమించే హృదయం!"

# శంకర్‌నగర్, భవానీపురం ప్రాంతాలలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించిన మిర్యాల ప్రీతం

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్‌నగర్, న్యూ శంకర్‌నగర్, ఎన్ బిఆర్ ఎన్‌క్లేవ్ భవానీపురం ప్రాంతాల లో దోమల సమస్య తీవ్రంగా మారిన నేపథ్యంలో దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు మిర్యాల ప్రీతం తమ స్వంత నిధులతో ఈ ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతాలలో దోమల వ్యాప్తి అధికంగా ఉండటంతో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన మిర్యాల ప్రీతం ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా తక్షణమే ఫాగింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఫాగింగ్ చర్య వల్ల దోమల సమస్య నుంచి కొంతవరకు ఉపశమనం లభించిందని కాలనీవాసులు తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని వారు ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా అవసరమైన చోట ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని మిర్యాల ప్రీతం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొరబాబు, పార్వత్ రెడ్డి, రఘు, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, శివ, సాయిబాబా చందుతో పాటు ఆయా కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్ తనిఖీలలో 7 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం సిఐ శివ శంకర్



నారాయణపేట ఫిబ్రవరి 3:(లోకల్ గైడ్ తెలంగాణ)మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయ ణపేట పట్టణంలోని ఎర్రమ న్ను గుట్ట వద్ద ఏర్పాటు చేసి న చెక్‌పోస్ట్‌లో ఎఫ్ఎస్‌టీ టీమ్, పోలీసులు సంయు క్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా సికింద్రాబాద్‌కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి యద్గిరి నుంచి సికింద్రా బాద్‌కు తరలిస్తున్న సుమారు 7 కేజీల వెండి ఆభరణాలను అధికారులు గుర్తించారనీ సి ఐ శివశంకర్ తెలిపారు.వెండి ఆభరణాలకు సంబంధించిన తగు ఆధారాలు చూపించా లని కోరగా, సంబంధిత వ్యక్తి సరైన పత్రాలు సమర్పించ లేకపోవడంతో వాటిని స్వాధీ నం చేసుకొని ఎఫ్ఎస్‌టీ టీమ్‌కు అప్పగించడం జరిగిందనీ తెలిపారు.ఈ తనిఖీల్లో నారాయణపేట పట్టణానికి చెందిన యాద య్య ,రూరల్ కానిస్టేబుల్ ఆనంద్ గౌడ్‌లు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిఐ శివ శంకర్ ల ఆధ్వర్యంలో పాల్గొని వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన వెండి ఆభరణాలను రాత్రి 12:00 గంటల సమ యంలో గ్రీవియన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని తెలిపారు.

# కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన

-శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు



హైదరాబాద్, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ నేతృత్వంలో శ్రీరామ్ నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో పార్టీ బలోపేతం, స్థానిక సమస్యలు, రాబోయే రాజకీయ కార్యక్రమాలపై కేటీఆర్‌తో చర్చించడంతో పాటు, పార్టీ కార్యకర్తల సమన్వయం మరింత బలపడేలా సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ రెడ్డి, కొండల్ రెడ్డి, రవి, బాల గౌడ్, సంజయ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, దుర్గయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ కార్పొరేట్ అభ్యర్థులకు బి ఫాములు అందజేత




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్). కేబిఆర్ క్యాంపు కార్యాలయంలో నల్లగొండ నగర పాలక సంస్థ కార్పోరేటర్.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు. శాసనమండలి సభ్యులు మంకెన కోటి రెడ్డి , నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి లు మంగళవారం బీఫాంలు అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొత్తం 48 డివిజన్లకు గాను ఒక డివిజన్ సిపిఎం పార్టీకి ఫోను మిగతా 47 డివిజన్ లలో... యువకులకు కొత్తవారికి.. పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నవారికి.. అధిక ప్రాధాన్యమివ్వడం.. జరిగిందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని.. అభ్యర్థులందరూ ప్రజలతో మమేకమై... ఎన్నికల ప్రచారం నిర్వహించాలని కోరారు... నల్లగొండ నగరంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మంచి అవకాశం ఉందని.. నల్లగొండకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం.. చేసిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి.. ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్, నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్ మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్,లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 10వ వార్డులో జోరందుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి : కామారెడ్డి పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో దేవునిపల్లిలోని పదవ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ ఆ వార్డులో ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ మేరకు సోమవారం రోజున వార్డులోని గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా వార్డ్ లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వార్డ్ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా తన వంతు సహకారం అందిస్తామన్నారు. చదువుకున్న విద్యావంతురాలు నీలం కళావతి రమేష్ చదువులో ఉన్నత చదువులు చదివి తన సొంత వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి కృషి చేస్తానని తెలిపారు. ఈ పర్యటనలో ఆమెతో పాటు వార్డు సభ్యులు మహిళా సంఘాల నాయకులు మహిళా కాంగ్రెస్ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుసుమ కుమారికి పీహెచ్.డీ



పఠాన్ చేరు, లోకల్ గైడ్ (ప్రతినిధి); హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, ఆర్గనైజేషనల్ డెవలప్ మెంట్ అండ్ హ్యూమన్ రిసోర్సెస్ (ఓడీ అండ్ హెచ్ఆర్) విభాగం పరిశోధక విద్యార్థిని సీహెచ్.వీ.ఎల్.ఎల్. కుసుమ కుమారి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'విశాఖపట్నంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఉద్యోగుల పని-జీవిత సమతుల్యత'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఓడీ అండ్ హెచ్ఆర్) విభాగం పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. సుమన్ బాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ కుసుమ కుమారి అధ్యయనం, సంస్థాగత పరిస్థితులు, జనాభా అంశాలు, రిమోట్ వర్క్ వంటి అభివృద్ధి చెందుతున్న పని పద్ధతుల ద్వారా ప్రభావితమైన విస్తృతమైన నిర్మాణంగా పని-జీవిత సమతుల్యతను పరిశీలిస్తుందని తెలిపారు. పది కంపెనీలలోని 372 మంది ఐటీ నిపుణుల నుంచి సేకరించిన డేటా ఆధారంగా, ఉద్యోగ సంతృప్తి, ఉత్పాదకతపై పని-జీవిత సమతుల్యత ప్రభావాన్ని నిర్ధారించడానికి బలమైన గణాంక సాధనాలను ఉపయోగించినట్టు వివరించారు. ఈ పరిశోధన ఫలితాలు ఐటీ సంస్థలకు మానసిక శ్రేయస్సు, సుస్థిరమైన పని పద్ధతులు సంస్థాగత సామ ర్థ్యాన్ని ప్రోత్సహించే ఉద్యోగి- కేంద్రీకృత విధానాలను రూపొందించడంలో సహాయపడతాయని భావిస్తున్నామన్నారు. డాక్టర్ కుసుమ కుమారి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ.పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసులలో నిందితుడి అరెస్ట్

**చందానగర్ పోలీసుల చాకచక్యం -24 గంటలలో నిందితుడి పట్టివేత**

**-చోరీ చేసిన బంగారు గొలుసు స్వాధీనం..ఏసిపి శ్రీనివాస్ కుమార్**





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీసీఎస్, శేరిలింగంపల్లి జోన్, ఎస్ఓటి, ఎస్ఎల్పీ జోన్ బృందాలు సమన్వయంతో పనిచేసి, వరుస చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడిన నిందితుడిని కేవలం 24 గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి వివరాలు ఇలా ఉన్నాయి. డి.రాజేష్ (వయసు 32 సంవత్సరాలు) నివాసం, గోపీనగర్, లింగంపల్లి, రంగారెడ్డి జిల్లా 2026 జనవరి 31 న మధ్యాహ్నం సుమారు 12.40 గంటల సమయంలో, బీహెచ్ఈఎల్ పరిధిలోని ఓల్డ్ ఏంఐజి కాలనీ, రామాలయం టెంపుల్ రోడ్ లో నివసించే 72 ఏళ్ల వృద్ధురాలి వద్ద నుంచి గుర్తు తెలియని వ్యక్తి బంగారు గొలుసు లాక్కొని పరారైనట్లు చందానగర్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు అందింది. ఇదే సమయంలో సమీప ప్రాంతంలోనే మరో ఘటన చోటుచేసుకుంది. అదే రోడ్డులో ఇంటికి వెళ్తున్న 73 ఏళ్ల వృద్ధురాలి వద్ద నుంచి కూడా గుర్తు తెలియని వ్యక్తి బంగారు గొలుసును లాక్కొని పరారైనట్లు మరో ఫిర్యాదు నమోదైంది. ఈ రెండు ఫిర్యాదులు అందిన వెంటనే చందానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీసీఎస్, ఎస్ఓటి బృందాలు రంగంలోకి దిగాయి. లభ్యమైన ఆధారాలు, సీసీ కెమెరాల ఫుటేజ్, సాంకేతిక సమాచారం ఆధారంగా విచారణ చేపట్టి, నేరం జరిగిన 24 గంటల లోపే నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు గొలుసును పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ ప్రక్రియ విహెచ్ శ్రీనివాస్, డీసీపీ శేరిలింగంపల్లి జోన్, శోభన్ కుమార్, డీసీపీఎస్ఓటి, ముత్యం రెడ్డి, డీసీపీ క్రైమ్స్ పర్యవేక్షణలో, ఎన్.ఉదయ్ రెడ్డి, అదనపు డీసీపీ, శేరిలింగంపల్లి జోన్ మార్గదర్శకత్వంలో చందానగర్ పోలీస్ స్టేషన్, ఎస్ఓటి, సీసీఎస్ బృందాల సంయుక్త కృషితో పూర్తయింది.

# సీనియర్ కవి, గాయకులు రచయిత తెల్లం మురళీ మధు రచించిన తెల్లం కలం, గళం పాటల పుస్తక ఆవిష్కరణ మహోత్సవం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 03( లోకల్ గైడ్ ప్రతినిధి) రవీంద్ర భారతి లో సీనియర్ కవి, గాయకులురచయిత తెల్లం మురళీ మధు రచించిన తెల్లం కలం, గళంపాటల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగానిర్వహించారు ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు తెల్లం మురళీ మధు ను పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా తో ఘన సన్మానం చేశారు. గొప్ప కవి గాయకుడు తెల్లం మురళీ మధు దాదాపు మూడు వేలకు పైగా పాటలు వ్రాసి రచించి పాడాడటం జరిగింది అని తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను ఉర్రూతలూగించిన గొప్ప వాగ్గేయకారుడు మురళీ మధు అని వక్తలు ప్రశంసించారు రచించిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం మురళి మాట్లాడుతూ. రచించిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం రవీంద్ర భారతి జరగటం చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ బాష సంస్కృతి సలహాదారులు దరువు అంజన్న ఎంబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొగికార్ సుధాకర్ గాలి వినోద్ మోహన్ బైరాగి నేర్నాల కిషోర్ తేలు విజయ చాడా వెంకట్ రెడ్డి గురు చరణ్, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జవ్వాజి ప్రవీ6ణ్ కుమార్. తదితరులు పాల్గొని ఆయనకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు



# జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి,

**నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి &జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలకు జరుగుతున్న ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ిఢ.. జిల్లాలోని నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 49 పోలింగ్ కేంద్రాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 44 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్ మున్సిపాలిటీలో 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మున్సిపాలిటీకి అదనంగా 20 శాతం సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు. మొత్తం 131 పోలింగ్ కేంద్రాలకు గాను 159 మంది ప్రిసైడింగ్ అధికారులు, 159 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 474 మంది ఇతర పోలింగ్ అధికారులు (ఓపిఓలు) ను ఆయా మున్సిపాలిటీలకు కేటాయించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నెల 11న జరగనున్న పోలింగ్ సందర్భంగా 131 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ జరిగే రోజున వెబ్‌కాస్టింగ్ ద్వారా రికార్డింగ్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రతి మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేకంగా అలంకరించి ఒక్క మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఈవో రమేష్ కుమార్, సీతారాం నాయక్, సింహ పాల్గొన్నారు

# గుర్తుల కేటాయింపులో పొరపాట్లకు తావివ్వొద్దు, నిబంధనల ప్రకారం అభ్యర్థులకు గుర్తులను కేటాయించాలి,

**తెలుగు అక్షర క్రమం ఆధారంగానే అభ్యర్థుల క్రమ సంఖ్య ఉండేలా చూసుకోవాలి,**

**నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి & జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల గుర్తులను అభ్యర్థుల పేర్లలోని తెలుగు అక్షరమాల క్రమానుసారంగా కేటాయించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా, వార్డుల వారీగా దాఖలైన నామినేషన్ల ఆధారంగా రూపొందించిన అభ్యర్థుల జాబితాలను రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కలెక్టర్‌కు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అభ్యర్థుల పేర్ల ఆధారంగా తెలుగు అక్షరమాల క్రమంలో తయారు చేసిన జాబితాలను, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తుల కేటాయింపు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ ఉపసంహరణ, గుర్తుల కేటాయింపుపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎన్నికల బరిలో నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు స్వయంగా హాజరై ఉపసంహరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతినిధి లేదా ఏజెంట్ ద్వారా ఉపసంహరణ పత్రాలు అందజేసిన సందర్భంలో తప్పనిసరిగా సంబంధిత అభ్యర్థికి ఫోన్ చేసి నిర్ధారణ చేసుకోవడంతో పాటు పత్రాలపై ఉన్న సంతకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల అధికారిక బీ-ఫారమ్‌లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆయా పార్టీలు మొదటగా వెల్లడించిన ఫారంఏ ఆధారంగానే బీ-ఫారమ్‌లు సమర్పించబడ్డాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, ఎన్నికల విధులను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబితా రాణి, వివిధ వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు సమన్వయంతో, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 200 పరీక్షా కేంద్రాల ద్వారా 84,301 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 70,171 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 31 ప్రశ్నపత్రాల స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేయాలని, సెక్షన్ 144 అమలు చేయాలని, పరీక్షల సమయంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా బస్సు సర్వీసులు నడపాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులతో మెడికల్ పాయింట్లు ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా వైద్య శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే అవసరమైన ఫర్నీచర్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణా సక్రమంగా జరిగేలా పోస్టల్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సరిగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, పోలీస్, పోస్టల్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం

లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:ప్రభుత్వం సీఎం కప్-2025 పేరుతొ క్రీడాకారులకు పోటీలను నిర్వహించడం జరుగుతుంది. తేది: 04.02.2026 నుండి 05.02.2026 వరకు కామారెడ్డి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు :స్. ఎన్ ఓ. డిస్కప్లైన్ వేణు తేదీ & టైం రెమర్క్స్1 అథ్లెటిక్స్ ఇందిరాగాంధీ స్టేడియం , కామారెడ్డి 04.02.202609.00 ఉదయం వాలీబాల్ 2కబడ్డీ జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ , కామారెడ్డి 05.02.202609.00 ఉదయం ఖ ో ఖోకామారెడ్డి నియోజకవర్గ స్థాయి లో ఎంపిక చేసిన క్రీడాకారులను ఈ నెల 09 నుండి 12 వరకు జరిగే సీ.యం. కప్-2025 కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలకు పంపబడును అని రెవెన్యూ డివిజనల్ అధికారి, కామారెడ్డి గారు ప్రత్రిక పకటన ద్వారా తెలియజేయడం జరిగింది. సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి, కామారెడ్డి

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి..

**కార్మిక,ప్రజా వ్యతిరేక బడ్జెట్ వ్యతిరేకంగా నిరసన..**

**సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు...**



ఖమ్మం జిల్లా, మధిర (లోకల్ గైడ్) 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ ను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని,విద్యుత్ సవరణ చట్టం ఉప సంహరించుకోవాలి ,పేదలకు పనికి గ్యారంటీ కల్పిస్తున్న వీ+బీ=జు+రా చట్టాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై జాతీయ కార్మిక సంఘాలు. ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుపై 2026 ఫిబ్రవరి 12న జరుగనున్న ఒక్క రోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటుందని తెలియజేస్తూ ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ కు ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయల లాభాలు చేకూర్చే ప్రాజెక్టులు కట్టబెట్టిందని,కార్పొరేట్ల, సంపదపై పన్ను మినహాయింపులు ఇచ్చిందని, కార్మికుల ఉద్యోగ భద్రత,ఉపాధి హామీపై ఒక్క మాట కూడా బడ్జెట్లో లేదని,కొద్దిమంది కార్పొరేట్ల సంపదను పెంచేందుకు కోట్లాది ప్రజల జీవన హక్కులను తాకట్టు పెట్టేదిగా ఉందని,ఉపాధి సృష్టి పేరుతో శాశ్వత ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు,గిగ్,ఔట్సోర్సింగ్ ఉపాధిని పెంచే బడ్జెట్గా ఉందని,కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన,కనీస వేతనాల పెంపు, అసంఘటితరంగ కార్మికులు,స్కీం వర్కర్లకు సంబంధించి సామాజిక భద్రత అయిన పెన్షన్,ఈఎస్ ఐ,పీఎఫ్ లాంటి వాటి అమలుపై ప్రస్తావన లేదని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలు వల్ల నష్టపోయే కార్మికుల గురించి పట్టించుకోలేదని ఈ బడ్జెట్ అసమానతల్ని పెంచేదిగా ఉందన్నారు. కార్మికవర్గం సుదీర్ఘకాలం లేబర్ కోడ్ రద్దుకు, కనీస వేతనం రూ.26,000/- ల డిమాండ్,స్కీమ్ వర్కర్స్ను కార్మికులుగా గుర్తించాలన్న డిమాండ్, అసంఘటిత కార్మికుల సంక్షేమం వంటి అంశాలను ఈ బడ్జెట్లో ప్రస్తావించకపోవడం కార్మిక వ్యతిరేక చర్య అన్నారు. జరగబోయే జాతీయ సమ్మె లో కార్మికులు,ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ నాయకురాలు నంద్రు సుధారాణి,ధనలక్ష్మి రుక్మిణి,రమాదేవి, హైమావతి,తదితరులు,పాల్గొన్నారు....

# చలో పార్లమెంట్ - తరలిన శ్రేణులు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 3. (లోకల్ గైడ్).ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 చలో పార్లమెంట్ కార్యక్రమంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో పాల్గొనుటకు నల్లగొండ జిల్లా నుండి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండలాల శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఆ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 1. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలనీ,2. సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలనీ,3. నేప- 2020 రద్దు చేయాలి , 4. ఎస్జీటీలకు ఓటు హక్కు కనిపించాలి అనే ముఖ్యమైన డిమాండ్ల పరిష్కారం కొరకు దేశవ్యాప్తంగా అనేక ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఆల్ ఇండియా జాక్టోగా ఏర్పడి ఈ ధర్నాలు నిర్వహిస్తున్నాయి అన్నారు. టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాస్ చారి తిరుమల వెంకటేశులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా నుంచి ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఢిల్లీలో ఫిబ్రవరి 5న జంతర్ మంతర్ వద్దజరిగే ధర్నా ని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రమ దోపిడిని పెంచేందుకే (మోడీ) బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లు తీసుకొచ్చింది.

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు.**




రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 3, ( లోకల్ గైడ్ ): కార్మికులను శ్రమ దోపిడీ చేసేందుకే మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు. ఈ లేబర్ కోడ్ వల్ల పారిశ్రామికవేత్తలకు లాభం తప్ప కార్మికు కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదని మండిపడ్డారు. మంగళవారం కాటేదాన్ చౌరస్తాలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లేబర్ కోడులను రద్దు చేయాలని ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ...యజమానులు కార్మికుల దోపిడీకి లేబర్ కోడ్ సాధనాలుగా ఉపయోగపడే విధంగా మోడీ ప్రభుత్వం రూపొందించిందని విమర్శించారు. కార్మిక చట్టాలను మార్చి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను తీసుకురావడం ప్రధాన ఉద్దేశం కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడానికే నన్నారు. లేబర్ కోడ్ లు ఆర్థిక నేరగాలకు మరింత బలాన్ని చేకూర్చే విధంగా తయారు చేశారని ఆరోపించారు. దీనివలన దేశ అభివృద్ధికి, ప్రజల కొనుగోలు శక్తికి అవరోధంగా మారుతుందన్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యాపారాలలోకి ప్రవేశించిన తర్వాత లేబర్ కోడ్ లాంటి చట్టాలను, కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలుగా రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఉద్యోగ భద్రత లేని లేబర్ కోడ్ లను రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.. అనంతరం ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు నర్రగిరిలు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు లేబర్ కోడ్ లు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తాయన్నారు. స్వతంత్ర పోరాటం ముందు పోరాటం అనంతరం సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే స్వతంత్ర పోరాట వీరులను అవమానపరచడమేనన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రగిరి, ఏ ఐ టి యూ సీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి, వినయ్ యుగంధర్ రెడ్డి, జగన్, సురేష్, జాస్వ, పెంటయ్య, రమేష్, ఆనంద్, బాల్ రాజ్, నరేందర్, నరసింహా, బాబు, సత్యం, మల్లేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేలో ఓబీసీ కాలమును చేర్చనందుకు.

## కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ చించి నిరసన తెలిపిన

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్ తెలంగాణ)కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కుల గణన కోసం జనవరి 22,2006 రోజున కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని దీనిలో 12వ ప్రశ్నలో మీరు ఎస్సీ,ఎస్టీ, ఇతరులు అని అడిగారు కానీ ఆ కాలములో ఓబీసీ అని ప్రత్యేకంగా చేర్చనందుకు పట్టణంలోనీ ఆచార్య జయ శంకర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో గెజిట్ నోటిఫికేషన్ చించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓబీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఓబీసీ ప్రధానిగా ఉన్న ఓబీసీలకు న్యాయం జరగడం లేదన్నారు.ఓబీసీల కాలాన్ని ప్రత్యేకంగా చేర్చకపోవడం మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 70 కోట్ల మంది ఓబీసీలు తమ అస్తిత్వాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఓబీసీల కులగణన చేపట్టకుండా ఓబీసీల లెక్కలు తెలవకుండా ఓబీసీలకు న్యాయమైన వాటా దక్కదన్నారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న ఓబీసీల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కులగణన జరిగితేనే విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్,ప్రణీత్,హనుమంతు,రోహిత్,సిద్దు,షంషు,సైదులు,సతీష్,వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు



(Office of Registrar General, India)
NOTIFICATION
New Delhi, the 22nd January, 2026

S.O. 353(E).— In exercise of the powers conferred by sub-section (1) of section 8 of the Census Act, 1948 (37 of 1948), and in supersession of the notification of the Government of India in the Ministry of Home Affairs (Office of the Registrar General, India) number S.O. 120(E), dated the 7th January,2020 published in the Gazette of India, Extraordinary, Part II, Section 3, Sub-section (ii), dated the 9th January, 2020, except as respects things done or omitted to be done before such supersession, the Central Government hereby instructs that all the Census Officers may, within the limits of the local areas for which they have been respectively appointed, ask all such questions from all persons on the items enumerated below for collecting information through the houselisting and housing census schedule in connection with the Census of India 2027 namely:-

1. Building number (Municipal or local authority or census number).
2. Census house number.
3. Predominant material of floor of the census house.
4. Predominant material of wall of the census house.
5. Predominant material of roof of the census house.
6. Ascertain use of census house.
7. Condition of the census house.
8. Household number.
9. Total number of persons normally residing in the household.
10. Name of the head of the household.
11. Sex of the head of the household.
12. Whether the head of the household belongs to Scheduled Caste/Scheduled Tribe/Other.
13. Ownership status of the census house.
14. Number of dwelling rooms exclusively in possession of the household.
15. Number of married couple(s) living in the household.
16. Main source of drinking water.
17. Availability of drinking water source.
18. Main source of lighting.
19. Access to latrine.
20. Type of latrine.
21. Waste water outlet.
22. Availability of bathing facility.
23. Availability of kitchen and LPG/PNG connection.
24. Main fuel used for cooking.
25. Radio/Transistor.
26. Television.
27. Access to internet.
28. Laptop/Computer.
29. Telephone/Mobile Phone/Smartphone.
30. Bicycle/Scooter/Motorcycle/Moped.
31. Car/Jeep/Van.
32. Main Cereal consumed in the household.
33. Mobile Number (for census related communications only).

[F. No. 9/8/2025- CD (Cen)]
MRITUNJAY KUMAR NARAYAN, Registrar General and Census Commissioner, India

# ప్రగతిని చూసి బి ఆర్ ఎస్ ను గెలిపించండి

## బి మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 3(లోకల్ గైడ్ తెలంగాణ)నారాయణపేట పట్టణంలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని చూసి బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నారాయణపేట పట్టణంలోని 1,2,3 వార్డుల్లో గురులింగప్ప,అరుణ,కాకర్ల నారాయణమ్మ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం బి ఆర్ ఎస్ పాలనలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు.రోడ్డు వెడల్పు,హైమాస్ట్ లైట్లు,సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం జరిగాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల కావస్తున్నా ఒక్క అభివృద్ధి జరగలేదని అన్నారు.తారతమ్యాన్ని గుర్తించి బి ఆర్ ఎస్ కు మున్సిపాలిటీనీ పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలు మారే గుంట నక్కలను నమ్మొద్దు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్



నారాయణపేట ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్ తెలంగాణ) పూటకో పార్టీ మారే గుంట నక్కలను నమ్మొద్దని హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రతంగ్ పాండురెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నారాయణపేట మున్సిపా లిటీలోనీ 15 వ వార్డు బిజెపి అభ్యర్థి లక్ష్మీ శ్యామ్ సుందర్ తరపున ఆయన ఇంటింటి ప్రచారంనిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొం దాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తులకు బుద్ధి చెప్పాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి లక్ష్మీ నీ ఆదరించా లని గెలిపించాలని కోరారు.

# దువా దేవో ... జితావో మైనార్టీ పేదల ఆశీర్వాదం పొందిన బిజెపి అభ్యర్థి మల్లేష్



నారాయణపేట ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్ తెలంగాణ) దువా చేసి ఆదరించి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు ప్రజల సమస్యలు తీర్చి అభివృద్ధి చేస్తానని నారాయ ణపేట మున్సిపాలిటీ 7 వార్డు ప్రజలకు బిజెపి అభ్యర్థి డి.మల్లేష్ హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన ముస్లిం పెద్దలతో ఆశీస్సులు తీసుకున్నారు.వార్డు పరిధి లోని అశోక్ నగర్ లో విస్తృతంగా ఇంటింటి ప్రచా రం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన వార్డు ప్రజల తో మాట్లాడుతూ తను ప్రజా ప్రతినిధిగా లేకున్నా వార్డు సమస్యలపై ప్రజల సమస్య లపై స్పందిస్తూ తనకు సాధ్య మైన సమస్యలు పరిష్కరిం చానని అన్నారు.తనను ఆద రించి కౌన్సిలర్ గా గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు.మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించే దుకు కౌన్సిలర్ గా గెలిపించి అవకాశం కల్పించాలని కోరారు.

# అనుభవం చూసి ఆదరించండి బి నందు నామాజీ




నారాయణపేట ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ) మున్సిపాలిటీ ఎన్నికల్లో నాయకుల అనుభవం చూసి ముఖ్యంగా 22 వ వార్డులో అనుభవానికి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ 22 వ వార్డు బిజెపి అభ్యర్థి నందు నామాజీ ప్రజలను కోరారు.మంగళవారం వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వ సందర్భంగా మాట్లాడుతు తను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గా పని చేశానని ప్రజల సమస్యలు పరి ష్కరించానని అన్నారు. అలాగే హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు..మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావ చ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శిం చారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తులకు బుద్ధి చెప్పాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు

# బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం
# పుర ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టండి

## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 3(లోకల్ గైడ్ తెలంగాణ) కేంద్రం ఇచ్చిన నిధులతోనే పట్టణాల అభివృద్ధి సాధ్య మని మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి కి పట్టం కట్టాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ కోరారు.మంగళవారం నారాయణపేట మున్సిపాలిటీలోని రెండవ వార్డులో బిజెపి అభ్యర్థి కే. సౌజన్య కృష్ణారెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్రం ద్వారా వచ్చిన నిధులు, ప్రజల నుంచి వచ్చిన పన్నుల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందనీఅన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి చిల్లీ గవ్వ ఇవ్వలే దనివిమర్శించారు.అంతేకాకుండా నారాయణపేట ప్రజలకు వైద్యం దూరం చేశారని అన్నారు.ఆస్పత్రిని పట్టణం నుంచి దూరంగా తరలించడంతో ప్రజలు వైద్యానికి నోచుకోక ప్రాణాలు గాల్లో కుస్తున్నాయని అన్నారు.కానీ మాటలు మాత్రం కోట్లు చేతల్లో చిల్లీ గవ్వలేదని అన్నారు. అభివృద్ధి చేస్తామని కోట్లాది నిధులు ప్రకటిస్తున్నారని ఓట్ల కోసం జూటా మాటలు ఆడుతు న్నారని అన్నారు. గతంలో గత మంత్రులు పోటీ పడి స్టేడియం అభివృద్ధికి 20 కోట్లు ప్రకటించారనీ గుర్తు చేశారు.ఇప్పటికి వరకు ఒక్క పైసాఇవ్వలేదన్నారు.ప్రస్తుతమంత్రి శ్రీహరి వారితో పోటీ పడి స్టేడియం అభివృద్ధికి 30 కోట్లు ఇస్తామంటున్నారనీ ఎలా నమ్ముతారని ప్రశ్నిం చారు.అమృత్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే దానిని రాష్ట్ర ప్రభు త్వం ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తూ మంత్రు లు,ఎమ్మెల్యేలు చేస్తు తప్పు డు ప్రచారం చేసుకుంటు న్నారనీ మండిపడ్డారు.అమృత్ పథకానికి నిధులు ఎక్కడినుంచి వస్తున్నాయో కూడా అవగాహన లేకుండా మాట్లాడు తున్నారనీ విమ ర్శించారు.అమృత్ పథకంలో అభివృద్ధి పనులకు కేంద్రం తన వాటా ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా పెండిం గ్ లో పెడుతుందనీ అన్నారు.ఓట్ల కోసం జూటా మాటలు మానుకోవాలనీ హితవు పలికారు.ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్న పార్టీ బీజేపీ అన్నారు.కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆలస్యం లేకుండా ఇస్తుందనీ కానీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడంలో ఆలస్యం చేస్తుందనీఅభివృద్ధి కుంటు పడుతుందనీ విమర్శించారు.కేంద్రం ఇచ్చే నిధులు మేము చెప్పుకుంటాం రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన నిధులు మీరు చెప్పి దమ్ముంటే ఓట్లు అడ గండి అని సవాల్ చేశారు. రాజకీయాలు కాదు, అభి వృద్ధి కోసం పార్టీలకు అతీ తంగా కలసి పని చేయాల న్నారు.అభివృద్ధి లో మార్పు చూపారా..? అవినీతిలో మార్పు చూపారా..? అని ప్రశ్నించారు.బి ఆర్ ఎస్,కాం గ్రెస్ దొందూ దొందేనని అన్నారు.ప్రజలను మోసం చేసే స్టైల్ లో మాత్రమే మార్పు తెచ్చారనీ అన్నారు.కాంగ్రెస్ కి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.ఎన్ని హామీలు అమలు చేశారో చెప్పాలన్నారు.అన్ని వర్గాల ప్రజలకు లబ్ది జరిగే లక్ష్యంతో మోదీ సర్కార్ పని చేస్తుం దన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంతో 2047 నాటికి ప్రపం చ దేశాల సరసన అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పని చేస్తున్నారన్నారు.ప్రధాని మోదీ లక్ష్యం నెరవేర్చే విధం గా మున్సిపాలిటీల అభివృద్ధి చేసే అవకాశం బీజేపీ కి ఇవ్వాలనికోరారు.నారాయణపేట జిల్లా తొలగిస్తే ఊరుకునేది లేదనీ, నారాయణపెట ను జిల్లా కేంద్రం తరలిపోకుండా పెద్ద ఎత్తున పోరాటం చేసే శక్తి, అడ్డుకునే శక్తి బీజేపీకి మాత్రమే ఉందనీ స్పష్టం చేశారు.నారాయణపేట జిల్లా లో బీజేపీ కి మంచి ఆదరణ ఉందనీ ప్రజల విశ్వాసం కాపాడు కుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు

# జాగ్రత్తలు తీసుకొని కాన్సర్ మహమ్మారిని దూరం చేయండి

## అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్



నారాయణపేట ఫిబ్రవరి 3(లోకల్ గైడ్ తెలంగాణ)తగు జాగ్రత్తలు తీసుకోనీ కాన్సర్ ను తరిమి కొట్టాలని నారాయణపేట పీపీ సురేష్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా మంగళవారం "అంతర్జాతీయ కాన్సర్ డే " సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయ ణపేట ఆధ్వర్యంలో నారా యణపేట లోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సహకారంతో విద్యార్థులతో కాన్సర్ వ్యాధి గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిదులుగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్ హాజరయ్యారు. అసి స్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాన్సర్ మహమ్మారి గురించి తెలుసుకొని దానిని నిర్మూలించడానికి తమవంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇట్టి సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా, క్యాన్స ర్‌పై అవగాహన పెంచడం, నివారణ చర్యలను ప్రోత్స హించడం ఈ దినోత్సవం లక్ష్యం అన్నారు. క్యాన్సర్ అనేది ఒక మహమ్మారి వ్యాధి, దీనిని ముందుగానే గుర్తిస్తే నయం చేయవచ్చు. క్యాన్సర్‌కు కారణమయ్యే జన్యుపరమైన కారణాలు, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం, మద్యపానం, ధూమపానం.బాధ్యత గల పౌరులుగా మనవంతు భాగంగా, క్యాన్సర్‌ను నివారించడానికి ఆరోగ్య కరమైన ఆహారం తీసుకో వడం అవసరం అన్నారు. రోజూ వ్యాయామం చేయ డం, కాలుష్యానికి దూరంగా ఉండడం, మద్యపానం, ధూమపానం మానేయడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటివి పాటించాలని తెలిపారు.చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ కె. లక్ష్మీపతి విద్యార్థులతో మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడానికి వైద్య పరీక్షలు అవసరమని క్రమం తప్పకుండా స్క్రీనింగ్ లాంటి పరీక్షలు చేయించుకోవాలని, సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వీటి గురించి అవగాహన పెంచడం ద్వారా, మనం ఈ వ్యాధిని నివారించవచ్చు, ముందుగానే గుర్తించ వచ్చున్నారు. హాజరైన అతిధులు కాన్సర్ అవగాహనతో పాటు విద్యార్థులకు అవసరమైన చట్టాల గురించి అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత మాట్లాడుతూవ ఈ కార్యక్ర మాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారు కళాశాలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు కాన్సర్ పై అవగాహన కల్పించి, కాన్సర్ నిర్మూలనకు మన వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నందుకు ధన్యవా దాలు తెలిపారు.ఈ కార్యక్రమనలో కళాశాల భోధన, బోధనేతర సిబ్బంది తో పాటు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, న్యాయ శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

# 5సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిది

నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధం.
నల్లగొండ నా ఇల్లు...
నల్లగొండ నా ప్రాణం..
నల్లగొండ నా కుటుంబం..
నల్లగొండ నే నా జీవితం..
పేదప్రజల మధ్యలో ఉండడం నాకిష్టం..
పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తట్టుకోను..
ప్రతి విద్యార్థిలో నా కొడుకును చూసుకుంటా..వారు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు ఐతే సంతోషిస్తా
అందుకే ప్రతీక్ పేరు మీద ప్రభుత్వ స్కూళ్లు,కాలేజీలు నిర్మిస్తున్న..పట్టణంలోని 18 ప్రభుత్వ స్కూల్స్ ను నాణ్యమైన మోడల్ స్కూల్స్ గా మారుస్తా
నా చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తా.
నల్లగొండను..హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతా..
48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి అధిక నిధులు తెస్తా.
పథకాలు ప్రతి గడపకు చేరవేస్తా
అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతాలి
సన్న బియ్యంతో పేదవాడి ఆకలితీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యం.ఇందిరమ్మ ఇళ్లతో పేదవాడి సొంతింటి కల నిజం చేస్తా
ప్రతి పక్షాల మాయమాటలు నమ్మకండి..వారికి ఓటు వేస్తే వృధానే
నా దగ్గరికి మీ సమస్యలు తీసుకువచ్చే కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎన్నుకోండి.చేతి గుర్తుకు ఓటు వేస్తే 5ఏళ్ల పాటు నల్లగొండ పట్టణ అభివృద్ధి నేను చూసుకుంటా.
నేను ఉండగా నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదు.
అన్ని వర్గాల ప్రజలు నా వాళ్లే.
ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

ప్రచారంలో అడుగడుగునా నీరాజనం పలికిన నల్లగొండ ప్రజలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 3. (లోకల్ గైడ్)నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల తరుపున రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో అడుగడుగునా మంత్రికి నల్లగొండ పట్టణ ప్రజలు నీరాజనం పలికారు. మంచి చెడులో అండగా నిలిచే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని ప్రతినబూనారు. మంత్రి ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. మొదట చర్లపల్లి(15)వ డివిజన్ అభ్యర్థి పెరిక నాగరాజు,మర్రిగూడ 14 డివిజన్ అభ్యర్థి బొజ్జ శంకరయ్యకు మద్దతుగా చర్లపల్లి బొడ్రాయి చౌరస్తా వద్ద ప్రచారం నిర్వహించారు. అనంతరం 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మామిడి కార్తీక్,27 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్, 28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న, 29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫిక్, 26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్( బషీర్ ),30 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్ తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ గా మార్చితే జరిగే లబ్ది,కార్పొరేటర్లు,కొత్త మేయర్ వస్తే జరిగే అభివృద్ధి,సంక్షేమం పై ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు."5సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిదనీ,నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధమన్నారు. నల్లగొండ నే నా ఇల్లు...నల్లగొండ నే నా ప్రాణం...నల్లగొండ నే నా కుటుంబం..నల్లగొండ నే నా జీవితమని,పేదప్రజల మధ్యలో ఉండడం నాకిష్టం" అని మంత్రి పేర్కొన్నారు.పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తట్టుకోననీ,ప్రతి విద్యార్థిలో తన కొడుకును చూసుకుంటా..వారు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు ఐతే సంతోషిస్తానని చెప్పారు. అందుకే ప్రతీక్ పేరు మీద ప్రభుత్వ స్కూళ్లు,కాలేజీలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించానని,పట్టణంలోని 18 ప్రభుత్వ స్కూల్స్ ను నాణ్యమైన విద్యను అందించే మోడల్ స్కూల్స్ గా మారుస్తానని తెలిపారు. తన చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని,నల్లగొండను..హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి క్లీన్ స్వీప్ చేస్తే..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి అధిక నిధులు తెస్తానని పేర్కొన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తానని,అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతానని అన్నారు. సన్న బియ్యంతో పేదవాడి ఆకలితీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యంమని,10ఏళ్లు అధికారంలో ఉన్న వాళ్ళు కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట కాలయాపన చేశారనీ, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో ఒక్కో ఇంటికి 5లక్షల ఆర్థిక సాయం చేస్తూ.. పేదవాడి సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు.ఓటు కోసం ప్రతి పక్షాలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు..వారికి ఓటు వేస్తే వృధానే అవుతుందని,నా దగ్గరికి మీ సమస్యలు తీసుకువచ్చే కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల చదువుకు,వైద్యానికి, ఏ ఆపద వచ్చిన ఆర్థిక సాయం చేయమని నా దృష్టికి తెచ్చే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కార్పొరేటర్లను గెలిపిస్తే..5ఏళ్ల పాటు నల్లగొండ పట్టణ అభివృద్ధి నేను చూసుకుంటానని మంత్రి భరోసానిచ్చారు.తాను ఉండగా నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదనీ,అన్ని వర్గాల ప్రజలు తన వాళ్లే అని మంత్రి పునరుద్ఘాటించారు. కులం,మతం బేదం లేకుండా అభివృద్దే లక్ష్యంగా సాగుదామని,అందుకు నల్లగొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హాఫీజ్ ఖాన్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా మామిడి కార్తీక్,27 డివిజన్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్,28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న, 29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫిక్, 26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్( బషీర్ ),30 వ డివిజన్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూ భారతీ సర్వే సమగ్రంగా నిర్వహించాలి

కలెక్టర్ పట్నాయక్



నారాయణపేట ఫిబ్రవరి 3 ( లోకల్ గైడ్):జిల్లాలో భూభారతి సర్వే సమగ్రంగా నిర్వహించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించా రు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భూభారతి సర్వే పై సమావేశం నిర్వ హించారు.ప్రోగ్రాంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో కోస్గి కొత్తపల్లి నారాయణపేట షేర్ని పల్లి నర్వ జంగం రెడ్డిపల్లి లలో సర్వే చేయు నిమిత్తం ఫెంటాక్ అడ్వాన్స్ సహా యంతో సర్వే చేయుటకు గ్రామ సభలు నిర్వహిం చుటకు జిల్లా సర్వే అధికారి ఎ.డి.వేణు గోపాల్ రెడ్డి,వారి సిబ్బంది సర్వే పరికరం విధివిధానాల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు.

# సిపిఐ 41 వ వార్డు శాఖ సమావేశం.



మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్ తెలంగాణ)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 41 వ వార్డు శాఖ సమావేశం గ్రామ శాఖ కార్యదర్శి గోలి రమేష అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఈ 41 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు సిపిఐ పార్టీ సభ్యులు మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ వాళ్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని వారు అన్నారు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు వచ్చేటప్పుడు 41 వ వార్డుకు ఎక్కువ వచ్చే విధంగా చూడాలని వారన్నారు అదేవిధంగా మిర్యాలగూడలో ఉన్న 48 వార్డులలో సిపిఐ పార్టీ నాయకులు సభ్యులు సానుభూతిపరులు కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై ఓటు వేయాలని వారన్నారు ఈ సమావేశానికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజన్న పెల్లి రామలింగం,మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి,నాగమణి,తెలుగు మహేష్,ఎండి రైమ్మా, గోలి సుజాత,చంద్రకళ,పూలమ్మ, గోలి చంద్రయ్య,గుంజ లక్ష్మి, సత్యవతి విజయ్ కుమారి మౌనిక, లక్ష్మీ,లాజర్ బాబు, వెంకటరెడ్డి,వెంకటేశ్వర్లు, మంగమ్మ,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిత శిక్షణ కార్యక్రమం అమ్మని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 03 (లోకల్ గైడ్ ప్రతినిధి)మహిళా సాధికారిత శిక్షణ కార్యక్రమం అమ్మని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిందిఈ సమావేశంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, వారికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రభుత్వ రుణాలను ఎలా పొందాలో ఈ కార్యక్రమం ద్వారా



వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ ఐ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ డాక్టర్ ఈ విజయ పాల్గొని వివరించగా (సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు) అంటే వస్తువుల తయారీ, ప్రాసెసింగ్ లేదా సేవల రంగంలో పనిచేసే చిన్న వ్యాపారాలు. ఇవి భారతదేశ జీడీపీలో ది30% సహకరిస్తూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కల్పిస్తూ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయి 2006 ప్రకారం, పెట్టుబడి మరియు వార్షిక టర్నోవర్ గా ఉంది ఇందులో మహిళలకి ముద్ర లోన్స్ పేరు మీదుగా 10 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలతో బ్యాంక్స్ ద్వారా మహిళలకి రుణాలు అందిస్తుందని ప్రతి ఒక్క మహిళ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే మహిళల యొక్క రుణాలని ఎం ఎస్ ఎం ఈ వెబ్సైట్లో వివరాలు అందుబాటులో ఉంటాయని మరియు మహిళా ఫౌండేషన్ ద్వారా కూడా తెలుసుకొని వాటిని వారికి ఉపయోగపడే విధంగా మరియు పలువురికి ఉపాధి కల్పించే విధంగా ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. మహిళలు తమ కాళ్ల పైన తాము నిలబడి వారి కమ్యూనిటీని బాగుపరచుకోవాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అతిథులు పాల్గొని ప్రసంగించారు మహిళలు మహాశక్తిలా ఎదగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సోమాజిగూడ కార్పొరేటర్ లక్ష్మీనారాయణమ్మ, డాక్టర్ ఈ.విజయ డైరెక్టర్ ఎన్ ఐ ఎంఎస్ఎంఈ ,కె.వి. గీత సింధు (హైకోర్టు న్యాయవాది)ఆదర్శ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కుసుమ బోగరాజు. ,సావిత్రి (వ్యవస్థాపకురాలు), కమలమ్మ మ్యారేజ్ బ్యూరో తదితరులు పాల్గొన్నారు

# మహిళలా అభివృద్ధికై కమ్యూనిటీ బిల్డింగ్

స్థలా ధాతకు ఘన సన్మానం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 3 : మహిళా సంఘాల సభలు, సమావేశాలు సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన కమ్యూనిటీ బిల్డింగ్ గ్రామాభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ కమ్యూనిటీ బిల్డింగ్ మంజూరుకు సహకరించినందుకు గాను ఈసాల నరసింహ రావు నీ గ్రామ పంచాయతీ, మహిళా సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కమ్యూనిటీ బిల్డింగ్ మహిళా సంఘాలకు ఒక శాశ్వత వేదికగా నిలవనుంది. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడే సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, చర్చలు ఇక్కడ నిర్వహించుకోవడం ద్వారా గ్రామంలో మహిళా సాధికారత మరింత బలపడనుంది.అలాగే, కమ్యూనిటీ బిల్డింగ్ మంజూరు, స్థల దాత అంశంలో ముందుండి నడిపించిన సర్పంచ్ శ్రీమతి హేమలత బాలాజీ కి ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధిపై సర్పంచ్ చూపుతున్న చొరవ, మహిళా సంఘాలపై ఉన్న ప్రత్యేక శ్రద్ధ వల్లే ఈ ముఖ్యమైన పని సాధ్యమైందని సభలో పలువురు ప్రశంసించారు.గ్రామ పంచాయతీ, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. ఈ కమ్యూనిటీ బిల్డింగ్ భవిష్యత్తులో గ్రామ మహిళలకు మార్గదర్శకంగా నిలిచి, గ్రామ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# తొర్రూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి




తొర్రూర్ (లోకల్ గైడ్)పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, టీపీసీసీ వైస్ ప్రెసిడెంటాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే పాత్ర కీలకమని నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంటాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యశస్విని రెడ్డి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే నాయకురాలని, నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రజల ఆశీస్సులతో వారు రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. మొత్తం కార్యక్రమం ఆహ్లాదకరంగా, ఆనందోత్సాహాలతో కొనసాగింది.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి

మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్): ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ మైక్రో



అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిస్తున్న విధులను గమనించాలని, పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని సూచించారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగ్రత్తతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా అవగాహన చేసుకుని సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు



కొడకండ్ల (లోకల్ గైడ్)పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతున్న యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మార్కెట్ డైరెక్టర్లు నాయకులతో కలిసి సురేష్ నాయక్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల పునరావాస కేంద్రంలో వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తూ పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకై శ్రమిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నియోజకవర్గ యూత్ నాయకులు,మండల నాయకులు,ఏ ఎం సి డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు, మహిళా నాయకులు.సోషల్ మీడియా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనునిత్యం అభివృద్ధివైపే

## నిక్కచ్చాయిన పరిపాలనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పాలన



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 3 : అనునిత్యం పంచాయతీ అభివృద్ధి పనుల్లో బిజీగా ఉంటు ప్రజల మన్నలను పొందుతున్న కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ( టోనీ ). తను తలపెట్టిన ఏ పనినైనా పూర్తిగావించే వరకు నిద్రపట్టదు అంటూ పని మధ్యలో ఏమైనా ఆడంకులు వస్తే తనను నమ్మి కట్టబెట్టినా గౌరవ ప్రథమైన సింహాసనానికి ( సర్పంచ్ పదవికి ) ఎటువంటి మచ్చ వస్తుందో అన్న భయంతో అనునిత్యం పాలకవర్గం సభ్యులతో, పంచాయతీ సిబ్బంది తో వెన్నంటూ ఉంటు తను చేపట్టిన రహదారి సెంట్రల్ లైటింగ్స్ డివైడర్ పనులను పర్యవేక్షిస్తూ, వివిధ రకాల మండల ప్రజలు అనునిత్యం రద్దీగా ఉండే కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో ప్రతీ ఒక్కరినోటా టోనీ అన్న అంటూ పిలిపించుకొనే వ్యక్తి, చిరునవ్వు తో ఎదుటివారిని పాలకరించటమే కాకుండా అడిగిన మాటకు, ఇచ్చిన గౌరవన్నీ నిలబెట్టుకుంటూ అహర్నిశలు కష్టపడుతున్న ఏకైక వ్యక్తి గా గ్రామ పంచాయతీ ప్రజల మన్నలను అందుకుంటున్న వ్యక్తి కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ ( టోనీ బ్రో ). కారేపల్లి గ్రామాన్ని ఆదర్శం పంచాయతీ గా తీర్చి ద్దాటంలో ఎన్నీ అవరోదాలు, ఎన్నీ అడ్డంకులు ఎదురైనా నిక్కచ్చాయినా పరిపాలనను ప్రజలకు అందించటంలో వెనుకడుగు వేసే ప్రస్కతే లేదు అంటున్న సర్పంచ్ టోనీ. ఈ అభివృద్ధి పనులల్లో సర్పంచ్ వెంట కార్యదర్శి. నెహ్రు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నందిని అవార్డ్స్ పద్య సాంఘిక నాటికల తుది ఎంపిక జాబితా విడుదల



మిర్యాలగూడ ఫిబ్రవరి 3( లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం ద్వారా నిర్వహించేటటువంటి 2025-26 నందిని అవార్డ్స్ పద్య..సాంఘిక నాటిక పోటీలకు ఎంపిక కాబడిన జాబితాను నేడు విడుదల చేయడం జరిగింది. సందర్భంగా మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష..



మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రము, మిర్యాలగూడ.
జిల్లా నల్లగొండ, రాష్ట్రం తెలంగాణ

| వ్యవస్థాపక అధ్యక్షులు : | అధ్యక్షులు : | ప్రధాన కార్యదర్శి : | కోశాధికారి : |
|---|---|---|---|
| టి. రాంచందరరావు | పి. రామావతారం | పి. కృష్ణమూర్తి | పి. వెంకటలక్ష్మీనారాయణశర్మ |

"నందిని" అవార్డ్స్ : 2025-26
తుది పోటీలకు ఎంపికైన "పద్య నాటకాలు"

1. మోహినీ భస్మాసుర - అక్కినేని సాంస్కృతిక సమాజం, విజయనగరం
2. ఖడ్గ తిక్కన - డా॥ శ్రీరామన్ ఫౌండేషన్, శ్రీ సాయిబాబా నాట్యమండలి, విజయవాడ
3. శ్రీసూక్తం - శ్యామలాంబా ఫైనార్ట్స్ అసోసియేషన్, హైద్రాబాద్
4. సైరా సైరా నరసింహారెడ్డి - టి.జి.వి. కళాక్షేత్రం, కర్నూలు
5. కల్యాణ మండోదరి - నవజ్యోతి కళామండలి, జర్పుల
6. శివలీలు - శ్రీ వెంకటసాయి వెలుగు కళాకారుల సమాజం, ప్రొద్దుటూరు
7. త్యాగశీలి దధీచిమహర్షి - టి.బి.ఆర్. ఆర్ట్స్, హైద్రాబాద్
8. భక్త ప్రహ్లాద - నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్, హైద్రాబాద్.

ప్రాథమిక పరిశీలన న్యాయ నిర్ణేతలు

(పి. కృష్ణమూర్తి) (పి. వెంకటలక్ష్మీనారాయణశర్మ)

కార్యదర్శులు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోబడిన పద్య సాంఘిక నాటికల ఎంపికై న్యాయ నిర్నేతలుగా పులి కృష్ణమూర్తి శర్మ, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ వెళ్లి జనవరి 03.2026 తేదీ నుండి ఫిబ్రవరి 01.2026 వరకు జాతీయస్థాయిలో ప్రాథమిక పరిశీలన చేయడం జరిగింది. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తుది పోటీలకు ఎంపిక కాబడిన నాటికలు 8పద్య నాటకాలు, 12సాంఘిక నాటికలను ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ పోటీలను మార్చి 7 నుండి 15 వరకు మిర్యాలగూడ కళాభారతి ఆడిటోరియంలోనిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు జాతీయస్థాయిలో నిర్వహిస్తున్నందున ప్రేక్షక మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా అధ్యక్ష కార్యదర్శులు పత్రికాముఖంగా కోరారు.మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్షులు పరిమిరామావతారం కి తుది పోటీల జాబితాను న్యాయం నేతలు అందజేసినారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పరిమి రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి పుల్లభట్లా లక్ష్మీనారాయణ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పయ్యావుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలి

హనుమకొండ

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03(లోకల్ గైడ్ న్యూస్):పదో తరగతి విద్యార్థులు విద్యా ప్రగతిలో మరింత మెరుగ్గా ఉండేవిధంగా ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మల్లక్ పల్లి లోని ఉన్నత పాఠశాలలోని పదో తరగతిని కలెక్టర్ సందర్శించారు. డిజిటల్ విధానంలో కొనసాగుతున్న తరగతిలో పాఠ్యాంశాల బోధన గురించి కలెక్టర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలు, పరిశుభ్రతను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహించిన స్లిప్ టెస్ట్ ల గురించి ఆరా తీశారు. పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరిని కలెక్టర్ అడిగారు. రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడం, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, విద్యా ప్రమాణాలు తక్కువగా ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అక్కడే ఉన్న డీఈవో ఎల్ వి గిరిరాజ్ గౌడ్ ను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు చెందిన నాలుగు, ఐదు తరగతులను నిర్వహిస్తున్న తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. ఈ రోజు మెనూ ఏంటి, ఏం వండారు, ఎంతమంది విద్యార్థులకు వంట చేశారు అని మధ్యాహ్న భోజనం వండిన నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఇదే మండలంలోని నారాయణగిరి లో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదో తరగతి బాలికలు, బాలుర సెక్షన్లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలికల తరగతిలో నేచురల్ రిసోర్సెస్( సహజ వనరులు) అనే పాఠ్యాంశ బోధన సాగుతుండగా విద్యార్థినులను పాఠ్యాంశానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చేత పాఠ్యాంశాన్ని చదివించారు. విద్యార్థినులకు అప్పటికప్పుడే నేచురల్ రిసోర్సెస్ ఏంటి అనే ప్రశ్నకు జవాబులు రాయాలని చెప్పగా విద్యార్థినిలు సమాధానాలు రాశారు. విద్యార్థినులు రాసిన సమాధానాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పదో తరగతి బాలుర సెక్షన్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ డాక్టర్ బి. రాంధన్, ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలు, విద్యార్థుల ప్రగతి సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఉపాధ్యాయుల డైరీని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు ఏ విధంగా రివిజన్ చేయిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు బాగుండటంతో పాటు , పదో తరగతి బాలికలు విద్యా ప్రగతి పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులను చదువులో మరింత మెరుగుపరచాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాల పునశ్చరణ (రివిజన్) చేయించాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా డీఈవో గిరిరాజ్ గౌడ్, ఎంఈవో డాక్టర్ బి.రాంధన్ , తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో కమటం అనిల్ కుమార్, మల్లకపల్లి, నారాయణగిరి గ్రామాల సర్పంచులు గిన్నారపు లత, పుట్ట రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి... వెల్లడి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03(లోకల్ గైడ్ న్యూస్):కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు , ఎన్నికల వార్డు ఇంచార్జీలు , ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమావేశం. నర్సంపేట మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకుని సత్తా చాటాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పార్టీ అభ్యర్థులు , ఇంచార్జీలు , ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు అవిశ్రాంతంగా కృషి చేసి అత్యధిక సంఖ్యలో సీట్లు సాధించి, మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు.ప్రతీ 50 ఓట్లకు ఒక ఇంచార్జ్ ఉండాలని అభ్యర్థులకు సూచించారు. వార్డు ఓటర్ జాబితాలోని ప్రతీ ఒక్కరిని సంప్రదించాలని అన్నారు.టిక్కెట్లు ఆశించి టికెట్ రాని వారికి భవిష్యత్ లో అవకాశాలు కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## కంటైనర్ ఢీకొనడంతో విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు తీవ్ర గాయాలు.

ఒకరి పరిస్థితి విషమం.



మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్ తెలంగాణ ) మిర్యాలగూడ మండలంలో 04.02.2026 బుధవారం రోజు తెలంగాణ ముఖ్యమంత్రి గూడూరు గ్రామ శివారులోని ఆర్టీవో ఆఫీస్ పక్కనగల ఖాళీ స్థలంలో సభ ఏర్పాటు గురించి అట్టి సభకు బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా 03.02.2026 మంగళవారం ఉదయం 10:55 నిమిషాల సమయంలో మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఫిర్యాది పయ్యర్ల సురేష్ కుమార్, పిసి 2926 అదే పోలీస్ స్టేషన్ కు చెందిన ఎండి మజూరుద్దీన్, పిసి 3987 లు సురేష్ యొక్క యూనికాన్ బైక్ పై ఈదులగూడెం చౌరస్తా నుండి గూడూరు గ్రామం వరకు గల హైవేపై ట్రాఫిక్ పాయింట్స్ వద్ద బ్యారికెట్లను ఆర్టీవో ఆఫీస్ వద్ద పెడుతుండగా అదే సమయంలో మిర్యాలగూడ నుండి దామరచర్ల వైపుకు వెళుతున్న కంటైనర్ లారీ నెంబర్ టి ఎన్ 04 ఏ జెడ్ 3683 డ్రైవర్ కృష్ణ కుమార్ నివాసం తమిళనాడు అను అతను తన కంటైనర్ ను అతివేగంగా జాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి ట్రాఫిక్ పాయింట్ల వద్ద బ్యారికెట్లు పెడుతున్న ఫిర్యాది మోటార్ సైకిల్ కు వెనుక నుండి టక్కరి ఇవ్వగా ఫిర్యాది సురేష్,మజీరుద్దీన్ లు రోడ్డు మీద పడిపోయి ఫిర్యాది సురేష్ కు తల వెనుక భాగం ఎడమ కుడి మోకాళ్ళకు రెండు చేతులకు రక్త కాయలు కాగా బైకు వెనక కూర్చున్న మజురుద్దీన్ కు తలకు బలమైన రక్త గాయాలు అయినవి అదే సమయంలో అక్కడ విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించినారు, మజారుద్దీన్ కు సీరియస్ గా ఉన్నందున హైదరాబాదుకు తరలించనైనది అనే విషయమై సురేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జోనల్ అధికారులు, రోడ్డు అధికారులు సమావేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్)2వ సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో, ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ జోనల్ అధికారులతో, రూట్ అధికారులతో సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో పోలింగ్ ఏర్పాట్లు మరియు ఎన్నికల సిద్ధతపై విస్తృతంగా చర్చించారు. పోలింగ్ ప్రక్రియ, రూట్ నిర్వహణ, అలాగే ఎన్నికలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్ సోమయ్య అధికారులకు సమగ్రంగా వివరించారు.ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు మరియు మార్గదర్శకాలను సమావేశంలో అందించారు.

## ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మిర్యాలగూడ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 3 .(లోకల్ గైడ్)ఈ నెల 4 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు మంగళవారం పరిశీలించారు.హెలిప్యాడ్, ప్రధాన వేదిక, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా చేసే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాల స్థలం, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల కోసం చేసిన ఏర్పాట్లు, తాగునీరు,బ్యారికేడింగ్, తదితర అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి రాక సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా మిర్యాలగూడ రూరల్ పరిధిలోని గూడూరు వద్ద పెద్ద ఎత్తున బహిరంగ సభ, ఇతర ఏర్పాట్లను చేయడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి ఎస్ పి రాజశేఖర్ రాజు,జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.

## బెల్లంపల్లి పురపోరు బరిలో 173మంది అభ్యర్థులు.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా 251మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా అందులో నుండి 78మంది అభ్యర్థులు మంగళవారం తమ నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు.మిగిలిన173మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.బిజెపి 20,బిఎస్పి 6,కాంగ్రెస్ 34,ఎంఐఎం 2,బిఆర్ఎస్ 34,ఎఐఎఫ్బి1,సిపిఐ 6,జె ఎస్ పి1,ఇతరులు 3,స్వతంత్ర అభ్యర్థులు 66మంది ఎన్నికల బరిలో ఉన్నారని ఆయన తెలిపారు.

## 13 డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్)నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ విద్యుత్ నగర్ ,ఎన్టీఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి ప్రచారం విస్తృతంగా కొనసాగుతుంది గడప గడపకి ప్రచారంలో భాగంగా మంగళవారం కాలనీలలో ప్రతి ఒక్కరిని కలిసి ఓట్లు అభ్యర్థించారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకి వివరిస్తూ కాలనీ మొత్తం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేలా ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆశీస్సులతో 13వ డివిజన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలను చేపడతారని తెలిపారు ఈనెల 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 13 , 14 వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచారం కార్యక్రమంలో 13 వ డివిజన్ విధ్యుత్ నగర్ ఎన్టీఆర్ నగర్ కాలనీ నాయకులు కంచరకుంట్ల వెంకటరెడ్డి, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు గురజ వెంకన్న గౌడ్, జిల్లా అంజిరెడ్డి, శివారెడ్డి, మొయినుద్దీన,కార్తీక్, కత్తుల రాంబాబు, కత్తుల యాదయ్య,ఆలంపల్లి గోవర్ధనగిరి, గోగిరెడ్డి యాదగిరి రెడ్డి, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, నిమ్మన గోటి రమేష్, చెరుపల్లి మురళి, హరిధర్ ,రమేష్ గౌడ్, పాలాడి సంపత్, బి రెడ్డి నర్సిరెడ్డి, వేణు, కత్తుల సతీష్, సందీప్, ఊట్కూరు కృష్ణారెడ్డి, దేవి రెడ్డి, నాగిరెడ్డి, కొప్పుల ఎంక రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా చింతల వసంత...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ15వ వార్డు అభ్యర్థిగా చింతల వసంత కు కాంగ్రెస్ అధిష్టానం బీఫాం అప్పగించింది.వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థులు నలుగురు నామినేషన్ దాఖలు చేయగా ఆమెకు టికెట్ దక్కడంతో బస్తీలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి ఆనంద ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రాబోయే మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆమె తెలిపారు.తనపై నమ్మకంతో వార్డు నుండి కాంగ్రెస్ బీఫాం ఇచ్చినందుకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,మైనింగ్,కార్మిక శాఖల మంత్రి గడ్డం వివేక్,జిల్లా డీసీసీ అధ్యక్షులు పి రఘునాథరెడ్డి లు అందించిన సహకారం మరువలేనిదని,వారి సహకారంతో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఖచ్చితంగా గెలుపొంది వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు.తనకు పార్టీ టికెట్ రావడానికి కృషిచేసిన ప్రతి ఒక నాయకుడు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## తీర్థాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహాశివరాత్రి తీర్థాల జాతర నిర్వహణ

పారిశుద్ధ్య నిర్వహణను ప్రాధాన్యతగా తీసుకోవాలి

భక్తుల కోసం అవసరమైన మేర సహాయక కేంద్రాలు ఏర్పాటు

ఖమ్మం : లోకల్ గైడ్:ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన





చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధ మయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు. తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహా అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్థాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు.భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీగా ఉండే రూట్లలో అదనంగా బస్సులు నడపాలనీ అధికారులను ఆదేశించారు. దేవస్థానం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వైద్య శిబిరంలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందినీ సరిపోను ఓఆర్ఎస్, అత్యవసర మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్ కావాల్సిన పరికరాలు, సిబ్బందితో జాతరలో అందుబాటులో ఉంచాలన్నారు. పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, తీర్థాల ఆలయ ఏవో కె. వేణుగోపాల్, విద్యుత్ డి ఇ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు

ఖమ్మం :లోకల్ గైడ్:పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.వైరా మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను పరిశీలించారు.





మూడవ, నాలుగు తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పాఠశాల ఆవరణలోని కిచెన్ లో వండిన అన్నం, కూరలను కలెక్టర్ పరిశీలించారు. భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాల పిల్లలతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం మంచిగా ఉంటుందా, కోడిగుడ్డు మెనూ ప్రకారం పెడ్తుతున్నారా, కూరలు రుచిగా ఉంటున్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బోధన అందించాలని సూచించారు.ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేసినట్లు, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలని, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించాలని, ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. చిన్న పిల్లలకు అందించే కోడిగుడ్డు, పోషక ఆహారం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా తహసీల్దార్ సురేష బాబు, మండల విద్యా అధికారి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దయాకర్ రావు, రమేష్, శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగతనాల ముఠా అరెస్టు

-అడిషనల్ ఎస్పీ రమేష్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 3 .(లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా కేతేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను కేతేపల్లి పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.7 లక్షల విలువైన 8 మోటార్ సైకిళ్లు, 4 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. 30 డిసెంబర్ 2025 రాత్రి సమయంలో కడప జిల్లాకి చెందిన పల్లెం నరసయ్య తన యమహా ఆర్15 మోటార్ సైకిల్ (ఏపీ-40బిబి-0177) పై హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తూ కేతేపల్లి గ్రామంలోని సాయి కృష్ణ హోటల్ వద్ద రాత్రి సుమారు 11 గంటల సమయంలో నిద్ర రావడంతో హోటల్ ఆవరణలో బైక్ పార్క్ చేసి నిద్రించాడు. మరుసటి రోజు తెల్లవారు జాము సుమారు 5 గంటలకు లేచి చూడగా బైక్ కనిపించకపోవడంతో కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. దర్యాప్తులో భాగంగా, మంగళవారం తెల్లవారు జామున సుమారు 5.30 గంటల సమయంలో కొర్లపహాడ్ ఎక్స్ రోడ్ వద్ద విజయవాడ వైపు వెళ్లే వాహనాలను కేతేపల్లి ఎస్ఐ, సిబ్బంది తనిఖీ చేస్తుండగా రెండు మోటార్ సైకిళ్లపై నలుగురు వ్యక్తులు విజయవాడ వైపు వస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారన్నారు. నల్లగొండ పట్టణం రామగిరికి చెందిన పగిళ్ల శివ కుమార్(చండూరు), రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ భవానీకాలనీకి చెందిన అలుగల వంశీ కృష్ణ మరో ఇద్దరు బాల నేరస్తులు కూడా ఈ కేసులో భాగస్వాములుగా ఉన్నారని వీరిని విచారించగా నేరం చేసినట్లు అంగీకరించారని పేర్కొన్నారు.ఈ కేసును నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన శాలిగౌరారం సీఐ కొమిరెడ్డి కొండల్ రెడ్డి, సీసీఎస్ సీఐ జితేందర్ రెడ్డి, ఎస్ఐ విజయ్ కుమార్, కేతేపల్లి ఎస్ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధనగిరి, వాహీద్, పుష్పగిరి, సిబ్బందిని ఏఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# తారానగర్‌లో సీసీ రోడ్డు పనులు అతివేగంగా ప్రారంభం

-జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ వెంకటేష్‌పై కాలనీవాసుల హర్షం





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందనగర్ డివిజన్ లో గల తారానగర్ లో కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు అతివేగంగా కొనసాగుతున్నా యి. స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన ఈ రోడ్డు పనులను జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ వెంకటేష్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేస్తుండటంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలంగా రోడ్ల దుస్థితి కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా, ప్రస్తుతం జరుగుతున్న సీసీ రోడ్డు పనుల వల్ల ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిలిచే సమస్య పూర్తిగా తొలగిపోతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ వెంకటేష్‌ను, అధికారులను కాలనీవాసులు అభినందించారు. అలాగే అభివృద్ధి పనులకు నిరంతర సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డికి కాలనీవాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు పనులు పూర్తయితే కాలనీ రూపురేఖలు మారడమే కాకుండా, అభివృద్ధి మరింత వేగంగా సాగుతుందని, ఆస్తుల విలువలు కూడా పెరుగుతాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తారానగర్‌లో జరుగుతున్న ఈ అభివృద్ధి పనులు ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

## హైదరాబాద్. చింతల్ త్రివేణి పాఠశాలలో ఘనంగా 'విద్య టు విజ్ఞాన్' సైన్స్ ఎక్స్‌పో

# విద్యార్థుల మేధస్సుకు నిదర్శనం





కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 03( లోకల్ గైడ్ ప్రతినిధి)చింతల్ ప్రాంతంలోని త్రివేణి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'విద్య టు విజ్ఞాన్' సైన్స్ ఎక్స్‌పో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 300 వర్కింగ్ మోడల్స్‌తో విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభనుచాటారు .ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైదరాబాద్ జిల్లా మాజీ సైన్స్ అధికారి మరియు టి ఎస్ ఎఫ్ ఏ వైస్ ప్రెసిడెంట్ గాంధారి ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు గ్లోబల్ సైన్స్ పోకడలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు రానున్న క్వాంటం సైన్స్, పర్యావరణ హితమైన గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీలప్రాధాన్యతను ఆయన వివరించారు. పుస్తక జ్ఞానంతో పాటు పరిశోధనాత్మక చింతన కలిగి ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ శివ కీర్తన మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు 300కు పైగా వర్కింగ్ మోడల్స్‌ను ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించినట్లు తెలిపారు. చిరు ప్రాయం నుంచే పరిశోధనా దృక్పథాన్ని అలవాటు చేయడమే స్కూల్ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.భారతీయ సంస్కృతి - విజ్ఞాన మేళవింపు: ఈ ప్రదర్శనలో భారతీయ సంస్కృతికి మరియు ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి ఉన్న అనుసంధానాన్ని విద్యార్థులు తమ నమూనాల ద్వారా అద్భుతంగా వివరించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు, సీఆర్వో వెంకట్రావు, వైస్ ప్రిన్సిపల్ నళిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను వివరించిన తీరుపై సందర్శకులు ప్రశంసల జల్లు కురిపించారు.

# గత అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి.

- మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి.

- కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫామ్ అందజేత.



లోకల్ గైడ్/ తాండూర్: గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కౌన్సిలర్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం తాండూర్ పట్టణంలోని ఆయన నివాసంలో ఎన్నికల్లో పోటీ చేసే 36 వార్డులకు సంబంధించిన కౌన్సిలర్ అభ్యర్థులకు ఆయన చేతుల మీదుగా బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాండూరు అభివృద్ధికి నిజాయితీగా పనిచేసే నాయకులను పార్టీ గుర్తించి అవకాశం ఇచ్చిందని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో అభ్యర్థులు ముందుకు సాగాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలు: అభ్యర్థులకు 'బీ-ఫామ్'లు అందజేసిన షబ్బీర్ అలీ డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్,



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధికామారెడ్డి మున్సిపల్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కలిసి పార్టీ తరపున 'బీ-ఫామ్'లను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. "అభ్యర్థులందరూ విభేదాలను పక్కన పెట్టి, ఒకే తాటిపైకి వచ్చి సమిష్టి కృషితో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలి. ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ విజయం దిశగా అడుగులు వేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

### వార్డుల వారీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా

1, వ వార్డ్ గడ్డమీది రాని మహేష్ 2, వ వార్డ్ ధరావత్ మోతిలాల్ 3, వ వార్డ్ మసూద్ అలీ 4, వ వార్డ్ షేక్ జావిద్5, వ వార్డ్ తహసీన్ ఉన్నిసా ( లడ్డు) 6,వ వార్డ్ నీట్టు గంగాధర్ 7,వ వార్డ్ నర్సోల్ల శిరీష మహేష్ 8,వ వార్డ్ గంప ప్రసాద్ 9, వ వార్డ్ వనిత ఉర్దొండ రవి 10,వ వార్డ్ నీలం కళావతి రమేష్11,వ వార్డ్ బండారి లావణ్య రాజిరెడ్డి 12,వ వార్డ్ ధర్పల్లి రజిత మధు 13,వ వార్డ్ కొత్తపల్లి లలిత చిట్టి 14, వ వార్డ్ రామ్ శెట్టి ఆర్షిత భూపతి 15,వ వార్డ్ వనిత సూరోజ్ రామ్మోహన్ 16,వ వార్డ్ చాట దీక్షిత వంశీ 17,వ వార్డ్ ఆకుల కృష్ణ వివేక్ 18,వ వార్డ్ పుట్నాల శ్రీనివాస్ 19, గుడుగుల సవిత శ్రీనివాస్ 20,వ వార్డ్ కల్లెం సావిత్రి సత్యం 21,వ వార్డ్ తాటి లావణ్య ప్రసాద్22,వ వార్డ్ ఆఫీసు సుల్తానా సిద్ధిక్ 23,వ వార్డ్ సుల్తానా బేగం యూనిస్24,వ వార్డ్ మహమ్మద్ అబ్దుల్ వాజిద్ 25,వ వార్డ్ పద్మ రామ్ కుమార్ గౌడ్ 26, వ వార్డ్ పోదర్ల రాజు 27,వ వార్డ్ ముదాం ప్రముఖ నవీన్ 28,వ వార్డ్ మహమ్మద్ జమీరుద్దీన్ 29,వ వార్డ్ మహమ్మద్ అంజద్ 30,వ వార్డ్ సహిం ఫాతిమా మజీద్ 31,వ వార్డ్ పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ 32, వ వార్డ్ అఖిల గ్యార సాయిలు33,వ వార్డ్ ముప్పారప్పా ఆనంద్ 34, వ వార్డ్ మమత చంద్రశేఖర్35,వ వార్డ్ నెట్టు వినోద వెంకట్రావు36,వ వార్డ్ పంపరి శ్రీనివాస్ 37,వ వార్డ్ నీట్టు కృష్ణ మోహన్ రావు38,వ వార్డ్ రంగ మాధవి రమేష్ గౌడ్ 39,వ వార్డ్ జూలూరి సుధాకర్40,వవార్డ్ జమాల్పురి కైరిక సుభాషిని సుధాకర్ 41,వ వార్డ్ కాళ్ల రాజమణి గణేష్ 42,వ వార్డ్ కుబ్ర పాతిమా అతీక్ 43,వ వార్డ్ సోమన్న గారి రాజు 44,వ వార్డ్ పార్శి సరిత ధనుంజయ్ 45,వ వార్డ్ ఆకుల అభిమన్యు46,వ వార్డ్ కోయల్కర్ కన్నయ్య 47,వ వార్డ్ మెట్టు స్నేహ రాజ్ కిషోర్48,వ వార్డ్ ఫెరోస్ సుల్తానా అన్వర్ 49,వ వార్డ్ మహమ్మద్ ఇసాక్ షేరు ఈ కార్యక్రమంలో టిపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, టీ పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్లరాజు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు 'బీ-ఫామ్‌లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...వెల్లడి





జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03(లోకల్ గైడ్ న్యూస్):వర్ధన్నపేట మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీలక ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ-ఫామ్‌లను అందజేస్తూ అభ్యర్థులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,కేఆర్ నాగరాజు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో ప్రజల నుంచి లభిస్తున్న ప్రేమ, ఆదరణ చూస్తుంటే అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారన్న నమ్మకం కలుగుతోందన్నారు.అభ్యర్థులు వార్డు వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, అందరినీ కలుపుకొని గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ప్రజారంజక పాలన, అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓటర్ల ఆశీర్వాదాలు పొందాలని దిశానిర్దేశం చేశారు..అనంతరం 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన శివరాత్రి తిరుపతి, ఓర్సు వెంకన్న, అలకుంట రమేష్, ఎల్లయ్య, గౌరు బిక్షపతి, దాసరి రాములు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, సీనియర్ నాయకులు వరద రాజేశ్వర రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్,తో పాటు తదితరులు పాల్గొన్నారు...

# ఏళ్లు గడుస్తున్నా ఫీజు బకాయిలు చెల్లించరా....

**ఫీజుల బకాయిలు చెల్లించిన తర్వాతనే ఇతర పథకాలకు నిధులివ్వండి - తెలంగాణ విద్యార్థి ఐకాస చైర్మన్ వేముల రామకృష్ణ.**

**ఫీజు బకాయిలు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి.**

**పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలి.**



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్ ): ఏళ్లు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని తెలంగాణ విద్యార్థి ఐకాస చైర్మన్ వేముల రామకృష్ణ అన్నారు. సుమారు 12 లక్షల 75 వేల మంది విద్యార్థుల ఫీజు బకాయిలు గత మూడేళ్లు గా పెండింగ్ లో ఉండటంవల్ల కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారన్నారు. పరీక్షలు సమయంలో విద్యార్థులు ఫీజు బకాయిల కోసం తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ ప్రభావం పరీక్షలపై పడుతుందని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. అదేవిధంగా తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించడంతో పాటు విద్యాహక్కు చట్టం అమలు చేయాలని కోరారు.

# మార్కెట్‌లో హ్యాండ్‌బ్యాగ్ చోరీలు.. ముగ్గురు మహిళా దొంగల అరెస్టు

-కూకట్ పల్లి సిఐ కె.వి.సుబ్బారావు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహిళలను లక్ష్యంగా చేసుకుని కూరగాయల మార్కెట్లలో హ్యాండ్‌బ్యాగ్‌లు దొంగిలిస్తున్న ముగ్గురు మహిళా దొంగలను కూకట్ పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ కె.వి.సుబ్బరావు తెలిపారు. మూసాపేట ప్రగతినగర్‌కు చెందిన లోపెట్టి నాగమణి గత నెల 13న రాత్రి స్థానిక కూరగాయల మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె హ్యాండ్‌బ్యాగ్‌ను అపహరించారు. ఆ హ్యాండ్‌బ్యాగ్‌లో రూ.40 వేల నగదు ఉన్నట్లు బాధితురాలు జనవరి 17న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మంగళవారం ఉదయం వై జంక్షన్ వద్ద అనుమానాస్పదం గా తిరుగుతున్న ముగ్గురు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు ఫతేనగర్, సనత్‌నగర్ ప్రాంతాలకు చెందిన బండారి షాలిని (34), గంబూ మహేశ్వరి (43), ఉప్పు సరిత (38)గా గుర్తించారు. నిందితులు రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్లు, జాతరలు వంటి ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని మహిళల హ్యాండ్‌బ్యాగ్‌లను అపహరించేలా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైనట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. నిందితుల నుంచి రూ.1,500 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ కె.వి.సుబ్బరావు మాట్లాడుతూ..మార్కెట్లు, మాల్స్ వంటి రద్దీ ప్రదేశాలకు వెళ్లే మహిళలు తమ వెంట తీసుకెళ్లే బ్యాగులు, నగదు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో "అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవం" పై అవగాహనా

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రామలింగం సూచలను అనుసరించి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సమన్వయంతో వడ్డేపల్లి లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో "అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవం" పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి కారణంగా క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారిని స్క్రీనింగ్ చేసి లక్షణాలున్న వారిని వ్యాధి నిర్ధారణ కోసం రిఫరల్ సెంటర్ కి పంపించడం జరుగుతుందని, జిల్లాలో 692 క్యాన్సర్ కేసులను గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం కూడా క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలతో పాటు ప్రజలకు వివిధ రకాల క్యాన్సర్ల పై అవగాహన కూడా కలిగించడం జరుగుతుందన్నారు. త్వరలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, ఏం. కవిత పాల్గొని మాట్లాడుతూ మొగవారి లో కంటే ఆడవారి లోనే కాన్సర్ బాధితులు ఎక్కువఉన్నారని వారికీ ఆశ వర్కర్ల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వాళ్ళు తీసుకునే ఆహారం గురించి తెలియజేయాలి అన్నారు. ప్రతి మహిళా ప్రైమరీ హెల్త్ సెంటర్లో కానీ అందుబాటులో ఉన్న ఏ వైద్యశాలలో నైనా తప్పనిసరిగా 6 నెలలకు ఒక్కసారి కాన్సర్ పరీక్షలు చేయించు కోవాలి అని తెలిపారు. ప్రతి 14 నుండి 18 కలిగిన బాలికలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కాన్సర్ వాక్సిన్ ను ప్రతి ప్రభుత్వ వైద్య శాలలో అందుబాటులోకి తీసుకు వచ్చారు దానిని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, కె. రవి పాల్గొని మాట్లాడుతూ ప్రతి వ్యాధికి కారణం మనం తీసుకునే ఆహారం కారణం అవుతుంది కావున ప్రతి మనిషి జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలి మంచి ఆహారం తీసుకుంటేనే ఈ వ్యాదులనుంచి కాపాడుకోగలుగుతారు అని అన్నారు.అంకాజీ స్పెషలిస్ట్ అన్ని వైద్యశాలలో అందుబాటులో ఉన్నారు కాబట్టి వారియొగ్గి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ , ఏ కిరణ్ సింగ్, కే రవి , డాక్టర్ జి. శ్రీనివాస్ రావు, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ పి మాలిక, మెడికల్ ఆఫీసర్, డి.ఈ.ఏం.ఓ, వి. అశోక్ రెడ్డి , ఆశ వర్కర్లు, ఏ. యెన్. ఎం. ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జోనల్ అధికారులు, రోడ్డు అధికారులు సమావేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (లోకల్ గైడ్)2వ సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో, ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ జోనల్ అధికారులతో, రూట్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలింగ్ ఏర్పాట్లు మరియు ఎన్నికల సిద్ధతపై విస్తృతంగా చర్చించారు. పోలింగ్ ప్రక్రియ, రూట్ నిర్వహణ, అలాగే ఎన్నికలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్ సోమయ్య అధికారులకు సమగ్రంగా వివరించారు.ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు మరియు మార్గదర్శకాలను సమావేశంలో అందించారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా విడుదల.....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీకి చెందిన 34వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,డిసిసి అధ్యక్షులు పి రఘునాథరెడ్డి మంగళవారం విడుదల చేశారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు వివరాలు తెలిపారు.గత 3రోజులుగా పార్టీ అభ్యర్థులు తమకు బీఫాంలో ఎప్పుడు వస్తాయని ఎదురుచూసిన ఉత్కంఠకు మంగళవారంతో తెరపడింది.1వ వార్డు అభ్యర్థిగా మ్యాదరి లక్ష్మి (ఎస్సి మహిళ),2వ వార్డు గోమాస ప్రవీణ్ కుమార్ (ఎస్సీ జనరల్),3వ వార్డు పోరండ్ల సత్యవతి (జనరల్ మహిళ),4వ వార్డు పంగ శాంత (ఎస్సీ మహిళ),5వ వార్డు పారపల్లి పరమేష్ (జనరల్),7వ వార్డు దుబాసి వెంకటస్వామి (ఎస్సీ మహిళ)దావ స్వాతి (జనరల్),8వ వార్డు ఎండి నిజాముద్దీన్ (జనరల్),9వ వార్డు రొడ్డ శారద (ఎస్సి జనరల్),10వ వార్డు డీకొండ పద్మ (బిసి మహిళ),11వ వార్డు గాలి సుమలత (జనరల్ మహిళ),12వ వార్డు జర్పుల లక్ష్మి (ఎస్టీ జనరల్),13వ వార్డు బండి ఉమా (బీసీ జనరల్),14వ వార్డు ముక్కెర సోమశేఖర్ (ఎస్సీ జనరల్),15వ వార్డు చింతల వసంత (జనరల్ మహిళ),16వ వార్డు రేగుంట రమాదేవి (బీసీ జనరల్),17వ వార్డు రాగంశెట్టి సత్యనారాయణ (బీసీ జనరల్),18వ వార్డు తస్లీమా సుల్తానా (బీసీ మహిళ)19వ వార్డు కాంపెల్లి దయామని (జనరల్ మహిళ),20వ వార్డు మత్తమారి సరస్వతి (జనరల్),21వ వార్డు ఎలుక ఆకాష్ (జనరల్)22వ వార్డు ఆకుల లలిత (ఎస్సీ మహిళ)23వ వార్డు జంగం కల్పన (ఎస్సీ మహిళ),24వ వార్డు దామెర విజయ లలిత(ఎస్సి మహిళ),25వ వార్డు కంకటి ప్రణీత (జనరల్ మహిళ),27వ వార్డు బేతి శ్రావణ్ కుమార్(ఎస్సీ జనరల్),చిప్ప అర్చన (జనరల్),29వ వార్డు మేడి పున్నం చందు(జనరల్),30వ వార్డు గెల్లి విజయలక్ష్మి(బీసీ మహిళ),31వ వార్డు గెల్లి సంధ్య (జనరల్ మహిళ),32వ వార్డు నీలి హారిక(జనరల్ మహిళ),33వ వార్డు బండి రజిత(జనరల్ మహిళ),34వ వార్డు గాదం కవిత (జనరల్) లు మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల బరిలో ఉన్నట్లు వారు పేర్కొన్నారు.34 వార్డుల అభ్యర్థులను కూలంకుశంగా అన్ని విధాల రిపోర్టులు తీసుకున్న అనంతరమే ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు.అభ్యర్థులు ఎంపిక విషయంలో అధిష్టాన నిర్ణయమే ప్రధాన తుది నిర్ణయం అని ఎలాంటి ఆస్కారాలకు అవకాశాలకు తావులేదని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో తమ 34వార్డుల నుండి బరిలో ఉన్న పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.కొంతమంది చేస్తున్న తప్పుడు ఆరోపణలు అవాస్తవాలని వారు తెలిపారు.మున్సిపల్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని తమ పార్టీ అభ్యర్థులందరినీ గెలిపించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ ను కలిసిన: ఆలం వెంకట నరసా నాయుడు



నార్పల: క్రూరమృగం దాడిలో నార్పల మండలం బొందలవాడ గ్రామము లో సోమవారం ఒక్కరోజే ముగ్గురు రైతులు గాయపడ్డారని, ఇప్పటివరకు దాని ఆచూకీ తెలియకపోవడంతో బొందలవాడ గ్రామ రైతులే కాకుండా పరిసర గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారని వీలైనంత త్వరగా ఆ మృగాన్ని కనిపెట్టి బంధించి,రైతులను ప్రజలను కాపాడాలని బొందలవాడ పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులుతో కలిసి డిఎఫ్ఓ శివరామ్ ని ఆలం వెంకట నరసా నాయుడు వారి కార్యాలయం లో వినతిపత్రము ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఎఫ్ఓ అటవీ శాఖ నుండి తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రస్తుతము తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారని ప్రజలు ధైర్యంగా,అప్రమంతంగా ఉండాలని తెలియజేసారు.ప్రజలను అప్రమత్రత చెయ్యడం లో బొందలవాడ గ్రామ పంచాయతీ వారి చొరవను డిఎఫ్ఓ అభినందించారు.

# స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ



నార్పల: నార్పల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గాంధీ సర్కిల్ వరకు స్పర్శ కుష్టు వ్యాధి ర్యాలీ కార్యక్రమం డాక్టర్ రవీంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుష్టు వ్యాధిని సులభంగా గుర్తించవచ్చు మరియు దీని చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు కుష్టి వ్యాధి కేసులను ప్రారంభ దశలోనే కనుగొనుటకు పూర్తి కృషి చేస్తున్నామని ఈ లక్ష్యాన్ని సాధించడానికి అన్ని వనరులను వినియోగించుకుంటూ ఇదే సమయంలో కుష్టి వ్యాధి సోకిన వారి పట్ల మేము ఎలాంటి వివక్షత ప్రదర్శించము ఇతరులు కూడా అలాంటి వివక్షత ప్రదర్శించటాన్ని అంగీకరించము మేము విడిగాను సమిష్టిగాను కృషిచేసి పూజ్యబాపూజీ ఆశించినట్లుగా సమాజంలో కుష్టు వ్యాధిగ్రస్తులు పట్ల ఉన్న వివక్షను చిన్న చూపును తొలగించి వారిని ప్రధాన జనజీవన స్రవంతిలో తీసుకోవడానికి అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా గాంధీ సర్కిల్ నందు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ జైనవి. సూపర్వైజర్ అక్కులప్ప. సి.కే రాముడు .ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి సహాయం అందించిన ఎస్.ఐ.గౌస్ మరియు

సీనియర్ విలేఖరి రామ్మోహన్ నాయుడు, డి.బాబావ



గార్లదిన్నె: అనంతపురం జిల్లా,గార్లదిన్నె మండలం ,కమలాపురం గ్రామం కు చెందినటువంటి నిత్యం సామాజిక సేవలు చేసేటువంటి డి.బాబావలి దృష్టికి అనంతపురం జిల్లాకు చెందినటువంటి ఒక నిరుపేద విద్యార్థి ఇండియన్ ఆర్మీ రాత పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి,గుంటూరులో ఈనెల ఫిబ్రవరి18 వ తారీకు జరగబోయే దేహదారుఢ్యం పరీక్షకు హాజరు కాబోతున్నటువంటి విద్యార్థి పౌష్టిక ఆహారం కొనటానికి ఇబ్బంది పడతున్నాడనే విషయం తెలుసుకొని,3 ఫిబ్రవరి 2026, మంగళవారం ఉదయం 11 గంటలకు ఒక కార్యక్రమం నిర్వహించి ఆ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గార్లదిన్నె ఎస్,ఐ,గౌస్ ని ఆహ్వానించి ఆయన చేతుల మీదపౌష్టికాహారం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్సైగౌస్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి వారి లక్ష్యాలను సాధించడం కోసంనిత్యం శ్రమించాలని చెప్పారు,కానీ కొంతమంది విద్యార్థులు చిన్న వయసులోనే మద్యం సేవించడం,డ్రగ్స్ కు అలవాటు పడ్డం,బెట్టింగ్ ఆడటం, బైక్ రేస్లు,ఏమీ తెలియని వయసులో ప్రేమ అని వారి విలువైన సమయాన్ని మరియు జీవితాలను వృధాచేసుకుంటున్నారు అని అన్నారు.

# 11 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అమృత వర్మ ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి 3 ఆర్టిఐ దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 11 వార్డ్ కౌన్సిలర్గా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అమృత వర్మ, మంగళవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో శ్రీనివాసులు, అర్జున్ చారి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ వార్డులో జోరుగా కాంగ్రెస్అభ్యర్థి గెలుపుకై ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి 3 : దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మూడవ వార్డ్ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ధమయంతి కొండ గోవర్ధన్ రెడ్డి,గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు మైనార్టీ సోదరులు మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజలు ఒకసారి తమకు అవకాశం ఇవ్వాలని వార్డును అభివృద్ధి చేసి తీరుతామని వారు తెలిపారు. అలాగే మరికొందరు కాంగ్రెస్ అభ్యర్థులు కూడా చేస్తున్నారు. ఈ ప్రచారంలో మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4వ వార్డు బి ఆర్ఎస్ అభ్యర్థి చెరువు మీది నరసింహా జోరు ప్రచారం..



దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్గా బి ఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న చెరువు మీది నరసింహ మంగళవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ చేసిన మంత్రి అడ్లూరి..



జగిత్యాల జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి నగదు బహుతులు సాధించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతిభవంతులపై విద్యార్థులను అందించే నగదు బహుమతి




పోస్టర్ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారుశ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వ పాఠశాలల్లో చదుతున్న 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సాహించడానికి రూ. 2.2 కోట్ల నగదు బహుమతి అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నగదు బహుమతి సాధించే విధంగా ర్యాంకులు సాధించాలని మంత్రి విద్యార్థులకు పిలుపునిచ్చారు రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఫస్ట్ పొందిన విద్యార్థికి రూ. 5 లక్షలు, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్కు రూ. 2 లక్షలు, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లోని ప్రతి నియోజకవర్గ టాపర్కు రూ. లక్ష, రాష్ట్రంలోని 612 మండలాలో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులకు రూ. 10వేలచొప్పులన నగదు బహుమతి అందజేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు మంత్రి వివరించారు.

# 14వ వార్డులో గడప గడపకు ప్రచారం



జగిత్యాల జిల్లా ప్రతినిధిధర్మపురి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 14వ వార్డులో వేముల నాగలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మాజీ కౌన్సిలర్గా చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని, మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ఆశీస్సులతో వార్డును స్వచ్ఛతకు ఆదర్శంగా నిలుపుతామని ఆమె తెలిపారు. అభివృద్ధి మాటల్లోనే కాదు చేతల్లో చూపిస్తామని, ప్రజా ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి మున్సిపాలిటీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కుంటుపడిందని ఆమె ఆరోపించారు. ప్రజల ప్రేమే తమ ప్రేరణగా, ఆదరణే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆమె తెలిపారు.

# అక్రమంగా పశువుల రవాణా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 03.పినపాక నియోజకవర్గ అక్రమంగా పశువులు రవాణా చేస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు. మంగళ వారం తెల్లవారుజామున మణుగూరు నుంచి వి ఎం బంజరుకు టీ ఎస్ 25 టీ 2968 నెంబర్ గల టాటా ట్రాలీ నందు కట్టేసి తీసుకు వెళుతున్న ఏడు పశువులను రక్షించడం జరిగింది. వీటిని వెంటనే పాల్వంచలోని గోశాలకు తరలించడం జరిగింది. దీనికి సంబంధించి మణుగూరుకు చెందిన మహమ్మద్ హైమద్, ఎండి యాకూబ్ పాషా మరియు కల్లూరు కు చెందిన షేక్ అజ్మత్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా పశువుల అక్రమ రవాణా చేసినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ఎవరికైనా పశువుల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే అశ్వాపురం నంబరు 8712682093 కి ఫోన్ చేయవచ్చని పోలీస్ వారు తెలిపారు..

# మారుమూల గ్రామం నుండి మూడు సార్లు జాతీయ స్థాయి రెజ్లింగ్ లో నవీన్



భద్రాద్రి జిల్లా ఫిబ్రవరి 03.పినపాక నియోజకవర్గ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని అశ్వాపురం మండలంలో మారుముల గిరిజన గ్రామం రహదారి సదుపాయం మరియు కనీస సౌకర్యాలు కూడా సరిగా లేని మామిళ్ళావాయి చిన్న గ్రామం నుండి జాతీయ స్థాయి క్రీడాకారునిగా గుర్తింపు. ప్రస్తుతం జనవరి 28న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ట్రైబల్ సెలక్షన్ రేజ్లింగ్ లో కేటగిరి 125 ఫ్రిస్టైల్ క్రీడాకారునిగా పాల్గొని ప్రత్యార్థిని ఓడించి విజేతగా నిలిచి జాతీయ స్థాయి రెజిలింగ్ క్రీడాలకు తెలంగాణ నుండి నవీన్ ఎంపిక చెయ్యడం జరిగినది.విషయం తెలుసుకొని స్థానిక ఆదివాసి జేఏసీ కమిటీ నవీన్ స్వగ్రామం లో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు వివరాల్లోకి వెలితే నవీన్ కు చిన్న వయస్సు నుండి క్రీడలపట్ల ఆశక్తి ఎక్కువ ఉండి స్కూల్ స్థాయిలో కబడ్డీ ఆడేవాడు క్రమంగా తన శారీర దృఢత్వాన్ని గుర్తించిన ఏ.హెచ్. ఎస్ ఉప్పుసాక ఉపాధ్యాయురాలు పి.డి నాగప్రత్యూష రెజిలింగ్ క్రీడలకు ప్రోత్సాహం చెయ్యగా రాష్ట్ర స్థాయిలో మొదటిసారి పాల్గొన్నారు పట్టువదలకుండా తన చదువును కొనసాగిస్తూ ఇంటర్మీడియట్ చదువుకుంటూ తెలంగాణ రాష్ట్ర స్థాయి రేజ్లింగ్ ఓపెన్ కేటగిరి లో రెండుసార్లు పాల్గొన్నారు తరువాత డిగ్రీ చదువును ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం లో చేస్తూ ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య ప్రోత్సాహంతో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ లో హరియానా విజేతగా నిలిచి మొదటిసారి జాతీయ స్థాయిలో ఎంపిక రెండవ సారి శివాజి యూనివార్సిటీ మహారాష్ట్ర క్రీడాల్లో విజేతగా నిలువడం విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు కల్లూరి నరసింహారావు, ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, తుడుందెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను, సర్పంచ్ మడకం ములమ్మ, పంచాయతీ సెక్రటరీ కోడి నరేంద్ర, జేఏసీ నాయకులు చింత వెంకటేశ్వర్లు, కొండ్రు రాజు, తాటి నాగరాజు, సోయం నాగేశ్వరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఉపాధి రంగాల్లో మహిళలు రాణించాలి...

కలెక్టర్ జితేష్ వి. పాటిల్...



అశ్వరావుపేట ఆర్సి / ఫిబ్రవరి 03:గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పశుసంవర్ధక శాఖ ఏడీ అమయ్ కుమార్తో కలిసి మండలంలోని నాగుపల్లి, లింగాలపల్లి గ్రామాల్లో పర్యటించారు. నాగుపల్లిలో మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నడుస్తున్న కౌజుపిట్టల పెంపకం యూనిట్ను కలెక్టరుసందర్శించారు. కౌజు పిట్టల ఫామ్ నిర్వాహకులు ప్రసాద్, కృష్ణవేణి దంపతులు గుడ్లను పొదిగించే (హాచింగ్)విధానాన్ని, పిల్లల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ కు వివరించారు.ఇప్పటికే జిల్లాలోని వివిధ మండలాలకు ఇక్కడి నుంచే పిల్లలను సరఫరా చేస్తున్నట్లు తెలుసుకున్న ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉత్పత్తిని మరింత పెంచేందుకుఅవసరమైన యంత్రాలు, మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీఎంను ఆదేశించారు. వీటిని నాబార్డుకు పంపి తగిన ఆర్థిక తోడ్పాటు అందేలా చూడాలని సూచించారు.అనంతరం లింగాలపల్లిలో గిరిజన యువరైతు చాపా బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొరమీను చేపల యూనిట్ను ఆయన పరిశీలించారు. రసాయన మందులు వాడకుండా కేవలం జీవామృతాల (ఘన, ద్రవ) ద్వారానే ఆయిల్పామ్ తోటలో ఉత్తమ దిగుబడి సాధిస్తున్న తీరును కలెక్టర్ కొనియాడారు. సదరు రైతు ఆసక్తిని గమనించి, సెర్ఫ్ ద్వారా సమీకృత ప్రకృతి వ్యవసాయం చేయించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, స్థానిక సర్పంచ్, గ్రామ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మృతికి మంత్రి శ్రీధర్ బాబు సంతాపం



మంథని, మంథని మాజీ ఎమ్మెల్యే(1994-1999) చంద్రుపట్ల రాంరెడ్డి మరణం విచారకరమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సంతాపం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచిగా, ఎంపీపీగా, శాసనసభ్యునిగా ఆయన మంథని నియోజకవర్గానికి ఎనలేని సేవ చేశారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# గోధుమ రోటీలు కాదు.. వీటిని తింటే ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి..!



చాలా మంది భారతీయులకు రోటీ అనేది రోజు వారి ఆహారమే అని చెప్పవచ్చు. దాని వల్ల కలిగే మేలు , పోషకాల గురించి ఆలోచించకుండా గోధుమ రోటీలని రోజూ తింటూనే ఉంటారు. గోధుమ రోటీలని ఎక్కువగా తీసుకున్నప్పటికీ ఇవి అందరికీ ఎల్లప్పుడూ మేలు చేస్తాయని చెప్పలేం. చాలా మంది భారతీయులకు రోటీ అనేది రోజు వారి ఆహారమే అని చెప్పవచ్చు. దాని వల్ల కలిగే మేలు , పోషకాల గురించి ఆలోచించకుండా గోధుమ రోటీలని రోజూ తింటూనే ఉంటారు. గోధుమ రోటీలని ఎక్కువగా తీసుకున్నప్పటికీ ఇవి అందరికీ ఎల్లప్పుడూ మేలు చేస్తాయని చెప్పలేం. గోధుమ రోటీలని ఎక్కువగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, జీర్ణ సమస్యలు, పోషకాహార లోపం వంటి ఇబ్బందులు కూడా కలుగుతాయి. కనుక గోధుమ రోటీలకి బదులుగా తృణ ధాన్యాలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలతో చేసిన రోటీలను తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ రోటీలు ఒక్కొక్కటి ఒక్కో రుచిని, ఆరోగ్యప్రయోజనాలను అందిస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ రోటీలకు బదులుగా మనం తీసుకోదగిన ఇతర రోటీలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## సజ్జరోటీ, జొన్న రోటీ, రాగి రోటీ, మక్కీ రోటీ..

మనం గోధుమలకు బదులుగా సజ్జలతో చేసిన రోటీలను కూడా తీసుకోవచ్చు. సజ్జల్లో ఐరన్, మెగ్నీషియం, ఫ్లేవనాయిడ్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైటో న్యూట్రియెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. సజ్జ రోటీలను తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరం బలంగా తయారవుతుంది. గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు ఉన్న వారికి సజ్జ రోటీలు ప్రయోజనకరంగా ఉంటాయి. అలాగే జొన్నల్లో కూడా ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, బి విటమిన్లు వంటి పోషకాలు ఎక్కువగా క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి గ్లూటెన్ రహితమైనవి కనుక గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్నవారికి ఇవి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. జొన్న రొట్టెలను తీసుకోవడం వల్ల బరువు తగ్గవచ్చు. గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ మెరుగుపడుతుంది.ఎముకల ఆరోగ్యానికి రాగులు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో అధికంగా ఉండే క్యాల్షియం ఎముకలను దృఢంగా చేయడంలో సహాయపడుతుంది. రాగుల్లో ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. అతిగా తినడం తగ్గిస్తుంది. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది. రాగి రోటీలను తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరగడంతో పాటు శరీరం దృఢంగా తయారవుతుంది. అదే విధంగా గోధుమరోటీలకు బదులుగా మనం మొక్కజొన్నతో కూడా రోటీలను తయారు చేసి తీసుకోవచ్చు. వీటిలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల త్వరగా శక్తి లభిస్తుంది. అయితే వీటిని మితంగా తీసుకోవాలి. ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

## బియ్యం రోటీ, బేసన్ రోటీ, ఓట్స్ రోటీ..

ఇక సున్నితమైన జీర్ణక్రియ ఉన్నవారు బియ్యం రోటీలను తీసుకోవచ్చు. ఇవి సులభంగా జీర్ణమవుతాయి. పొట్టకు తేలికగా ఉంటాయి. బేసన్ రోటీలో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కండరాల ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలిగి చిరుతిండి తినాలనే కోరిక తగ్గుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఓట్స్ మనకు ఎంతో సహాయపడతాయి. ఓట్స్ తో రోటీలను తయారు చేసి తీసుకోవడం వల్ల శరీర బరువు అదుపులో ఉంటుంది. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా మనం గోధుమ రోటీలకు బదులుగా ఇతర ధాన్యాలతో చేసిన రోటీలను కూడా తీసుకోవచ్చని వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

బుధవారం - 04 - ఫిబ్రవరి - 2026

# బిజెపి అభ్యర్థుల జాబితా విడుదల.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల తుది జాబితా బిజెపి మంగళవారం విడుదల చేసింది. 2వ వార్డు పట్టి వెంకటకృష్ణ,4వ వార్డు ఎనగందుల మౌనిక,5వ వార్డు సముద్రాల సుధాకర్,6వ వార్డు ఉప్పు లక్ష్మి,8వ వార్డు గోలి శ్రీనివాస్,9వ వార్డు బాగ్ మోహన్,10వ వార్డు సుక్క సరిత,11వ వార్డు గుర్రం శ్రావణి,12వ వార్డు భూఖ్య రాజు,14వ వార్డు కళ్ళపెల్లి నవీన్,16వ వార్డు కోయల్కర్ గోవర్ధన్,18వ వార్డు రచ్చ స్వప్న,20వ వార్డు దార రాజేష్,23వ వార్డు నిట్ట అరుణాసుందరి,26వ వార్డు ఇప్ప స్వామి,27వ వార్డు గంగారపు రమేష్,28వ వార్డు గాండ్ల మహేష్,29వ వార్డు కోడి రమేష్,30వ వార్డు ఎర్రోజు స్రవంతి,34వ వార్డు కొక్కుల రామ్మూర్తి లు మున్సిపల్ ఎన్నికల్లో బరిలో ఉన్నట్లు బిజెపి నాయకులు తెలిపారు.ఆయా వార్డులలో బరిలో ఉన్న తమ పార్టీ అభ్యర్థులు పూర్తి మెజారిటీతో గెలుపొందుతారని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## పట్టపగలు చైన్ స్నాచింగ్ వృద్ధ మహిళలే లక్ష్యం

రెండు వరుస ఘటనలు చందానగర్‌లో కలకలం

సాంకేతిక ఆధారాలతో నిందితుడి అరెస్టు



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి:వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని పట్టపగలు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని చందానగర్ పోలీసులు, సైబరాబాద్ ప్రత్యేక దర్యాప్తు బృందం, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ బృందాల సహకారంతో అరెస్ట్ చేసినట్లు శేరిలింగంపల్లి సహాయ పోలీసు కమిషనర్ సిహెచ్ వై. శ్రీనివాస్ కుమార్ తెలిపారు. చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. చందానగర్ పరిధిలో రెండు చైన్ స్నాచింగ్ ఘటనలకు సంబంధించి రెండు వేర్వేరు ఫిర్యాదులు అందడంతో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీ పరిధిలోని రామాలయం టెంపుల్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న 72 ఏళ్ల వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకుని నిందితుడు పరారయ్యాడని, అదే సమయంలో సమీపంలోనే మరో 73 ఏళ్ల వృద్ధ మహిళను అడ్డగించి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పారిపోయినట్లు వెల్లడించారు. ఘటనపై సాంకేతిక ఆధారాల సాయంతో విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని రంగారెడ్డి జిల్లా లింగంపల్లి గోపినగర్‌కు చెందిన డి. రాజేష్ (32)గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారని, అతడి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్. శ్రీనివాస్ ఐపీఎస్, ప్రత్యేక దర్యాప్తు బృందం డీసీపీ శోభన్ కుమార్, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి పర్యవేక్షణలో, శేరిలింగంపల్లి జోన్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి నేతృత్వంలో ఈ కేసును ఛేదించినట్లు చెప్పారు. అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించినట్లు ఏసీపీ తెలిపారు.

## సూపరిండెంట్ గా శ్రవణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



తుర్కపల్లి, ఫిబ్రవరి 3( లోకల్ గైడ్)తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ గా ఎం శ్రవణ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలో గతంలో విధులు నిర్వహించిన సూపరిండెంట్ జే వినోద్ రెడ్డి ఇటీవల మరణించడంతో ఆస్థానం కాళీ కావడంతో భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రవణ్ కుమార్ సూపరిండెంట్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి,,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## అక్షరం దినపత్రిక కేలండర్ ను ఆవిష్కరించిన... వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్



ఖమ్మం జిల్లా వైరా:లోకల్ గైడ్:అక్షరం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు. అక్షరం దినపత్రిక ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దేవబత్తిని సీతారాములు ఆధ్వర్యంలో ఈ క్యాలెండర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన క్యాలెండర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ల కు పైగా పత్రిక రంగంలో విస్తృత సేవలు అందిస్తున్న పత్రిక యాజమాన్యానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా పత్రిక దినదిన అభివృద్ధి చెంది ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సీతారాములు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ను జ్ఞాపకం అందించి శాలువా తో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీ తెలుగు రిపోర్టర్ వెన్నుపూస వీరారెడ్డి, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు ఆలీ, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న తీన్మార్ మల్లన్న



తుర్కపల్లి ,ఫిబ్రవరి 2( లోకల్ గైడ్)తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, గ్రామ అభివృద్ధి మరింత వేగంగా జరగాలని ఆకాంక్షించారు. ప్రజలతో నేరుగా మమేకమై మాట్లాడటం తనకు ఎప్పుడు ఆనందాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీతరాజు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మిరి శెట్టి నరసింహులు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఇంటర్నెట్ పరీక్ష సమయంలో ఇతరులు ఎలాంటి ఒత్తులు ఎదుర్కోకుండా

### ఎనిమిదవ తరగతి నుండే ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలి.

బీసీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ. శ్రీధర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్) పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి ఎదుర్కోకుండా 8వ తరగతి నుంచే ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ .శ్రీధర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోబీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్స్, గురుకుల విద్యాసంస్థల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం ఇంగ్లీష్ భాషపై సరైన అవగాహన లేకపోవడమేనని అన్నారు. విద్యార్థుల్లో చిన్న తరగతుల నుంచే రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ స్కిల్స్‌ను పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. 8 వ తరగతి నుంచే ఇంగ్లీష్‌పై పట్టు సాధిస్తే టెన్త్, ఇంటర్ దశలో పరీక్షల భయం తగ్గి మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే గురుకుల విద్యా విధానం మెరుగైనదని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన వాతావరణం, నాణ్యమైన బోధన, వ్యక్తిగత శ్రద్ధ లభిస్తోందని అన్నారు. గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల అకడమిక్ ప్రగతితో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతోందని, ఈ విధానాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.మాహాత్మ జ్యోతిరావు పూలే సెక్రెటరీ బడుగు సైదులు మాట్లాడుతూ ఆరో తరగతి నుంచి విద్యార్థులకు ఇంగ్లీషు మ్యాథ్స్ పై పట్టు వచ్చేలా శిక్షణ ఇవ్వాలని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని భవిష్యత్తులో కాంపిటీటివ్ ఎగ్జామ్ కు ప్రిపేర్ అయ్యేలా విద్యార్థులును. తీర్చిదిద్దాలని తెలిపారు హాస్టల్లో విద్యార్థులకు భోజనాలు కల్తీ జరగకుండాహాస్టల్ సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని తల్లిదండ్రుల మీటింగ్ తప్పక పెట్టాలని సొంత బిల్డింగ్ ఉన్న హాస్టల్లో మౌలిక సదుపాయాలు కావలసిన రిపేరు చేయించండి. వాటికి బిల్లులు మంజూరు చేస్తామని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఏ. సంజీవ, ఉమ్మడి జిల్లాల ఆర్సి అధికారి స్వప్న ,సంబంధిత శాఖాధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన బ్రోచర్ని ఆవిష్కరించిన తహసిల్దార్




నేలకొండపల్లి :లోకల్ గైడ్:నేలకొండపల్లి భక్తరామదాసు ప్రెస్ క్లబ్ నూతన బ్రౌచర్ ఆవిష్కరించిన నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో భక్త రామదాసు ప్రెస్ అధ్యక్షులు, ఎల్లుట్ల సైదులు.. కార్యదర్శి దుడ్డెల సంజయ్.. ఉపాధ్యక్షులు పంబ సూర్య.. సహాయ కార్యదర్శి సిహెచ్ ముక్కంటి... కోశాధికారిగా టి వీరభద్రం...సభ్యులు కుక్కల ఆదాం, యం రవి... యడవల్లి సైదులు.. అవిటి మధు, షేక్ సయ్యద్ ఖాసిం, యలమంచిరావు, పంబ రవి, తీగ శ్రీనివాసరావు, పంబ శ్రీనివాసరావు, గంజి బ్రహ్మం, వాసం రాజేంద్రప్రసాద్, విజయ దళపతి, పాల్గొన్నారు

## పట్టాభిరాముని బ్రహ్మోత్సవాల్లో 'గరికిపాటి' ప్రవచనం.భారీ ఏర్పాట్లు చేస్తున్న అధికారులు,ఆలయం కమిటీ సభ్యులు, టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్న శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు.ఏర్పాట్లను పర్యవేక్షస్తున్న ఆలయ చైర్మన్ దేవినేని అవినాష్..కరణం చిక్కప్ప ప్రభుత్వం పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు డీ ఎస్పీ రవిబాబు, కమిషనర్ వంశీ భార్గవ్, టీడీపీ నాయకులు గోపి, వైపి రమేష్, తలారి సోముశేఖర్కళ్యాణదుర్గం: పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 07.02.2026 శనివారం సాయంత్రం 6:00 గంటలకు ప్రముఖ ఆధ్యాత్మిక లిప్రవచనకర్త, పద్మశ్రీ బ్రహ్మశ్రీ గరికిపాటి నరసింహారావు చే ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక కరణం చిక్కప్ప గ్రౌండ్ వేదికగా జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారులు, ప్రముఖులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు.గ్రౌండ్‌ను పరిశీలించిన ఉన్నతాధికారులుఈనెల7న బుధవారం సాయంత్రం కార్యక్రమ వేదికైన కరణం చిక్కప్ప గ్రౌండ్‌ను డీఎస్పీ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణభార్గవ్,టీడీపీ నాయకులు గోపి, వైపి రమేష్, తలారి సోముశేఖర్ తదితర ప్రముఖులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో

22వ వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం మున్సిపల్ చైర్‌పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్

కళ్యాణదుర్గం: పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు మున్సిపల్ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు,మున్సిపల్ చైర్‌పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్,జిల్లా పార్లమెంట్ కార్యదర్శి కొలిమి షామీర్ ఆధ్వర్యంలోమున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ తో కలిసి మంగళవారం ఉదయం పట్టణంలోని 22వ వార్డులో విస్తృతంగా పర్యటించారు.ప్రజల ముంగిట మున్సిపల్ యంత్రాంగంవార్డులోని ప్రతి వీధిని సందర్శించిన చైర్‌పర్సన్,స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా, మరియు వీధి దీపాల వంటి మౌలిక వసతులపై ప్రజలు తమ విన్నపాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూశాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు లక్ష్యం కళ్యాణదుర్గం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే అన్నారు. 22వ వార్డులో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తాం అన్నారు. అన్నా క్యాంటీన్ ని సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ బి సి సెల్ అధ్యక్షుడు ఇటుకల రామాంజినేయులు, 22వార్డు అధ్యక్షులు చంద్రశేఖర్ మాజీ 22వార్డు సి ఓ అధ్యక్షుడు& మాజీ కో ఆప్షన్ అన్వర్ భాష,తలారి జయ ప్రకాష్,22 వార్డ్ సెక్రటరీ రామకృష్ణ 66బూత్ కన్వీనర్ రమేష్, మాజీ కో ఆప్షన్ మునీర్ ఖాన్ యూనిట్ ఇంచార్జ్ & స్టోర్ డీలర్ జీలన్ బాషా,22వార్డు సెక్రటరీ భార్గవ్,66బూత్ కో కన్వీనర్ చంద్రశేఖర్, ప్రసాద్,నరసింహారాజు,మరియు సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది

## శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపే పరమావధిగా.

సొంత ఊరి బడికి 'యువ' బాసట

:మాకొడికి గ్రామం ఉన్నత పాఠశాల కోసం గ్రామ యువకుడు వడ్డే శ్రీనివాసులు తన వంతుగా రూ. 20 వేలు విరాళంశెట్టూరు: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకోవాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఇచ్చిన పిలుపు యువతలో స్ఫూర్తిని నింపింది.ఈ పిలుపుకు స్పందించి, మాకొడికి గ్రామానికి చెందిన యువకుడు శ్రీనివాసులు తన సొంత ఊరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్.పి.హిఘ్ స్కూల్) అభివృద్ధి కోసం తన వంతు సాయంగా రూ. 20,000/- (ఇరవై వేల రూపాయలు) విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ:ఎమ్మెల్యే పిలుపుతో యువత ఇలా ముందుకు రావడం శుభపరిణామం అని,ఈ విరాళం పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు.

## చలో పోతిరెడ్డిపాడు ను విజయవంతం చేయండి కళ్యాణదుర్గంలో వైఎస్ఆర్సీపీ నాయకుల పిలుపు

:రాయలసీమ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 'చలో పోతిరెడ్డిపాడు' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5వ తేదీ (గురువారం) ఉదయం 10:00 గంటలకు నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గంలోని పోతిరెడ్డిపాడు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి కుమ్మక్కై రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకుంటున్నారు ఈ ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రాయలసీమ రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.రాయలసీమ హక్కుల సాధన కోసం, ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలనే డిమాండ్‌తో ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు వివరించారు.కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి పార్టీ కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, కౌన్సిలర్ తిరుమల వెంకటేశులు, , కళ్యాణదుర్గం రూరల్, టౌన్ కన్వీనర్లు , గోళ్ళ సూరి, ఐ సుధీర్, జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు ఎర్రంపల్లి కృష్ణమూర్తి, పోలార్పు నరేష్, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి బోరంపల్లి రామిరెడ్డి టైలర్ శీను పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూబనపల్లి నాగరాజు మున్సిపాలిటీ అధ్యక్షులు దొడగట్ట మురళి తాలూకా వాణిజ్య విభాగం కార్యదర్శి బసవరాజు వేణు ఆనంద్ గాజుల అంజి కోటవీధి దేవా కోట వీధి బాబి తలారి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎపి పిసిసి అధ్యక్షులు వైయస్సార్ షర్మిల ను కలిసిన జేఏసీ చెలమప్ప

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సమస్యలపై వైయస్ షర్మిలకు వినతి

:గ్రామాలలో ఉపాధి హామీ పనులు సక్రమంగా పనులు జరగడం లేదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపాధి పనులు కల్పించడశీ లేదనీ అరకోరా పనులు కల్పిస్తూ చేతులు దులుపు కొనుచున్నారని బిల్లులు సకాలంలో మంజూరు కావడం లేదని ఎస్టీ ఎస్సీ, బీసీ మైనార్టీలు ప్రజలు చాలా నష్టపోతున్నారని ఉపాధి హామీ బిల్లులు ప్రజాప్రతినిధులే అనుభవిస్తున్నారని ఎస్సీ ఎస్టీ కేసులో కౌంటర్ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురు చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ బిసి సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ ఎస్టీ బిసి లకు మంజూరు చేయకుండా ఆన్యాయం చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ బీసీల ఆర్థికంగా ఆదుకోకుండా

# జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్‌లో ఖమ్మం జిల్లా క్రీడాకారుల ఘనత 17 పతకాలతో సరికొత్త రికార్డు క్రీడాకారుల

అద్భుత ప్రదర్శనపై జిల్లా క్రీడా అధికారి మరియు అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ హర్షం

కోచ్ సాంబమూర్తి క్రమశిక్షణతో కూడిన శిక్షణే ఈ విజయానికి మూలమని కొనియాడిన పలువురు




ఖమ్మం, ఫిబ్రవరి 03:లోకల్ గైడ్:హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఈ నెల 1 మరియు 2వ తేదీలలో జరిగిన కుంచెట్టి ఖేలక్షేత్ర ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం క్రీడాకారులు 17 పతకాలు సాధించి సరికొత్త రికార్డు సృష్టించారు.ఈ ఘన విజయంపై జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ గారు స్పందిస్తూ.. క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లా నుండి వెళ్ళిన క్రీడాకారులు జాతీయ స్థాయి వేదికపై అత్యుత్తమ ప్రతిభ కనబరచడం గర్వకారణమని ఆయన అన్నారు. క్రీడాకారులను విజేతలుగా తీర్చిదిద్దడంలో కోచ్ సాంబమూర్తి చూపిస్తున్న నిరంతర కృషి, అంకితభావం అభినందనీయమని, అసోసియేషన్ తరపున క్రీడాకారులకు ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం జిల్లా క్రీడా అధికారి టి. సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. స్టేడియం కోచ్ సాంబమూర్తి శిక్షణలో క్రీడాకారులు జాతీయ స్థాయిలో మెరుస్తున్నారని, ఇదే ఉత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.విజేతల వివరాలు: లి జూనియర్ విభాగం: బాలుర సింగిల్స్‌లో ఎస్.కె. సాహెల్ ఫజల్, బాలికల సింగిల్స్‌లో బొంతు సాయిశివాణి బంగారు పతకాలు సాధించారు. బాలికల డబుల్స్‌లో జి. సిరి, సాయి శివాని, బాలసాని హార్విక లక్ష్మి, బాలసాని తన్మైశ్రీ బంగారు, వెండి పతకాలు సాధించారు. జూనియర్ బాలుర డబుల్స్: ఎస్.కె. ఫజల్, ఈ. హరి, జి. చార్విక్, ఏ. ఉజ్వల్, కోటగిరి హితేష్, ఈలప్రోలు తరుణ్లు బంగారు, వెండి మరియు కాంస్య పతకాలు గెలుచుకున్నారు. లి సీనియర్ విభాగం: బాలుర సింగిల్స్‌లో పరిటాల జ్వలిత్ వెండి పతకం, స్థితప్రజ్ఞన్ కాంస్య పతకం సాధించారు. డబుల్స్‌లో పిట్టల మోహిత్ కృష్ణ, పరిటాల జ్వలిత్, ఎం. రణధీర్ రెడ్డి, స్థితప్రజ్ఞాన్ వెండి, కాంస్య పతకాలు సాధించారు. సీనియర్ బాలికల డబుల్స్‌లో గద్దల సిరి, బొంతు సాయి శివాని బంగారు పతకాలు సా ది, ం చా ం ం . సబ్-జూనియర్ విభాగం: ఆనం యశ్వంత్, పి. జాయ్ ఇమ్మానుయేల్ కాంస్య పతకాలు సాధించగా, జూనియర్ బాలికల సింగిల్స్‌లో బాలసాని హార్విక లక్ష్మి కాంస్య పతకం పొందింది.అభినందనలు తెలిపిన ప్రముఖులు:జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొండా శ్రీధర్, డాక్టర్ కురపాటి ప్రదీప్, బిక్కసాని జస్వంత్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్, కోటగిరి ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పుట్టా శంకర్, క్రిస్టఫర్ బాబు క్రీడాకారులను అభినందించారు.అసోసియేషన్ సభ్యులు పరిటాల చలపతిరావు, షేక్ మజార్, రెడ్డి సాయి శివ, గద్దల రామారావు, ఆనం రాజేష్, ఇలప్రోలు లాలయ్య మరియు క్రీడాకారుల తల్లిదండ్రులు విజేతలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ
బుధవారం -04- ఫిబ్రవరి-2026

## మరింత తగ్గిన పుత్తడి.. రూ.10 వేలు పడిన తులం ధర బంగారం ధరలు మరింత దిగొచ్చాయి

. వరుసగా మూడు రోజులుగా తగ్గుతూ వచ్చిన ధరలు సోమవారం రూ.1.52 లక్షలకు పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు డాలర్ పతనమవడం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం.

మరింత తగ్గిన పుత్తడి.. రూ.10 వేలు పడిన తులం ధర

52 వేలు దిగొచ్చిన కిలో వెండి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : బంగారం ధరలు మరింత దిగొచ్చాయి. వరుసగా మూడు రోజులుగా తగ్గుతూ వచ్చిన ధరలు సోమవారం రూ.1.52 లక్షలకు పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు డాలర్ పతనమవడం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.12,800 లేదా 7.73 శాతం తగ్గి రూ.1,52,700కి దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.1,65,500గా ఉన్నది. గత మూడు సెషన్లలో పుత్తడి ధర రూ.30,300 లేదా 17 శాతం తగ్గినట్టు అయింది. జనవరి 29న రికార్డు స్థాయి రూ.1.83 లక్షలు పలికిన విషయం తెలిసిందే. మరోవైపు ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన వెండి అంతే వేగంతో కిందికి పడిపోయింది. కిలో వెండి ఏకంగా రూ.52 వేలు(17 శాతం) తగ్గి రూ.2.60 లక్షలకు దిగొచ్చింది. గత శనివారం వెండి రూ.72,500 తగ్గిన విషయం తెలిసిందే. గత మూడు సెషన్లలో కిలో వెండి ఏకంగా రూ.1.44 లక్షలు లేదా 36 శాతం చొప్పున పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడం, డాలర్ విలువ మరింత బలోపేతం కావడం, ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపుపై అనిశ్చితి నెలకొనడం ధరలు తగ్గుముఖం పట్టడానికి ప్రధాన కారణాలని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ వర్గాలు వెల్లడించాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,690 డాలర్లు, వెండి 77 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## ఆటోలో వెండి గురించి మాట్లాడుకున్నారని బ్యాగుతో ఉడాయించిన ఆటోడ్రైవర్




వరంగల్ చౌరస్తా : తన ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తుల వద్ద వెండి ఆభరణాలు ఉన్నాయని నిర్ధారించుకొని, ఆభరణాలు కలిగి వున్న బ్యాగును తీసుకునేలోపే పారిపోయిన ఆటో డ్రైవర్‌ను ఇంతేజార్గంజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం వరంగల్ సబ్ డివిజన్ ఏఎస్పీ శుభం నాగ్రాలే తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 29న హైదరాబాద్‌కు చెందిన పంకజ్ యాదవ్ తన ఇద్దరు గుమాస్తాలైన విమల్ యాదవ్, ముఖేష్ సోనిలకు సుమారు ఐదు కిలోల నూతన వెండి ఆభరణాలను విక్రయ నిమిత్తం వరంగల్‌కు పంపాడు. రాత్రి సమయంలో హైదరాబాద్ నుండి హనుమకొండకు చేరుకున్న విమల్ యాదవ్, ముఖేష్ సోనిలు వరంగల్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో వెండి ఆభరణాల విషయాలను చర్చించుకోవడాన్ని ఆటో డ్రైవర్ మేరుగు వెంకట్ గమనించాడు. ఇద్దరు ప్రయాణీకులు దిగి తమ బ్యాగును తీసుకునేలోపే ఆటో డ్రైవర్ మేరుగు వెంకట్ తన ఆటోతో పారిపోయాడు. దీంతో బాధితులు ఇంతేజార్గంజ్ పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా ఆటో నంబర్‌ను గుర్తించి, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన నిందితుడు మేరుగు వేంకట్‌ని ఆరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి దొంగిలించిన వెండి ఆభరణాలను పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచినట్టు పేర్కొన్నారు. తక్కువ సమయంలో కేసును చేధించిన సీఐ షకుర్, ఎస్సై తేజ, కానిస్టేబుల్ సురేష్, దీపక్లను ఏఎస్పీ అభినందించారు.

## తొమ్మిదేళ్లుగా ప్రేమించింది పెళ్లైన రెండు నెలలకే భర్తను చంపింది



లక్నో: ఒక జంట తొమ్మిదేళ్లుగా ప్రేమించుకున్నారు. అయితే పెళ్లైన రెండు నెలలకే తన కుటుంబంతో కలిసి భర్తను భార్య హత్య చేసింది. (ఓఅటవ ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం తేలడంతో నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో ఈ సంఘటన జరిగింది. 33 ఏళ్ల జితేంద్ర కుమార్ యాదవ్, బరేలీలోని ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐవీఆర్ఐ)లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఉత్తరప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థలో కాంట్రాక్ట్ బస్ కండక్టర్‌గా జ్యోతి పనిచేస్తున్నది. కాగా, చదువుకున్నప్పటి నుంచి 9 ఏళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకున్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో గత ఏడాది నవంబర్ 25న పెళ్లి చేసుకున్నారు. బరేలీలోని ఇజ్జత్‌నగర్ ప్రాంతంలోని అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. అయితే పెళ్లైన కొన్ని వారాలకే భార్యాభర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. పూర్వీకుల ఆస్తి అమ్మి తన పేరు మీద ఇల్లు, కారు కొనాలని జితేంద్రపై జ్యోతి ఒత్తిడి చేస్తున్నది. మరోవైపు భార్య జ్యోతి బ్యాంకు ఖాతా నుంచి జితేంద్ర రూ. 20,000 విత్‌డ్రా చేశాడు. ఆన్‌లైన్ జూదంలో ఆ డబ్బు పోగొట్టుకున్నాడు. జనవరి 26న ఈ విషయంపై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో తన తల్లిదండ్రులు, సోదరుడిని జ్యోతి అక్కడకు రప్పించింది. జితేంద్ర కాళ్లు, చేతులు వారు పట్టుకోగా జ్యోతి గొంతునొక్కి చంపింది. ఆ తర్వాత అతడి మృతదేహాన్ని మఫ్లర్‌తో కిటికీ గ్రిల్‌కు వేలాడదీశారు. ఆత్మహత్య చేసుకున్నట్లు నమ్మించేందుకు ప్రయత్నించారు. జితేంద్ర సూసైడ్‌కు అతడి కుటుంబమే కారణమని ఆరోపించారు. పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. జితేంద్ర మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. అతడ్ని గొంతునొక్కి చంపినట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో తేలింది. దీంతో జితేంద్ర సోదరుడి ఫిర్యాదుతో భార్య జ్యోతిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆమె నిజం ఒప్పుకోవడంతో జ్యోతి, ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. పరారీలో ఉన్న జ్యోతి సోదరుడ్ని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. నిందితులపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## జైలులో ఉన్న ప్రియుడ్ని ఆశ్చర్యపరిచిన మహిళ అతడ్ని కలిసి రీల్ రికార్డ్



రాయ్‌పూర్: జైలులో ఉన్న ప్రియుడిని ప్రియురాలు కలిసింది. ప్రియుడి పుట్టిన రోజున ఆశ్చర్యపరిచింది. అలాగే జైలులో ఉన్న ప్రియుడితో రీల్ రికార్డ్ చేసింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. (ఔశీఖఅ ాబతీజూతీఅంవం ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. తర్కేశ్వర్ అనే యువకుడు డ్రగ్స్ కేసులో అరెస్టయ్యాడు. రాయ్‌పూర్ సెంట్రల్ జైలులో అతడు ఉన్నాడు. కాగా, తర్కేశ్వర్ పుట్టిన రోజున అతడ్ని ఆశ్చర్యపర్చాలని ప్రియురాలు భావించింది. జైలు అధికారుల అనుమతితో ప్రియుడ్ని కలిసింది. అతడ్ని ఆనందంలో ముంచెత్తింది. అలాగే ఆ జైలులో రీల్ చిత్రీకరించింది. ఆ యువతి భావోద్వేగంతో మాట్లాడింది. ‘ఈ రోజు నా ప్రేమికుడి పుట్టినరోజు. అతడిని కలవడానికి సెంట్రల్ జైలుకు వచ్చా. అతడు నా పక్కన లేడనే బాధ చాలా ఎక్కువగా ఉంది. అతడి పుట్టినరోజున నేను అతనితో లేను. కానీ నేను అతన్ని కలవడానికి వచ్చా. అతడి స్పందన ఎలా ఉందో చూద్దాం’ అని చెప్పింది. ఖైదీల సందర్శన గదిలో ప్రియుడితో మాట్లాడిన తర్వాత రీల్ రికార్డ్ చేసింది. మరోవైపు ఈ వీడియో క్లిప్‌ను ఆ యువతి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో ఇది వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో రాయ్‌పూర్ సెంట్రల్ జైలులో భద్రతా లోపాలపై విమర్శలు వెల్లువెత్తాయి. ఖైదీలను కలిసే సందర్శన గదిలోకి మొబైల్ ఫోన్ అనుమతించడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే రాయ్‌పూర్ సెంట్రల్ జైలు అధికారులు ఈ వీడియో క్లిప్‌పై ఇంకా స్పందించలేదు.

# నిరుద్యోగ యువతపై పగ నిలువెల్లా దగా ! పాత దరఖాస్తులన్నీ రద్దు.. కొత్తవన్నీ పెండింగ్

**ఏడాదిగా ‘యువవికాసం’ కోసం ఎదురుచూపు**

**గత ఫిబ్రవరిలో ఇస్తామని రాష్ట్ర సర్కార్ ప్రకటన**

**దరఖాస్తులు స్వీకరణ.. మొదలే కాని పథకం**

**మరోవైపు బీఆర్ఎస్ హయాంలో స్వీకరించిన 10లక్షలకు పైగా యువత దరఖాస్తుల తొలగింపు**

**రుణాల కోసం నెలలుగా దరఖాస్తుదారుల నిరీక్షణ**

**పథకం ఊసే ఎత్తని ముఖ్యమంత్రి, మంత్రులు**



హైదరాబాద్, ఫిబ్రవరి2 రాజీవ్ యువవికాసం (ఆర్‌వైవీ) పథకంపై ప్రగల్భాలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో మాత్రం యువతకు అతీగతీ లేకుండా చేసింది. సబ్సిడీ రుణాలను అందిస్తామని ఊదరగొట్టి, ప్రకటన పేరిట ప్రచారం చేసుకున్న సర్కార్.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ఆ పథకం దరఖాస్తుల స్వీకరణతోనే అటకెక్కించింది. ఏడాది గడచినా ఇప్పటికీ రుణాలు మంజూరు చేయనే లేదు.ప్రభుత్వ పెద్దలను అడిగినా స్పందన కరువైంది. మరోవైపు గత బీఆర్ఎస్ హయాంలో రుణాల కోసం యువత చేసుకున్న దరఖాస్తులను సైతం ఆన్‌లైన్ నుంచి పూర్తిగా కాంగ్రెస్ సర్కార్ తొలగించి, ఏకంగా రద్దు చేసింది. దీంతో అసలు ఈ ప్రభుత్వం రుణాలను ఇస్తుందా? ఇవ్వదా? అనేది తెలియక యువత ఆందోళన చెందుతున్నది. తక్షణం రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. ఏడాదిగా దరఖాస్తులకే పరిమితం ఆర్‌వైవీ పథకం పేరిట స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలను అందిస్తామంటూ అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కార్ ఊదరగొట్టింది. గత ఫిబ్రవరిలో అసెంబ్లీ వేదికగా పథకం కోసం రూ.6 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. ప్రతి నియోజకవర్గంలో 5,000 మంది యువతకు జూన్ 2 నుంచి 9 వరకు రుణాలను మంజూరు చేస్తామని ఊదరగొట్టింది. పత్రికా ప్రకటనలు సైతం జారీచేసింది. రుణాల కోసం ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులను స్వీకరించగా, రాష్ట్రవ్యాప్తంగా 16,23,643 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీచేసింది. జనాభా దామాషా, క్యాటగిరీల వారీగా మంజూరైన యూనిట్లకు 2025 మే 20వ తేదీలోగా అర్హులను మండలస్థాయి కమిటీలు ఎంపిక చేయాలని, ఆ జాబితాలను జిల్లా కమిటీలు పరిశీలించి అదే నెల 31లోగా తుది జాబితాను సిద్ధంచేసి ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో లబ్ధిదారులను ప్రకటించాలని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 జూన్2 నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేయాలని రేవంత్ సర్కార్ ఆనాడు హడావుడి చేసింది.

### 70 శాతం మందికి మొండిచేయి

ఆర్‌వైవీ పథకం దరఖాస్తుదారుల్లో 70 శాతం మంది యువతకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి చూపింది. మొత్తంగా 30 శాతం మందికే రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించింది. పథకాన్ని మొత్తంగా 5 దశల్లో అమలు చేయాలని, తొలుత రూ.50 వేల యూనిట్లు, ఆఖరున రూ.4 లక్షల యూనిట్లను మంజూరు చేయాలని ప్రకటించింది. జూన్ 2నే రాష్ట్రవ్యాప్తంగా యువతకు యువవికాసం రుణాల ప్రొసీడింగ్స్ అందిస్తామంటూ హడావుడి చేసింది. అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టించింది. ఆచరణలో ఏడాది గడచినా ఆ ప్రక్రియ నేటికి ఒక్క అడుగు కూడా ముందుకు పడని దుస్థితి నెలకొన్నది. నాడు హడావుడి చేసిన సర్కార్.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు కనీసం రాజీవ్ యువవికాసం పథకాన్ని సైతం ఉచ్చరించడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

**12 లక్షలకు పైగా పాత దరఖాస్తులు రద్దు**

కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో స్వయంఉపాధి కోసం దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్రవ్యాప్తంగా బీసీ బంధు కోసం 5,28,862 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 4.13 లక్షల మందిని అర్హులుగా గుర్తించి 40 వేల మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇంకా 3.73 లక్షల మంది వెయిటింగ్ జాబితాలో ఉన్నారు. మైనారిటీ బంధు పథకానికి 2.16 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, 11 మందికి మంజూరు చేశారు. ఇంకా 2.5 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. దళితబంధు పథకం మినహాయించి ప్రత్యేకంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కూడా స్వయం ఉపాధి కోసం యువత నుంచి నాడు దరఖాస్తులు స్వీకరించింది. అవికూడా దాదాపు 3లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని గణాంకాలు చెప్తున్నాయి. సెర్ప్, మెప్మా తదితర డ్వాక్రా సంఘాల కింద మొత్తం కలిపి దాదాపు సబ్సిడీ రుణాల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవిగాకుండా ట్రైకార్ సంస్థ ద్వారా 2019-2021 సంవత్సరాల్లో గిరిజన యువతీ యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరించిందని, అందులో 30 వేల మందికి రుణాలను మంజూరు చేసిందని తెలిపారు. వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి రూ.219 కోట్ల విలువైన చెకులను సిద్ధం చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపింది. ఇప్పటికీ నిధులను విడుదల చేయలేదు. ఇదిలా ఉంటే అన్ని కార్పొరేషన్లు కలిపి స్వయం ఉపాధి కోసం యువత చేసుకున్న గత దరఖాస్తులే 12లక్షలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న ఆ దరఖాస్తులన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రద్దుచేసింది. దరఖాస్తులను ఆన్‌లైన్ నుంచి పూర్తిగా తొలగించింది. దీంతో సదరు అర్జీదారులు రెండు విధాలుగా నష్టపోయిన పరిస్థితి నెలకొన్నది.

## హెల్మెట్ లేకుండా బైక్ నడిపిన ఎమ్మెల్యే సోదరుడు జరిమానా విధించిన పోలీసులకు బెదిరింపు



భోపాల్: ఎమ్మెల్యే సోదరుడు హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపాడు. చెకింగ్ పాయింట్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ఆయన బైక్ కీ తీసుని చలానా విధించారు. ఈ నేపథ్యంలో ఆ ఎమ్మెల్యే సోదరుడు పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో పాటు వారిని బెదిరించాడు. తన బైక్‌ను ఇంటికి తీసుకురావాలని డిమాండ్ చేశాడు. (మీూా'ం దీతీశ్రీవతీ జశ్రీఖంప్తవం ఔఅప్త జశీజూం) మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కరేరా నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే రమేష్ ఖాతిక్ సోదరుడు భాగ్చంద్ర ఖాతిక్ ప్రభుత్వ స్కూల్‌లో ఉపాధ్యాయుడు.పోలీసు యూనిఫాం కాగా, గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో నార్వార్ పోలీస్ స్టేషన్ వెలుపల పోలీసులు చెక్‌పాయింట్ ఏర్పాటు చేశారు. స్కూల్ నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్న ఒక టీచర్ బైక్‌తోపాటు బీజేపీ ఎమ్మెల్యే సోదరుడు భాగ్చంద్ర బైక్‌ను ఆపారు. ఆయన హెల్మెట్ ధరించకపోవడంతో చలానా కట్టాలని అన్నారు. దీంతో పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. మరోవైపు ఒక పోలీస్ ఆ బైక్ కీ తీసుకుని పోలీస్ స్టేషన్‌లోకి వెళ్తుండగా భాగ్చంద్ర గొడవపడ్డాడు. చలానా కట్టబోనని అన్నాడు. ఆ కానిస్టేబుల్‌ను బెదిరించాడు. తన బైక్‌ను ఇంటికి తీసుకురావాలని డిమాండ్ చేశాడు. దీంతో పోలీస్ అధికారులు జోక్యం చేసుకున్నారు. చివరకు హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపినందుకు ఆ ఎమ్మెల్యే సోదరుడికి జరిమానా విధించినట్లు పోలీస్ అధికారి ధృవీకరించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## లోయలోకి దూసుకెళ్లబోయిన బస్సు తృటిలో తప్పిన పెను ప్రమాదం

సిమ్లా: పర్యాటకులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు అదుపుతప్పింది. కింద నది ఉన్న లోయలోకి దూసుకెళ్లబోయింది. అదృష్టవశాత్తు అందులోని పర్యాటకులకు పెను ప్రమాదం తప్పింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హిమాచల్ ప్రదేశ్‌లోని కులు జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం చన్నిఖోడ్ సమీపంలోని భూంతర్-మణికరణ్ రహదారిపై పర్యాటకులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు అదుపుతప్పింది. రోడ్డు నుంచి జారి లోయలోకి దూసుకెళ్లబోయింది. అదృష్టవశాత్తూ బస్సు ముందు భాగం రోడ్డుపైకి వచ్చి ఆగింది. దీంతో లోయ కింద ప్రవహిస్తున్న పార్వతి నదిలో ఆ బస్సు పడే ప్రమాదం తప్పింది.బస్సు టికెట్ బుకింగ్ కాగా, ఆ బస్సులోని ప్రయాణికులు ఆందోళన చెందారు. భయంతో కేకలు వేశారు. స్థానికులు వెంటనే స్పందించారు. బస్సులోని పర్యాటకులను సురక్షితంగా కిందకు దించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు, అధికారులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రయాణికులు క్షేమంగా ఉండటంతో అంతా ఊరట చెందారు. లోయలోకి జారుతున్నట్లుగా ఉన్న బస్సు వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది



## వరల్డ్‌కప్‌ను బాయ్‌కాట్ చేసేంత ధైర్యం పాకిస్థాన్‌కు లేదు.. ఎందుకంటే



పొట్టి ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ వైదొలగగా.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కొత్త నాటకానికి తెరతీసింది. మా ప్రభుత్వం అనుమతిస్తేనే వరల్డ్‌కప్ ఆడుతామంటూ పీసీబీ చీఫ్ మొహ్సిన్ నక్వీ (వీశీష్ట్రంఱఅ చీఖఁనజఱ) వ్యాఖ్యానించాడు. అయితే.. పాక్ బోర్డు బాయ్‌కాట్ వార్తలను భారత మాజీ క్రికెటర్ అజింక్యా రహానే ఖండించాడు. పాక్ బోర్డు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోందని, వరల్డ్‌కప్‌ను బాయ్‌కాట్ చేసేంత దమ్ము, ధైర్యం ఆ దేశానికి లేవని రహానే అన్నాడు.పాకిస్తాన్ క్రికెట్ అభిమానుల వస్తువులు ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ పీసీబీ చీఫ్ బెదిరింపులను టీమిండియా మాజీ ఆటగాడు అజింక్యా రహానే కొట్టిపారేశాడు. గురువారం క్రిక్‌బజ్‌తో మాట్లాడిన అతడు ‘పాకిస్థాన్ జట్టు వరల్డ్‌కప్ బాయ్‌కాట్ చేస్తుందని నేను అనుకోవడం లేదు. మెగా టోర్నీ నుంచి వైదొలిగేంత దమ్ము, ధైర్యం ఆ దేశ బోర్డుకు లేవు. ఇప్పటికే షెడ్యూల్ ఖరారావ్వడంతో పాటు ఒప్పందం ప్రకారం ఆ జట్టు మ్యాచులన్నీ శ్రీలంకలోనే ఉన్నాయి. సో.. బాయ్‌కాట్‌కు సిద్దపడుతుందని నేను భావించను. అన్ని జట్లలానే పాక్ కూడా వరల్డ్‌కప్ కోసం వస్తుంది’ అని పేర్కొన్నాడు. ఒకప్పుడు టీమిండియాలో కీలక ఆటగాడైన రహానే ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో, ఐపీఎల్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచకప్ షురూ కానుంది. భద్రతా కారణాలరీత్యా ఇండియాలో ఆడబోమని బెట్టు చేసిన బంగ్లాదేశ్‌కు షాకిచ్చిన ఐసీసీ గ్రూప్ -సీలో స్కాంట్లాండ్‌కు చోటు కల్పించింది. బంగ్లాపై వేటు పడడంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నక్వీ మా జట్టు సైతం ప్రపంచకప్ ఆడుతోందో లేదో తెలియదు. ప్రభుత్వం నుంచి అనుమతి వస్తేనే మేము ఆడుతాం అని కామెంట్ చేశాడ. ఆ మరునాడే పాక్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. దాంతో, మెగా టోర్నీలో పాక్ ఆడడం పక్కా అనిపిస్తోంది. కానీ, తాము వరల్డ్‌కప్‌లో ఆడుతామా? లేదా? అనే విషయాన్ని జనవరి 30న లేదా ఫిబ్రవరి 2న వెల్లడిస్తామని నక్వీ పేర్కొన్నాడు.

## దగ్గు సమస్య దీర్ఘకాలంగా ఉందా అయితే నిర్లక్ష్యం చేయకండి..!



మనం సీజనల్ ఫ్లూ, అలెర్జీ, గొంతు ఇన్ఫెక్షన్, న్యుమోనియా వంటి సమస్యలతో బాధపడినప్పుడు దగ్గు వస్తూ ఉంటుంది. మందులు వాడడం వల్ల లేదా ఇంటి చిట్కాలను ఉపయోగించి మనం దగ్గు నుండి ఉపశమనాన్ని పొందుతాం. ఇది మనందరం చేసేదే. అయితే కొన్నిసార్లు దగ్గు విపరీతంగా, ఎక్కువ కాలం పాటు ఉంటుంది. నిరంతర దగ్గు కొన్ని తీవ్రమైన సంకేతాలను కూడా ఇచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. దగ్గు అనగానే మనం ఊపిరితిత్తుల సమస్యగా భావిస్తూ ఉంటాం. కానీ మొండిదగ్గు కొన్నిసార్లు గుండె సమస్యలను కూడా తెలియజేస్తుందని మొండి దగ్గుకు గుండెకు కూడా సంబంధం ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

### గుండె కండరాలు గట్టిపడితే

దీర్ఘకాలిక దగ్గు గుండె వైఫల్యాన్ని సూచించే సంకేతాల్లో ఒకటి. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గినప్పుడు, గుండె కండరాలు గట్టిపడినప్పుడు ఇలా జరుగుతుంది. ముఖ్యంగా రుమాటిక్ గుండె జబ్బులతో బాధపడే వారిలో కూడా దీర్ఘకాలిక దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే కొన్నిసార్లు గుండె రోగులకు సూచించే రామిప్రిల్ వంటి రక్తపోటు మందుల కారణంగా కూడా దగ్గు రావచ్చు. ఈ దగ్గును మందులు మార్చడం ద్వారా తగ్గించవచ్చు. ఇక దగ్గు మాత్రమే కాకుండా మన శరీరం చూపించే ఇతర సంకేతాలు కూడా గుండె సమస్యలను తెలియజేస్తాయి.

### దృష్టి సమస్యలు..

ఆకస్మికంగా కంటిచూపు తగ్గడం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు, చర్మంపై గజ్జి రావడం, చేతి వేళ్ల రంగు మారడం, జననేంద్రియ ప్రాంతంలో వాపు రావడం, ఆకస్మికంగా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కూడా గుండె సమస్యలను తెలియజేస్తాయి. దృష్టిలోపం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడే వారిలో కన్‌స్ట్రిక్టివ్ పెరికార్డిటిస్ అనే గుండె సంబంధిత సమస్య ఉండే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

### అంతర్గత ఒత్తిడి..

గుండె చుట్టూ పొర ఏర్పడి గుండె అంతర్గత ఒత్తిడిని పెంచడంతో పాటు గుండెలో ద్రవం పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక మరో స్పష్టమైన లక్షణం వేళ్లు నీలిరంగులోకి మారడం. ఇన్ఫెక్టివ్ ఎండోకార్డిటిస్ అనే గుండె సమస్య కారణంగా వేళ్లతో పాటు శరీరంలో వివిధ భాగాలు గడ్డకట్టడం వల్ల ఇలా జరుగుతుంది. కనుక దీర్ఘకాలం పాటు ఉండే దగ్గును సాధారణ దగ్గుగా భావించకపోవడం మంచిది. అలాగే దగ్గు వచ్చిన ప్రతిసారి ఊపిరితిత్తుల సమస్య అని కూడా భావించకూడదు. దీర్ఘకాలం పాటు తీవ్రమైన దగ్గు ఉండే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది

## నరసింహపురంలో సెరికల్చర్ రిసోర్స్ సెంటర్‌లో శిక్షణ తరగతులు ప్రారంభం




కనగల్, జనవరి 29 : కనగల్ మండలం నరసింహపురం గ్రామంలో సెరికల్చర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభమైంది. గురువారం మొదటి ట్రైనింగ్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనగల్ ఎంపీడీఓ వేద, సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్తలు డాక్టర్ వినోద్ యాదవ్, డాక్టర్ భువన, డాక్టర్ రాఘవేంద్ర, రీసెర్చ్ స్కాలర్ డాక్టర్ నికిత. హార్టికల్చర్ ఆఫీసర్ అనంత్ రెడ్డి, సెరికల్చర్ ఏడీ నర్సిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ జెల్లా పండరీకమ్, పరిసర గ్రామ సర్పంచులు సురేష్, మల్లేశం, రాజేందర్ రెడ్డి, రాజేశ్వరి నరసింహ, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్ రావు

కట్టంగూర్, జనవరి 29 : గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని కట్టంగూర్ ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాశ్ రావు అన్నారు. నూతనంగా ఎన్నికైన మండల సర్పంచులను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సన్మానం పొందిన సర్పంచులు మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి అంకిభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మునుగోటి రవీందర్, ఎంపీఓ స్వరూపారాణి, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈలు జమీల్, నవీన్, ఆర్ఐ రామారావు, ఏపీఓ కడెం రాంమోహన్, ఏపీఎం రాములు, సర్పంచులు ముక్కాముల శ్యామల, కురిమిల్ల మల్లేష్, గుల్లి నరేష్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వడ్డె మాధవిసైదిరెడ్డి, ధార సత్తెమ్మ, తేలు సత్తయ్య, కొలిపాక సురేందర్, బెల్లి సుధాకర్, వల్లపు వెంకటనారాయణరెడ్డి, జలేంద్ర, మాద మమత, ఎన్న మౌనిక, కడారి సంధ్య, పొన్నబోయిన సత్యనారాయణ, కొవ్వాకుల రాంబాబు, చిలుముల సైదులు, ఆకిటి శంకర్, విప్పలపల్లి అనిత, పెద్ది నాగమణి పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 3. ( లోకల్ గైడ్).2వ సాధారణ ఎన్నికల సందర్భంగా, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం అదనపు ఎన్నికల అధికారి బి. శరత్ చంద్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విధానాలు , వర్తించే నియమ నిబంధనలపై విపులమైన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం సహాయ కమిషనర్, మాస్టర్ ట్రైనర్ మరియు రిటర్నింగ్ అధికారుల సమక్షంలో నిర్వహించబడింది. వారు కూడా స్వేచ్ఛాయుత, న్యాయమైన మరియు పారదర్శక ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలపై అభ్యర్థులకు మార్గదర్శకత్వం అందించారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా పోటీ అభ్యర్థుల పాత్రలు, బాధ్యతలు మరియు ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## చర్ల మండలం 26 గ్రామ పంచాయతీల్లో నూతన పాలకవర్గంతో పేసా కమిటీలు ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం 26 గ్రామ పంచాయతీల్లో నూతన పాలకవర్గంతో పేసా కమిటీలు ఏర్పాటు చెయ్యాలని, ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి కోసం పేసా గ్రామసభలు నిర్వహించి, ఆదివాసులు ఆమోదం ద్వారా పంచాయతీల్లో అభివృద్ధి కోసం, ఇసుక రిచ్ లు అనుమతి కోసం, ఆదివాసుల పార్లమెంట్ చట్టం పేసా తీర్మానాలు చెపట్టాలని, మండలం అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడిఏ పీవో అధికారులు ద్వారా పేసా గ్రామసభలు ఏర్పాటు చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర ప్రత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## సెల్‌ఫోన్లు దొంగిలించి.. యూపీఐతో నగదు మళ్లించిన నిందితుడి అరెస్ట్

-సూరారం సిఐ సుదీర్ కృష్ణ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పరిధిలో సూరారం పోలీస్ స్టేషన్ లో సెల్‌ఫోన్‌ను దొంగిలించి యూపీఐ ద్వారా బాధితుడి ఖాతా నుంచి నగదును అక్రమంగా మళ్లించిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సూరారం ఎస్‌హెచ్ఓ సుధీర్ కృష్ణ తెలిపారు. నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఓ పేషెంట్ మొబైల్ ఫోన్‌ను దొంగిలించి, డిజిటల్ పేమెంట్స్ ద్వారా భారీ మొత్తంలో నగదును కాజేసిన నిందితుడిని పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. జనవరి 7వ తేదీ తెల్లవారు జామున నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి మొబైల్ ఫోన్ చోరీకి గురైందని, ఆ మొబైల్‌లోని యూపీఐ యాప్ ద్వారా బాధితుడి బ్యాంక్ ఖాతా నుంచి సుమారు రూ.8,00,000/-లను నిందితుడు అక్రమంగా మళ్లించినట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు సూరారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా సూరారం క్రైమ్స్ టీమ్ సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు బ్యాంక్ లావాదేవీలను సాంకేతిక ఆధారాలతో విశ్లేషించి నిందితుడిని గుర్తించినట్లు తెలిపారు. మెదక్ జిల్లా కవిడిపల్లి గ్రామానికి చెందిన బూరడ ఆది నారాయణ (34)గా నిందితుడిని నిర్ధారించి అతడిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. నిందితుడి వద్ద నుంచి దొంగిలించబడిన ఒక మొబైల్ ఫోన్‌తో పాటు రూ.6,73,000/- నగదును స్వాధీనం చేసుకున్నామని, రికవరీ చేసిన మొత్తం సొత్తు విలువ సుమారు రూ.7,00,000/- వరకు ఉంటుందని వివరించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కేసును తక్కువ సమయంలోనే ఛేదించిన సూరారం క్రైమ్ టీమ్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజలు ఆసుపత్రులు, రద్దీగా ఉండే ప్రాంతాలలో తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్లకు, బ్యాంకింగ్ యాప్స్‌కు తప్పనిసరిగా సెక్యూరిటీ లాక్‌లు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానలు గెలవబోతున్నాం

- ప్రతిపక్ష నాయకుల మాటలు పట్టించుకోవద్దు.
- మన ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలపండి.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.
- కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు దిశ నిర్థేశం.




లోకల్ గైడ్/తాండూర్: ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలను గెలవబోతుందని, తద్వారా మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటామని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కౌన్సిలర్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అభ్యర్థుల ఎంపీకలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తూ బీసీలకు 15,మైనారిటీలకు 9,ముదిరాజ్ సామాజిక వర్గంకు 5,కుర్వ సామాజిక వర్గంకు 01, గౌడ్స్ సామాజిక వర్గంకు 01,బ్రహ్మణ సామాజంకు 01,వైశ్యులకు 01,వీరశైవులకు 04,ఎస్టీ సామాజిక వర్గంకు 01,ఎస్సీ సామాజిక వర్గంకు 3, ఉప్పరి సామాజిక వర్గం01, మున్నూర్ కాపు 3, రెడ్డి సామాజిక వర్గంకు 01 ఇలా అన్ని వర్గలతో సామాజిక న్యాయం పాటించడం జరిగిందనీ తెలిపారు.కష్టపడ్డ కార్యకర్తలకు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ తరుపున భీపాం అందించడం జరిగింది.ప్రజాల ఆశీర్వాదాలు కాంగ్రెస్ పార్టీ పైన మెండుగా ఉన్నాయి.అభ్యర్థులుగా మీరు ప్రతి ఓటర్ ను పలకరించాలని సూచించారు.చివరి ఓటు బ్యాలేట్ బాక్స్ లో పడే వరకు అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలి.ప్రతిపక్ష నాయకులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు,వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రెండేళ్ళ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రతి ఇంటికి సంక్షేమ ఫథకాలు అందించింది.మన ప్రభుత్వం చేసింది ప్రజలకు అర్థం అయ్యో విధంగా ఓటర్లకు వివరించే భాద్యత అభ్యర్థులు, పార్టీ నాయకులదే.30 స్థానల పైనే కాంగ్రెస్ పార్టీ గెలవబోతున్నాం, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటుందనీ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధార సింగ్,మున్సిపల్ ఎన్నికల పరీశీలకులు నరేందర్ రాంశెట్టి,కోర్డినేటర్స్ ఇఫ్తాకర్,అశోక్ కుమార్ టౌన్ అధ్యక్షులు హాబీబ్ లాల, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు,వార్డ్ ఇంచార్జీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతరానికి అవకాశం ఇవ్వండి.

- గుణాత్మక మార్పులు తీసుకొద్దాం. - 36వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీ చందన. - స్థానిక నాయకులతో కలిసి డోర్ టు డోర్ క్యాంపెయిన్.



లోకల్ గైడ్/తాండూర్: ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేందుకు నాలాంటి యువతరానికి మీ ఓటు ద్వారా ఒక్క అవకాశం ఇవ్వండి. వార్డులో గుణాత్మక మార్పు తీసుకొద్దామని 36వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, ఉన్నత విద్యావంతురాలు, న్యాయవాది శ్రీ చందన వార్డు ప్రజలను కోరారు. మంగళవారం ఎన్నికల్లో భాగంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం శ్రీ చందన మీడియాతో మాట్లాడుతూ... యువతరానికి అవకాశం ఇచ్చి చూడండి సమాజంలో గుణాత్మక మార్పులు తీసుకొద్దామని వార్డు ప్రజలను కోరారు. ముఖ్యంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో భారీ నిధులు తీసుకొచ్చి వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించుకుందామని అని సూచించారు. గత 15 ఏళ్ల నుంచి వార్డులో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి. మీ అమూల్యమైన ఓటు ద్వారా ఒక్క అవకాశం ఇవ్వండి, వార్డు రూపురేఖలు మారుద్దామని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి కళాల్ చంద్రశేఖర్, అనిల్, సి .మల్లన్న, బసవరాజు, సర్దార్ ఖాన్, న్యాయవాది నర్సింగ్ రావు, సంతోష్ ముదిరాజ్, కల్వ రాజవంశీ, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వాహణలో అలసత్వం చేయొద్దు.

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.
- జిల్లా వైద్య అధికారి స్వర్ణకుమారి.
- పెద్దేముల్ పిహెచ్ సి ఆకస్మిక తనిఖీ.



లోకల్ గైడ్/ తాండూర్: విధి నిర్వహణలో వైద్య సిబ్బంది అలసత్వం చేయొద్దని వికారాబాద్ జిల్లా వైద్యాధికారి స్వర్ణకుమారి సూచించారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ క్రమంలో పలు సెక్షన్లను, రికార్డులను పరిశీలించి, ఓపీలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా కాలం గడిచిన మెడిసిన్, పరికరాలు, సరిపడే మందులు ఉండే విధంగా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో రోగులకు అందించే వైద్యం గురించి ఆరా తీశారు.కాగా సాధారణ ప్రసవాలు జరిగే విధంగా, గర్భిణులకు తగు సూచనలు చేయాలని స్పష్టం చేశారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా కాటేదాన్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




రాజేంద్రనగర్ ఫిబ్రవరి 3, (లోకల్ గైడ్ ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ముమ్మాటికి ప్రజా వ్యతిరేక బడ్జెటేనని సిఐటియు రంగారెడ్డి అధ్యక్షులు జే రుద్రకుమార్, కార్యదర్శి ఎం చంద్రమోహన్ లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కాటేదాన్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.53.47. 315 కోట్లతో 26-27 కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్ గత బడ్జెట్ కంటే సుమారు మూడు లక్షల కోట్ల బడ్జెట్ అదనంగా కేటాయించినా జిడిపి లోటు ఉందని దీని ప్రభావం ఆర్థిక వ్యవస్థ పై ప్రతికూల ప్రభావం చూపనుందన్నారు. ఈ బడ్జెట్ పేదలు, వ్యవసాయ కూలీలు ఇతర సామాజిక గ్రామీణ ఉపాధి కార్మికులు విద్య వంటి రంగాలకు గండికోట్టి రైతులకు గిట్టుబాటు ధరకు గ్యారెంటీ లేకుండా వ్యవసాయ పరికరాలపై జిఎస్టి తగ్గించకపోవడం విచారకరమన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ సంపన్నులకు లాభాలు చేకూర్చే విధంగా ఉందన్నారు. పేదలకు కార్మికులకు కనీస వేతనం 26,000 పెంపు అసంఘటిత కార్మికులు స్కీం వర్కర్లు కార్మికులుగా గుర్తించి వారి హక్కులు కాపాడాలనే అంశం ప్రభుత్వం ఈ బడ్జెట్ లో ప్రస్తావించలేదన్నారు. ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన, ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి వాటిపై ప్రస్తావన లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో 90 శాతం నిధులు కేటాయించగా ఆ నిధులను సరిగ్గా ఉపయోగించకుండా ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్లో ఒకవైపు 100 రోజులు పనిని 125 పెంచుతామని గొప్పలు చెప్పినటువంటి ప్రభుత్వం 125 రోజుల పని ఉండాలంటే 3 లక్షల కోట్లు బడ్జెట్లో ఈ పథకానికి కేటాయించాలి కానీ కేవలం 95 లక్షల కోట్లు మాత్రమే కేటాయించి ఉపాధి హామీని నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బజ్జలకూర స్వామి. చుక్క మోహన్. పిసికే భాస్కర్. రంగారెడ్డి జిల్లా ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరహరి. గౌరవ అధ్యక్షులు రాములు. కార్మికులు నరేష్ .బాలరాజ్. ఇమ్రాన్. జాంగి. లక్ష్మారెడ్డి. తోఫిక్. టి వెంకటేష్ గౌడ్‌లి. తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి ఆశీస్సులతో తప్పకుండా గెలుస్తాం.

- స్థానిక నాయకులతో కలిసి ప్రచారం ప్రారంభం.
- 27 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి. స్వరూప.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన 27వ వార్డు నుంచి పోటీ చేయనున్న ఉప్పరి స్వరూప, మల్లేశం దంపతులు.. వార్డు ప్రజలతో కలిసి మంగళవారం కాళిక దేవి ఆశీస్సులు పొందారు. ఈ క్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. అనంతరం వార్డు ప్రజలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు. ఈ నేపథ్యంలో స్వరూప,మల్లేశం గెలుపే లక్ష్యంగా 27వ వార్డులో ఉన్న ముఖ్య నాయకులందరూ కలిసికట్టుగా ప్రచారం చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగారు. అనంతరం కౌన్సిలర్ అభ్యర్థి స్వరూప మల్లేశం మాట్లాడుతూ... సంపూర్ణ వార్డు అభివృద్ధికి కలిసికట్టుగా ముందుకెళ్దాం అని తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో రానున్న రెండు సంవత్సరాలలో వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిద్దామని అన్నారు. అంతేకాకుండా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోబోతున్నామని సూచించారు. మీ అమూల్యమైన ఓటు ద్వారా నన్ను ఆశీర్వదిస్తే, ఐదు సంవత్సరాలు మీ సేవకురాలుగా ఉంటానని వార్డు ప్రజలను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా

- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.



గద్వాల, లోకల్ గైడ్ :మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా రౌడీ షీటర్లపై నిఘా ఉంచినట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మంగళవారం డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికలను పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, పాల్గొన్నారు. ఎన్నికల నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డీజీపీ సూచినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, రిస్క్ ఎలిమెంట్స్‌పై ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని, మున్సిపాలిటీ వారీగా సమస్యాత్మక, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారన్నారు. ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజు మాత్రమే కాకుండా, విజేత ర్యాలీలపై ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని డీజీపీ స్పష్టం చేశారన్నారు. ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు ఎక్సైజ్ చట్టాలు, మున్సిపల్ ఎన్నికల నిబంధనలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు తావు లేకుండా చట్టపరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు ప్రణాళికలు, సున్నిత ప్రాంతాల గుర్తింపు, పోలీసు బలగాల వినియోగం వంటి అంశాలను డీజీపీ కి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ మొగిలయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ ఎస్సై కె.టి. మల్లేష్, డీసీఆర్బీ ఎస్సై సుకూర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ పోటీల్లో ఎస్సార్ స్కాలర్స్ విద్యార్థి ప్రతిభ.



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):ఎస్ జీఎఫ్ ఐ 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ పోటీల్లో ఎస్సార్ స్కాలర్స్ విద్యార్థి యూసుఫ్ ప్రతిభ కనబర్చారు. జనవరి 27 వ తేదీ నుంచి 31 వరకు డిపార్ట్ మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిట్రసీ ఝార్ఖండ్ ఆధ్వర్యంలో నేషనల్ హాకీ గేమ్స్ బాయ్స్ అండర్ 17 పోటీలు ఝార్ఖండ్ రాష్ట్రం రాంచిలో జరిగాయి అన్నారు. పోటీల్లో ఎస్సార్ స్కాలర్స్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సయ్యద్ యూసుఫ్ నేహాల్ పాల్గొని ప్రతిభ కనబర్చి, నిర్వాహకుల నుంచి అభినందనలు పొందారు.ఈ సందర్భంగా పాఠశాలలో యూసుఫ్ కు పార్టి సిపేషన్ సర్టిఫికెట్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంకీర్తనారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి యూసుఫ్ తెలంగాణ తరపున జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ కు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమన్నారు. అతడికి శిక్షణ ఇచ్చి ప్రతిభను వెలికి తీసిన పీఈటీలకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్ లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి తెలంగాణకు, ఉమ్మడి వరంగల్ జిల్లా కు, తల్లిదండ్రులకు పేరుతీసుకురావాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ బిఆర్ఎస్ అభ్యర్థులకు దిశానిర్దేశం.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ 34వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంగళవారం దిశానిర్దేశం చేసారు.మాజీ ఎమ్మెల్యే,బెల్లంపల్లి మున్సిపాలిటీ ఇంచార్జిలు నగేష్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి మాట్లాడుతు ఎన్నికలు అయిపోయేవరకు అభ్యర్థులు అందరు వారి వార్డుల్లో ప్రతి ఇంటి గడప గడపకు వెల్లి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి,అమలైన సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీల బాకీకార్డును వివరించి అనుక్షణం ప్రజలతో మమేకమై ఉండాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ సుందర్ రావు,బి సుదర్శన్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమూల్య వృద్ధుల ఆశ్రమం స్వచ్ఛంద సంస్థ కు 2000 డొనేట్




లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి:కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం లో పని చేస్తున్న ఎం ఏ ఓ అనిల్ అన్న యొక్క ధన్యవాదాలు ఎందుకంటే అమూల్య వృద్ధుల ఆశ్రమం స్వచ్ఛంద సంస్థ కు 2000 డొనేట్ చేయడం జరిగింది ఆయనకు ఎన్ని వేలలో ఆశీర్వాదం ఉంటుంది అన్యాయానికి సహించడు న్యాయానికి పోరాటం చేస్తాడైన అలాంటి సారి మనకు రావడం గర్వకారణం అందుకోసం ఆయనకు హేండ్స్ అప్ నిజంగా చెప్పాలంటే అక్కడ సిఐ సార్ ని సస్పెండ్ చేశారు 40 రోజుల తర్వాత అదేవిధంగా అనుకున్నారు కానీ నేను నిజాయితీని మెచ్చుకొని ఈయనను ఎవరు అడ్డంకులు కాకుండా ఈయన యొక్క విధులను నిర్వహిస్తున్న మా ఆయన గారికి ప్రత్యేక ధన్యవాదాలు అయినా నిండు నూరేళ్లుగా జీవించాలని మా ట్రస్టు తరపున అందరము దేవుని కోరుకుంటున్నాము

## వీబీజీ రాంజీ చట్టాన్ని తొలగించి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలి

సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు డిమాండ్



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల పరిధిలో ఉన్న పూసుకుప్ప గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న ప్రదేశాన్నీ సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ 2004లో సీపీఎం పార్టీ ఎంపీల మద్దతుతో అటవీ హక్కుల చట్టం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (100 రోజుల పని) , నిరుపేద అణగారిన వర్గాల ప్రజలకు వంద రోజుల పని చట్టాన్ని ఆరోజు తీసుకువచ్చారని, 2004 నుండి 2025 వరకు నిరుపేద ప్రజలు, అట్టడుగు వర్గాల ప్రజలు, అనగారిన ప్రజలకు ఆసరాగా ఉండి, వాళ్ల జీవనోపాధికి ఉపయోగపడిందని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వికసిప్ భారత్ రాంజీ అనే పథకాన్ని తీసుకురావడం జరిగిందని, ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చినటువంటి మహాత్ముడి పేరును, మహాత్మా గాంధీ పేరును తొలగించే కుట్ర చేసి (వీబీజీ రామ్) పథకాన్ని తీసుకురావడం జరిగిందని, కానీ ఈ పథకంలో ఎటువంటి గ్యారంటీలు లేవని, ఆనాడు కేంద్రం 90 శాతం నిధులు రాష్ట్రాలకు ఇస్తే 10% రాష్ట్ర ప్రభుత్వాలు భరించి, పనిని కల్పించేవి మహాత్మా గాంధీ పేరుతో ఉన్నటువంటి ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి, వీబీజీ రాంజీ చట్టాన్ని పెట్టడం వలన 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి 40% రాష్ట్ర ప్రభుత్వాలను ఇవ్వాలని ప్రకటించిందన్నారు. దీనివలన గ్రామాల నుంచి పేదలు పట్టణాలకు వలసలు పోయే పరిస్థితి ఉందన్నారు. తక్షణమే విపిజి రాంజీ చట్టాన్ని తొలగించి యధావిధిగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు డిమాండ్ చేశారు. లేనియెడల దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నబి, పోతయ్య, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపల్ పీఠం మనదే






( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ మున్సిపాలిటీ కైవసం చేసుకుంటామని, అందుకు పార్టీ శ్రేణులు తీవ్రంగా శ్రమించి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్థానిక నేతలకు సూచించారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ అభ్యర్థులకు బీఫాంలో అందజేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఓట్లు అభ్యర్థించాలని కోరారు. పార్టీల సర్వేలన్నీ మనకు అనుకూలంగా ఉన్నాయని, కచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పార్టీ నాయకత్వం బలంగా ఉందని, అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు మన అభ్యర్థులను గెలిపిస్తాయని, అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో పనిచేసే అభ్యర్థుల గెలుపులో ప్రముఖ పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వందల కోట్ల నిధులను వెచ్చించామని, ప్రతి ఇంటికి మంచినీళ్లను అందించడంతోపాటు పారిశుద్ధ్య నిర్వహణను ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విషయాన్ని ప్రజలకు వివరించాలని, ప్రతి ఓటర్ ను కలిసి బీఆర్ఎస్ పాలనను గుర్తుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\